
వేడి మీ శక్తిని పిండి పిల్చేస్తున్నప్పుడు...



ఇది మీరు నమ్మిన గ్లాకోస్-డి యొక్క కొత్త పేరు


గ్లూకోన్-డి ® తీసుకోండి

అదనపు శక్తి కోసం—అలా మీకు కావలసినప్పుడల్లా.

అలసట కలిగించడంలో వేడిని మించిందిలేదు. అలా వేడి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు అలసట, దాంతో పాటే నీరసం వచ్చేస్తుంది. అప్పుడే మీకు కావాలి ఉత్సాహాన్నిచ్చే, చల్లదనాన్నిచ్చే గ్లూకోన్-డి. అది మీకు అదనపు శక్తిని ఇస్తుంది. అలా మీకు కావలసినప్పుడు.

గ్లూకోన్-డి, లక్షలాది మంది 30 ఏళ్ళుగా విశ్వసిస్తూ వస్తున్న గ్లాకోస్-డికి కొత్త పేరు. పళ్ళరసం, పాలు, టీ, కాఫీ, నీళ్ళు—దేనిలోనైన అలా దాన్ని కలుపుకు తాగండి లేక దేనితో కలపకుండా అలాగే తాగండి. శక్తి అలా ఉరకలు వేస్తూవచ్చే <u>అనుభూతిని</u> పొందండి.

గ్లూకోన్-డి మీ కుటుంబంలో నిఖారంధర్మ కోసం. పనుల్లోనూ, ఆటల్లోను వారికి చురుకుదనం కోసం. <u>గ్లూకోన్-డి—అందరికి పరిచయమున్న అదే పచ్చ ప్యాక్‌లో వస్తుంది.</u>





విటమిన్ డి, కాల్షియం ఫాస్ఫేట్‌తో బలపరచబడిన అసలైన గ్లూకోజ్ పౌడర్—గ్లాక్సో సమర్పణ

HTB-GLL-6591-TG

ముఖచిత్రం

లక్ష్మి ముఖచిత్రముతో వెలువడిన 14.5.82 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా ఆకర్షణీయముగానున్నది.

యు. సోలాపూరి (ఖర్గపూర్)

* * *

తెలుగు పడుచులోని సోయగాలను సింగారించుకుని మరులుగొల్పే హొయలతో ఎంతో లావణ్యంగా ముస్తాబై వచ్చిన లక్ష్మి ముఖచిత్రంతో ఆంధ్ర పత్రిక ఎంతో సలక్షణంగా,ఎంతో సంప్రదాయకంగా ఉంది.

కందిగట్ల ప్రభాకర్ (జనగామ)

* * *

14.5.82న మీరు ప్రచురించిన నటి లక్ష్మి ముఖచిత్రం చాలాబాగుంది. రంగులు కూడా బాగున్నాయి.

కె. ఎం. మహేష్ (ఎమ్మిగనూరు)



కథలు

14.5.82 ఆంధ్రసచిత్ర వారపత్రికలో మీరు ప్రచురించిన కథలన్నీ చదివాను. ఈ కథ లన్నింటిలోకి "నైజం" అను కథ నాకు బాగా నచ్చింది. ఏ మనిషి అయినా తన జీవితంలో చేసిన పాపాన్ని ఏనాడయినా అనుభవించక తప్పదు అన్న విషయాన్ని తెలియజేశారు.

ఎ. శ్రీధర్ బాపూజీ (టంగుటూరు)

14.5.82 నాటి మా అభిమాన ఆంధ్ర సచిత్రవారపత్రిక లక్ష్మీ ముఖచిత్రం చాలా క్యూట్‌గా ఉన్నది. పోతే కథలలో మాకు నచ్చిన కథ ఆకళ్ళు.

ఇందుమతి, ఎ. వి. రుక్మిణీదేవి, పి. టి. శ్యామల (టి. బి డ్యాం)

* *

14.5.82 సంచికలో ప్రకటించిన కార్యక్రమానికి ఒడుదు అనే కథ చాలా బాగుంది. ఇందులో ప్రతి లైను హాస్యాన్ని చిమ్మింది. చివరలో రచయితగారు చెప్పిందిమాత్రం పెద్ద జోక్‌గా చెప్పొచ్చు. డా. భరద్వాజగార్కి నా థాంక్స్.

ఎ. నాగమల్లేశ్వరరావు (మచిలీపట్నం)

* * *

పుత్తడి బొమ్మ లక్ష్మి ముఖచిత్రంతో (తే. 14 5.1982దీ)పత్రిక అత్యంత ఆకర్షణీయంగా, చూడముచ్చటగా ఉంది. టాలెంట్ గల కథలు ప్రచురించడంలో మీకు సాటి వేరెవ్వరూ లేరని మరోకసారి ఋజువు చేసుకున్నారు.

ఎం. వి. ఎస్. మూర్తి పట్నాయక్ (వేణమ్మపేట)

వ్యాసాలు

14.5.82లో ప్రచురించిన విస్సకోట సుశీలాదేవి గారి సహగమనం చదివాము. సహగమనం గురించి ఎంతో విడమర్చి చాలా బాగా వ్రాశారు. రాజస్థాన్‌లో సహగమనం పునరుద్ధరించడానికి పురోహితులు, అధికారులు,కొంత మూర్ఖ ప్రజలు మద్దతు ఇచ్చినా ఇప్పటి నవనాగరిక, చదువుకున్న ప్రజలు ఎప్పటికి మద్దతు ఇవ్వరు. రచయిత్రి గారన్నట్లు సహగమన దురాచారాన్ని మరలా ప్రవేశ పెట్టకుండా దీనిని ప్రోత్సహించిన పురోహితులను, బంధువులను, దీనికి సంబంధించిన వాళ్లను కఠినంగా శిక్షించే శాశనం ఒకటి భారత ప్రభుత్వం చేసి అమలు పరచాలి.

కె. జి. కృష్ణ, విజయ (న్యూఢిల్లీ)

* * *

14.5.82నాటి (మీ) మాఅభిమానపత్రికలో సహగమనం గురించి శ్రీమతి విస్సకోట సుశీలా దేవిగారు వ్రాసినది చదివి సంతోషమైనది, సహగమనం అనే దురాచారాన్ని రూపు మాపవలసినదే. దీని బాధ్యత ప్రభుత్వానికున్నది. ఈ దురాచారాన్ని రూపుమాపుటకై తగిన శాసనాన్ని భారత ప్రభుత్వము చెయ్యాలి కాని రచయిత్రిగారు రాజపుత్రుల గురించి గుడ్డిగా చెప్పడం బాధ కలిగించింది. చరిత్రకారుల దృష్టిలో రాజపుత్ర యుగం స్వర్ణయుగం లాటిది. కానీ రచయిత్రి దృష్టిలో అది విచారకరమైనయుగం. వీర ధనులు రాజపుత్రులు ఏమి సాధించారో రచయిత్రిగారు చెప్పవలసిన పనిలేదు. రాజపుత్రుల గురించి ప్రపంచ చరిత్రయే చెబుతుంది.

దీన దయాల్ (హైదరాబాద్)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938—1972]

శుక్రవారం : 11-6-'82
దుందుభినామ సం. జ్యేష్ఠ బ. పంచమి
సంపుటము 75 : సంచిక 40

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

✻

పోస్ట్‌లో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం: నటి, నర్తకి కల్పనాఅయ్యర్ (ఫోటో: జగ్‌మోహన్)

లోకం పోకడ



సీరియల్

హృదయరతి

"విశాలి"

13

(గత సంచిక తరువాయి)

విశాఖపట్నానికి సంక్రాంతికి వెళ్ళారు. పండగ మూడు రోజులూ వీధిలోకి వెళ్ళలేదు. రాధ, శ్యామలా వచ్చారు. మేనత్త తన తండ్రిని వదిలి ఎక్కడకీ వెళ్ళక విశాఖపట్నంలోనే ఉంటోంది. అందరూ కలిసి సరదాగా పండుగ నాల్గు రోజులూ గడిపాక రంగనాథ్‌తో కలిసి మాలిని న్యూరాలజీ డిపార్టుమెంటులో శివరావుని చూట్టానికి వెళ్ళింది. శివరావుని చూడగానే రంగనాథ్ "హలో డాక్టర్" అన్నాడు. శివరావు న్యూరో సర్జన్ అవాలనీ, అందులో పేరు తెచ్చుకోవాలనీ, ఆశపడుతున్నాడని మాలిని చెప్పింది.

ఇప్పుడు రంగనాథ్‌కి అర్థం అయింది. పెళ్ళయిన మరునాడు మాలిని విందుకు శివరావుని పిల్చుకొచ్చింది

"ఐ యామ్ సారీ! అప్పుడు నేను చెప్పి వుంటే మీకేదైనా రియాక్షన్ వస్తుందేమోనని మా డిపార్ట్‌మెంటని చెప్పాను" అంటూన్న మాలినిని మెచ్చుకుంటూన్నట్టు చూసేడు రంగనాథ్.

"హవ్ ఈజ్ హి అని అడగక్కరలేదు. చూస్తున్నాను గా. నువ్వు రుక్మిణికి అసిస్టెంటువని వనజ వ్రాసింది. ఏలా వుంది? చాలా కేసులు వస్తాయా?"

"డాక్టరు రుక్మిణికి డబ్బు సంపాదించాలని ఆశ లేదు. మరీ బీదవాళ్ళు తెలిసినవాళ్ళయితే ఊరికేనే చూస్తుంది. రూము రెంటు మాత్రం పుచ్చుకుంటుంది. మధ్య తరగతి వాళ్ళయితే వాళ్ళ చిందిపుచ్చుకుంటుంది ఒకటి రెండు రిచ్‌పీపుల్ కేసులలో ఎక్కువ పుచ్చుకుని నష్టం లేకుండా, సంపాదనలాభాలూ లేకుండా కాస్త ఖర్చు కంటే ఎక్కువగా వచ్చేట్టు అతి జాగ్రత్తగా ప్రాక్టీసు చేస్తుంది. మరి బాగా తెలిసినవాళ్ళే వస్తారు. కాని డాక్టరు శ్రీనివాసన్ చాలా సంపాదిస్తారు. ఇప్పుడు కాంటాక్ట్ లెన్సులు ఫేషన్ కదా. నెల్లూరులో అతని క్లినిక్ అద్దం కన్నులాగా కట్టారు. చాలా బాగుంటుంది.

"ఓపెన్ గుండె ఆపరేషనుకి సీనియర్‌గా కబురు చెప్పితే మన అవి పుచ్చుకుని కలుస్తే అనుకున్నాను. అయితే విజయంగానే అలాగే చేస్తుందన్నమాట. 'ఇష్టం గలిగిన వాళ్ళ దగ్గరనుంచి ముక్కుపిండయినా వసూలు చేసుకోవచ్చునుగానీ, డబ్బు ఇవ్వలేరని వాళ్ళని బాధ పెడితే మనం డాక్టర్లుగా అనటం

జరిగిన కథ – 4: శోభనం రాత్రే భర్త రంగనాథ్ మూర్ఛ రోగగ్రస్తుడని గ్రహిస్తుంది డాక్టర్ మాలిని. తండ్రికి తెలియనివ్వక ట్రీట్‌మెంట్ కోసం అతనిని కలకత్తా తీసుకెళ్తుంది. రంగనాథ్‌కి వైవాహిక జీవితం పనికిరాదన్న డాక్టర్ ముఖర్జీ సలహాను తల్లిదండ్రులు త్రోసిపుచ్చారని ముఖర్జీ ద్వారానే తెలుస్తుంది రంగనాథ్, మాలినిలకు. స్నేహితురాలు వనజద్వారా డాక్టరు రుక్మిణికి అసిస్టెంటు కావాలని తెలుసుకొంటుంది మాలిని. మద్రాసులో ఉద్యోగం చేస్తూ భర్తకు మూర్ఛవ్యాధి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తూంటుంది మాలిని. మామగారు కూడా ఆమె చేసే ప్రయత్నానికి సహకరిస్తుంటాడు.

ఎందుకు? మామూలు పద్ధతి వ్యాపారమ్ములకీ మనకీ తేడా ఎక్కడ?' అనేది గుర్తుందా?"

"ఆ...కాని దానికన్నింటికీ ప్రత్యర్థిలా శ్రీనివాసన్ సంపాదించటంలో గట్టి తను కదా! ఇంతవరకు డబ్బు కిబ్బంది లేనందువలన రుక్మిణి తన మనస్సుకి నచ్చినట్లుండగల్గుతోంది. నా విషయం చూడు ఈయన మాటలన్న నాకూ డబ్బు ధ్యాసలేదు. వర్క్ రూల్ లాగా రుక్మిణి డ్యూటీ వేసినప్పుడెళ్ళి కరక్టుగా టైముకి ఇంటికి వచ్చేస్తాను. అదే డబ్బవసరం వుంటే..."

ఇదంతా వింటూంటే అర్థం చేసి రంగనాథ్ "అలా అనకండి మా ... గోరియా ...లో ఒక డాక్టరు సేన్ అని ఉన్నారు. ఆయను తనకి ఇబ్బంది అయినా కూడా పేషెంట్ల దగ్గర్నుంచి డబ్బు గుంజరు. వేడని అడక్కున్నారు. ఆ అర్థ మాత్రమే సేవ ఫీజుకన్న అన్నమాట. ఎప్పుడూ అతనికి తీరిక ఉండదు. కాని ఎప్పుడూ చేతిలో డబ్బుండదు ... కొడుకిప్పుడు మెడికల్ చేస్తున్నాడు. ఫీజు కట్టలేక అవస్థపడుతుంటే నాన్నగారే అతనికి కడుతున్నారు. సో, మన స్వార్థ జాలి దయా ఇంకా చచ్చిపోలేదు" అన్నాడు.

ముగ్గురు కలిసి డ్యూటీ నర్సు ఇచ్చిన టీ త్రాగారు. "సింహాచలం ప్రోగ్రాం వుందా?" అన్న శివరావుతో "ఇంకా అనుకోలేదు అత్తయ్యని తీసుకెళ్తాం. నాన్నగార్ని అడగాలి" అంది.

"మా కారు ఫ్రీగానే ఉంది. మీరు వెళ్ళాలంటే డ్రయివర్నిచ్చి పంపుతాను. అమ్మా, నాన్నా తాతగార్ని చూట్టానికి హైదరాబాదుకి వెళ్ళారు. నాకు ఎంత సెప్పూ డిపాడు

వెంటే. అదిగో ఆ పోర్టికోకి పక్కన కారు పడి వుంటుంది."

"అలాగా! చాలా థాంక్స్ నాన్నగారు వేరే ఏదీ చూడకపోతే మీకారే తీసుకుంటాం. ఓకే" అంటూ ఇద్దరూ కలిసి శివరావుకి బై చెప్పి వచ్చేసారు.

సంక్రాంతి పండగ అయ్యాక అందరూ కలిసి సింహాచలంకి వెళ్ళారు జనవరి నెలంతా విశాఖపట్నంలో ఉండి ఫిబ్రవరిలో కలకత్తాకి వెళ్ళారు.

14

పెళ్ళి కుదిరిందన్న సంతోషం లావణ్య ముఖంలో బాగా తెలుస్తోంది పెళ్ళికళ వచ్చేసింది పెళ్ళి కుదరడంతో. మిగతా డ్రెస్‌లు మానేసి చీరలే కట్టడం నేర్చుకుంది పూర్వం అన్నీ డ్రెస్సులూ అప్పుడప్పుడు చీర ఇప్పుడు హుందాగా చీరలో తిరుగుతోంది రంగనాథ్‌కి చెల్లెల్ని చూస్తున్నకొద్దీ అనురాగం, గర్వం రెండూ కల్గుతున్నాయి.

అందరూ కలిసి షాపింగుకి వెళ్ళటం, సినిమాలు చూడటం, నగలు కొనడం, నగలు కొనటం, చీరల సెలక్షన్లతో రోజులు దొర్లిపోతున్నాయి కబ్బుర్లు వేస్తూన్నారని రంగనాథ్ సత్యజిత్ రేది 'పరేష్ పత్తర్'కి రమ్మంటే మాలిని కూడా వెళ్ళింది. అతి సింపుల్ సబ్జెక్ట్‌ని సాధారణమైన మనుష్యులతో ఎంత చక్కగానో చిత్రీకరించిన రేని మెచ్చుకోకుండా ఉండటం మాలినికి సాధ్యం కాలేదు. అలాగే రంగనాథ్‌తో మరో రెండు బెంగాలీ సినిమాలు, బాపుది తెలుగు సినిమా కూడా చూసింది. అన్నీ ఎంత బాగున్నాయో అని మెచ్చుకుంటున్న మాలినిని చూసి 'మా ఇద్దరివీ ఒకే రకమైన టేస్టులేమ'అని రంగనాథ్ సంతృప్తి పడ్డాడు.

పెళ్ళికొడుకుది స్వంత వ్యాపారం బెంగుళూరులోఉందట పిల్లాడు బియ్యేతో ఆపేసి, నాలుగు తరాల దాకా కూర్చుని తిన్నా తరగని ఆస్తి ఉన్నా, వ్యాపారం చేస్తున్నాడుట. పేరు కృష్ణ. సవతి తల్లి, ఆవిడ కూతురు నీరజలతో వుంటున్నాడుట. చాలా అధునాతన భావాలున్న పిల్లాడుట- అని అత్తగారంటూంటే మాలిని ఊకొట్టింది. నీరజ వాళ్ళ అత్తయ్యా వాళ్ళింటికి చదువకని ఆ ఏడాది వెళ్ళిపోతుందనీ కూడా అన్నారు.

పెళ్ళి వారం రోజులుందనగానే రంగనాథ్ వాళ్ళ చుట్టాలు రావటం మొదలుపెట్టారు. వాళ్ళకోసం అలీపూర్‌లోనే ఒక పెద్ద ఫ్లాటు ఫ్రెండ్సునడిగి తీసుకున్నారు. వీళ్ళ యింట్లో టెంట్లో పందిరివేసి వంటలు, వడ్డనా చేసారు. వచ్చిన వాళ్ళంతా పడకకి మాత్రం ఆ రెండో యింటికి వెళ్ళేవారు.

ఈ హడావుడిలో మాలినికి కొత్త సమస్య వచ్చింది. వచ్చిన వారంతా మాలినికి ఇంకా వచ్చింది. లీలకి ఏడాదిన్నర వయస్సున్న ఒక అబ్బాయి. వాడు ముద్దు ముద్దుగా మాట్లాడుతూ, చిలిపివేష్టలతో రంగనాథ్‌ నే పట్టుకున్నాడు. లీల మొగుడు రమేష్ కూడా సరదా అయిన మనిషి. 'మీలో వేళాకోళాలు ఆట్టే ఇష్టపడలేదు కానీ లేకపోతే వీడు



నెల తప్పలేదా అని అడగటం, అందువల్ల మళ్ళీ మాలిని అత్తగారికి తమకి వంశాకురం గురించిన తలపులు రావటం, ఇద్దరి మధ్యా కొంత అడ్డుగోడ వచ్చింది. లావణ్య 'వదినా వదినా' అనటంలో మాలిని దాన్ని గురించి ఆట్టే పట్టించుకోలేదు.

లీలని రంగనాథ్ కజిను ఢిల్లీ మంచి మీ నాడే అవును' అంటూ ఏదో జోక్ వేసి నవ్వించి నవ్వేడు.

మాలినికి డాక్టరుగా అలాంటి పెళ్ళిళ్ళు జరగకూడదని తెల్సు. లీలకీ తెల్సులా వుంది 'అలా చుట్టాల్లోనే తరతరాలుగా పెళ్ళిళ్ళు చేసుకుంటే కుటుంబాలలో వున్న రోగాలు ఇంకా ఇంకా వంశపారం పర్యంగా పిల్లలకి

వస్తాయని-మా తాతగారే మేనరికాలు వద్దన్నారు' అంది.

మాలిని కేసి జాలిగా చూసేడు రంగనాథ్ పిల్లవాడిని భర్త చేతిలోకి యిస్తూ 'చూడండి వాడి బుగ్గ మీద కుంకం ఎలా వుందో' అంటూ మాట మార్చింది. రంగనాథ్ తన కర్చీఫుతో అది తుడుస్తూ "అరవింద్ అంకుల్‌కి ఒక పప్పీ ఇయ్యమ్మా" అంటూ అరవింద్‌ని ఎత్తుకున్నాడు. "బిందూ ఇయ్యకమ్మా" అంటూన్న లీలని చూస్తూ తల్లి మాటలు వినకుండా తన లేత పెదిమలతో ముద్దు పెట్టుకున్నాడు బిందు.

రంగనాథ్ నవ్వుతూ "లీలమ్మ తల్లీ— మీ బిందా ఇప్పుడే నీ మాట వినడే తల్లీ" అన్నాడు.

"మీ వాడు పుట్టేక చూస్తాలే, నీ చెప్పిన మాట ఏంత వింటాడోను కబురు చెప్పినట్టు కాదు. తన పిల్లలూ మనవలు అనేసరికి గారం చెయ్యని వారుండరు. ఏమిటోనండీ డాక్టరుగారు పిల్లలూ పెంపకాలు పుస్తకాలకే కదూ!"

మాలినేం మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయింది.

రంగనాథ్ పెళ్ళివారు వచ్చేరోజు వరకూ బిందుతో ఆటే తనసమయాన్నంతటినిగడిపేడు. దాంతోటి మాలినికి అర్థం అయింది— రంగనాథ్‌కి పిల్లలంటే ఇష్టమని. డాక్టరు మూర్తిగార్ని కల్సుకుని ఈ విషయమై అడగాలని అనుకుంది.

పెళ్ళివారికని ఎదురు వరుసలో ఒకరింటిలో రెండు గదులు అటాచెడ్ బాత్రూము తీసుకున్నారు. పెళ్ళివారు వచ్చాక మాలినికి రంగనాథ్‌కీ తీరిక అసలు లేకపోయింది. కానీ

ఏడడుగులు

మాలిని మాత్రం మర్చిపోకుండా రంగనాథ్ మందులు, టిఫినూ అన్నీ చూసుకుంది. ఎప్పుడూ ఖాళీకడుపు ఉండకుండా చూసుకుంది. పెళ్ళయ్యాక పెళ్ళికొడుకు కృష్ణ లావణ్యతో డార్జిలింగుకి హనీమూన్‌కి వెళ్ళిపోయిక, మాలినీ రంగనాథ్ కలిసి మద్రాసుకే వచ్చేసారు. డాక్టరు మూర్తిగార్ని కల్సుకుని ఏ విషయమూ నిర్ణయించుకొందామని రంగనాథ్‌ని ఒప్పించింది మాలిని.

15

చూస్తూండంగానే ఆరు నెలలు అయిపోయాయి. రంగనాథ్ లెండింగు లైబ్రరీ పనిలో అసలు ఖాళీలేక ఒక్కడే చూసుకోలేక ఒక కుర్రాడ్ని సాయంకి వేసుకున్నాడు. మణి వచ్చి అకౌంటు పుస్తకాలు వ్రాయటంలో సాయం చేసేవాడు. పద్మనాభన్‌మామా పుస్తకాలు కొనడానికి సాయం వచ్చేవారు. మాలిని క్లినిక్ పనులలో తీరికలేక డాక్టరు మూర్తిగార్ని కలుసుకోనేలేదు. ఆ రోజు ఇంటికొచ్చేసరికి లావణ్య దగ్గర్నుంచీ ఉత్తరం వచ్చింది.

"వదినా !

ఇదెవరికైనా చెప్పుకోవాలి అని అన్పించినందువల్లే నీకు వ్రాస్తున్నాను. పిల్లలంటే మా అందరికీ చాలా యిష్టం మా అమ్మకి నా తర్వాత పిల్లలు వద్దని డాక్టరుగారు చెప్పినందువల్లే నాకు తమ్ముళ్ళుగానీ చెల్లెళ్ళుగానీ లేరు. అన్నయ్యకి అమ్మమ్మగారింటి రోగం రావటంతో మీరు అలాగే వుండిపోయారు. నేనన్నా మా అమ్మా నాన్నలకి మనవల్నిద్దామనుకుంటే దేముడుకూడా మా యిష్టాలకి వ్యతిరేకంగానే తీర్పు ఇస్తున్నాడు. కృష్ణకి పిల్లలు అంటే యిష్టం లేదు. పిల్లలు పుడితే నా అందం పాడవుతుందిట. పార్టీలకీ అదీ తీసుకెళ్ళలేడట. ఎంత సిల్లీనో చూడు వదినా పోనీ అలా గాగన్నా కృష్ణకి నచ్చచెప్పతారేమోనంటే 'తనకి ఇప్పుడిప్పుడే నానమ్మనవాలని లేదు' అనేసారు. అప్పుడే రెండుమాట్లు నెలతప్పినట్టు అయ్యేసరికి మాత్రలు మింగించారు. నేను ఈ బాధ పడలేకుండా వున్నాను. డాక్టరుగా నన్నే చెప్పు, ఇది మంచిపనేమోనని? యాభయి రోజుల తర్వాత ఈ మందులవల్ల అబ్బ... చెప్పనేరనమ్మా వదినా! నీరసం, తలతిరగడం, దీనికి సాయం విన్నరాత్రి పార్టీ. నాకు ఏ నిముషాన్న పడిపోతానో తెలియనంత నీరసంగా ఉంది కలకత్తాకి ఒక్కసారి పంపమన్నాను. పంపరుట: ఈసారి ఎప్పుడైనా వెళతానని తెలిస్తే నీ దగ్గరకి వచ్చెయ్యాలి అని ఉంది. ఈ ఉత్తరం అన్నయ్యకి చూపకు నాకు జవాబు వ్రాయకు వీళ్ళకి తెలిస్తే? అమ్మో! ఇంకేమైనా ఉందా...

ఉంటా వదినా

ఇట్లు

లావణ్య

ఉత్తరం చదివి ముగించిన మాలినికేం చేయాలో తోచలేదు దాన్ని జాగ్రత్తగా బీరువాలో పెట్టి తాళం వేసింది పనులు చేస్తోందన్న మాటేగానీ లావణ్యే జ్ఞాపకం వస్తోంది. పిచ్చిపిల్ల ఏం చేస్తోందో? అనుకుంటూ ఇల్లంతా కలియతిగ్గింది. మావగారు ఎపుడైనా పనిమీద మద్రాసు వచ్చినట్లయితే లావణ్య గురించి చెప్పేసే, ఎలాగైనా తీసుకొస్తారు. చూడవచ్చనుకుంది.

వారఫలం ★

11 6 1982 శుక్రవారం మొదలు
17-6 1982 గురువారం వరకు

★ మేషం : ఆదాయం మీకే ఆశ్చర్య జనకంగా యథాప్రకారాన్ని మించి ఉంటుంది. వ్యాపారంలో ఏ లోపం రానివారమని గ్రహించి, శ్రమపడాలి. రాజకీయంగా మీకు చెప్పదగిన ప్రగతి గలదని గ్రహించాలి. స్త్రీలకు: విశేషంగాఆదరణ, ఆదాయం గలవారం.

★ వృషభం: నూతన వ్యవహారాలు తెలిసికొనుటకు, నూతన వ్యాపారంలో ప్రగతి సాధించుటకు, నూతన మార్గాలలో ధనాదాయం పెరుగుటకు, నూతన మిత్రులను కలిసికొనుటకు అవకాశం గలవారం. స్త్రీలకు: ఉత్సాహజనకమైన వారం. వ్యవహారానుకూలత, ప్రయాణానుకూలతకు దోహదం చేసే వారం.

★ మిథునం: మిత్ర సహాయమున్నది. బంధువులు యింటికి రానున్నారు. 'ఆప్త వాక్యం ప్రమాణం' అన్నట్లు ఆప్తులు చెప్పినట్లు, వ్యవహార సాధనకు యత్నించటం న్యాయం. స్త్రీలకు : చాలమందికి చిన్నవో పెద్దవో ప్రయాణాలు తగులుతాయి. ఆర్జనకు లోటులేదు.

★ కర్కాటకం : ఉపకారులెవరో, అపకారులెవరో గ్రహించి మెలగటం ఎంతైనా ఉచితం. సాధుసజ్జన సాంగత్యం ఏర్పడేవారం. ఉత్తరాల మూలాన చాల ప్రాముఖ్యమైన విషయాలను గ్రహింపనున్నారు. కొందరిపట్ల దూర ప్రయాణాలు సాగుతాయని చెప్పవచ్చు. స్త్రీలకు: సర్వ విధాలా, సర్వరంగాలలో ప్రగతిగలదని గ్రహించాలి.

★ సింహం: ఆరోగ్య విషయంలో జాగ్రత్త పడటం అవసరం. వయసు మీరినవారు, మరీ జాగ్రత్త పడాలి. ఆదాయానికి లోటురాదుగాని అధికవ్యయం మున్నదనిహెచ్చరిక. స్త్రీలకు : కుటుంబానందం, కొందరకు సభా, పత్రికా గౌరవం సంభవం.

★ కన్య: ఆదాయానికై వారమంతా శ్రమిస్తారు. అయినా ప్రయోజనం? కొంతైనా లభించేమార్గం లేదు. రాదగిన ధనం ఉన్నా, చేతికందేమార్గంలేదు. 'నూతన ప్రయత్నాలు సుకరంగాసాగుతాయి' అని చెప్పడానికీ వీలులేనివారమే. స్త్రీలకు: సాహితీ రంగంలో ప్రగతిసాధనకు, ఆదాయాభివృద్ధికీ అనుకూలవారం.

★ తుల : ధన సంపాదనకు లోపంలేదు. సాధారణంగా జరుగవలసిన వ్యవహారాలు యథాతథంగా జరిగిపోగలవు. నూతన వ్యవహారాలు తెలిసికొనే అవకాశం ఉంటుంది. కళారంగానుభవం గలవారికి ఆదాయం సూచకదినమే. స్త్రీలకు: విద్యారంగంలో, ఉద్యోగ రంగంలో మీకు ప్రగతి గలవారం.

★ వృశ్చికం : 'వారం వారం యింతేనా ?' ఏం మేలు జరుగుతుంది? అనుకోనక్కరలేదు. వ్యాపారంలో, వ్యవహారంలో మీకు విజయ సూచకవారమే. కొందరకురాజకీయ వ్యవహారాలలో, కొందరకు క్రీడా రంగంలో మేలు జరిగే అవకాశాలు లేక పోలేదు. స్త్రీలకు : పత్రికారంగంలో, రచనా వ్యాసంగంలో మేలు జరిగే దినాలే.

★ ధనుస్సు : ధనలబ్ధికి లోపంలేదు. వ్యాపారంలో నూతనావకాశాలకు, వ్యవహారం ఏదైనా ఉంటే పరిష్కరింపబడే మార్గముంటుంది. సాహిత్య రంగంలోసదవకాశాలు లభించగలమార్గముంటుంది. స్త్రీలకు : విదేశ ప్రయాణానుకూలత కొందరకు, క్రీడావనిలో సదవకాశాలు లభించగలవు.

★ మకరం: వారమంతా ప్రయోజనకరంగా, ఆదాయం లభించేవిధంగా, పేరు పెరిగే విధానంగా జరిగిపోతుంది. రాజకీయంగా చాల మందికి మేలు జరిగే అవకాశముంటుంది స్త్రీలకు : ఆరోగ్య లోపంతో, విధి విరామంలేని హడావుడితో వారం గడచిపోతుంది.

★ కుంభం : చలనచిత్ర రంగంలో అనుభవంగల వారికి, నిర్మాతలకు, నటనా సామర్థ్యం గలవారికి ముఖ్యంగావైద్యవృత్తియందున్నవారికి అవకాశాలు, ఆదాయం, ఆత్మీయుల ఆప్యాయతకు అవకాశం గలవారం. స్త్రీలకు : సర్వరంగాలలో అభివృద్ధికరమైన వారమే

★ మీనం : ముక్కుకు సూటిగా పోయే వారు మీరు, అందువలన ఒకానొక సమయాన యిబ్బంది పడటం సంభవించవచ్చు. ఇతరులతో సంభాషించే సమయంలో జాగ్రత్తపడటం అవసరమే స్త్రీలకు: ఉద్యోగంలో అభివృద్ధి, కుటుంబానందం, అవివాహితులకు శుభం జరిగే యోగ్యత సిద్ధించే వారం.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి*

రాత్రి చీకటి పడుతుంటే లలితవచ్చింది. 'లలితా ఈ మధ్య రానేలేదే' అంటూంటే కళ్ళలో నీళ్ళతో వెక్కి వెక్కి ఏడ్చింది. ఆ అమ్మాయిని కాస్సేపు ఏడ్వనిచ్చి మెల్లగా ప్రశ్నలువేసి అసలు విషయం రాబట్టింది. డిగ్రీ వచ్చీ రాకుండానే పనిలో చేరిన లలితకి లోకజ్ఞానం, మాయలు, మోసాలు అర్థం చేసుకునేపాటి తెలివితేటలు లేకపోవటంతో ప్రక్క ఆఫీసులో పనిచేస్తున్నానన్న ఒక పిల్లాడితో స్నేహం, ఫలితం ప్రస్తుతం రెండోనెల. ఆ అబ్బాయి పత్తా లేకుండా పారిపోయాడు. 'ఇప్పుడు అబార్షన్ తప్ప వేరే గతి లేదు లావుంది లలితకి' అనుకుంటూ— అక్కడ లావణ్యకి పిల్లలు కావాలని అనుకుంటోంది. అందుకు వ్యతిరేకంగా వాళ్ళు బిళ్ళలిమ్మన్నారు. ఇక్కడ లలితకి పిల్లవద్దు. కానీ తను హామీగా అబార్షన్ చెయ్యగలదా? డాక్టరు రుక్మిణి ఏమంటుందోమరి?

మరునాడు క్లినిక్‌కి రమ్మంది. మెటర్నిటీ క్లినిక్‌లో రుక్మిణితో తామడే సమయానికి లలితని రమ్మంది. ముందరే రుక్మిణితో

ఏడడుగులు

చెప్పింది. 'ఏం చేద్దాం' అంటే, 'మాలినీ మనం పిల్లల్ని జాగ్రత్తగా ఈ ప్రపంచంలో తేవడానికిగాని ప్రారంభదశలోనే త్రుంచెయ్యడానికి కాదు. మరీ ఇరవై యేళ్ళన్నా లేవంటున్నావు. భవిష్యత్ అంతా ముందే వుంది పాపం! పోనీలే మూడో కంటికి తెలవకుండా సాయం చేద్దాం. ఆ రోజు వర్కులు కూడా వుండకూడదు. ఎవరేనా వుంటే ఆ పిల్లకి భవిష్యత్తులో ఆపద వుండొచ్చు. వీలయినంతవరకూ ఆ పిల్లాడెవరో కనుక్కుంటాను' అందావిడ.

లలిత వచ్చింతర్వాత డాక్టర్లిద్దరూ పరీక్ష చేసారు. లలిత అక్కడే డాక్టరుగారి అమెరికా ట్రిప్పు ఫోటోలు వద్ద తమిళ మాగజైనుని చూస్తుండమని, ఇద్దరూ చేతులు కడుక్కుని వచ్చారు.

పత్రిక చూస్తున్న లలిత మాలినిని పిల్చి "డాక్టర్ ఇతనే" అని మెల్లగా అంది రుక్మిణికి అర్థం అయి వెనకగా వచ్చి చూపింది 'ఎవరూ' అంటూ చూపి, వీడా వీడు మా వారికి కజిన్ కొడుకేను అబ్బ ఒక్క ప్రాబ్లెము తీరింది. భ్రూణహత్యాపాతకం మనల్ని చుట్టుకోదు చూడు లలితా! చేసినతప్పు చిన్నది కాదు భగవంతుడు నీయందున్నాడు. ఆ పిల్లవాడు మీవాళ్ళా కాదా అని ఆలోచిస్తూ కూర్చోకుండా ప్రేమించాక మరి పెళ్ళి చేసుకుతీరాలి. ఈ పెళ్ళి జరిగే పూచీ నాది. సరేనా ప్రస్తుతానికి మాట్లాడకు నే కనుక్కుంటాను. వాళ్ళ నాన్నగారిని ఒప్పించేపూచీ డాక్టరుగారు తీసుకుంటారు. భయపడకుండా వెళ్ళు" అని పంపించేసింది.

డాక్టరు రుక్మిణి మొగపిల్లాడి తరఫు వాళ్ళకి, మాలిని ఆడపిల్ల తరఫువారికీ నచ్చచెప్పి ఎలాగయితే పెళ్ళికి ఒప్పించారు పెళ్ళి తిరుపతిలో చేసేట్లుగా ఒప్పుకున్నారు పెళ్ళి అయి వచ్చిన లలితని చూసి మాలిని తృప్తిగా ఊపిరి తీసుకుంది. తనకీ, లలితకీ ఇద్దరికీ జీవితాన్నిచ్చిన రుక్మిణిని హృదయంలో శ్లాఘించింది.

(ఇంకా వుంది)

ఖర్చులు తగ్గించుకొనేందుకు -
సిఫార్సుప్రకారం ఎరువులను వాడండి







వర్షాధారపు వేరుశనగ పంటకు సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన చాలా లాభకరం.

ఏ పంటకైనా ఎరువుల వాడకం ద్వారా ఒక క్వింటాలు దిగుబడి కయ్యే ఖర్చును తగ్గించవచ్చు. వర్షాధారపు వేరుశనగకు, సిఫార్సు ప్రకారం ఎరువులను వాడిన ఒక క్వింటాలు వేరుశనగ పండించటానికి అయ్యే ఖర్చు క్రింద సూచించిన విధంగా తగ్గుతుంది.

వర్షాధారపు వేరుశనగ	ఎరువులు వేయకపోతే	సిఫార్సు ప్రకారం ఎరువులు వేసినప్పుడు
ఎకరానికి సాగుబడి ఖర్చు	రు. 520/-లు	రు 680/-లు
ఎకరానికి దిగుబడి	3 క్వింటాళ్లు	6 క్వింటాళ్లు
క్వింటాలుకు ఖర్చు	రు. 173/-లు	రు. 113/-లు

పంట ఖర్చులు తగ్గించుకోవాలన్నా, హెచ్చు లాభాలు పొందాలన్నా సిఫార్సు ప్రకారం ఎరువులను వాడాలి ఎరువుల వాడకంద్వారా పైరు చీడ పరిస్థితులను కూడా చాలావరకు తట్టుకొని, అధికమైన ఫలితాన్ని యిస్తుంది.

వర్షాధారపు వేరుశనగకు అనువైన ఎరువు విజయ్ 14-28-14. ఎకరానికి 45 కిలోల విజయ్ 14-28-14 ను 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌తో కలిపి దుక్కిలో విత్తేటప్పుడు విత్తనానికి 5 సెం.మీ. లోతుగాను, 5 సెం.మీ. ప్రక్కగాను వేయండి.

ఇంకా వివరాలకు ఈ క్రింది చిరునామా నుండి ఈ పంటకు సంబంధించిన పుస్తకాన్ని తెప్పించుకోండి.

ఏరియా మేనేజరు
మద్రాసు ఫర్టిలైజర్సు
లిమిటెడ్
44, కాంతినగర్,
హైదరాబాద్-500 028

VIJAY
MADRAS FERTILIZERS

పైర్లకు సరియైన పోషణకు
విజయ్



విజయ్ 14-28-14 ఎరువుల నిర్ణీత పరిమాణముల శాతం	
నత్రజని	14
భాస్వరం	28
పొటాష్	14
నింపుడు పదార్థం (మెత్తటి ఇసుక లేదా డాలమైట్)	11.5

HTM-MFL-2771



ఎందుకీ ప్రలోభం

"వింధ్యవాసిని"

జన సందోహానికీ, నగరపు హడావిడికీ దూరంగా వుందా ఆశ్రమం. పల్లగాపారే చిన్న సెలయేటి ఒడ్డున ముప్ఫయి సంవత్సరాల క్రితం వెలిసిందొక పర్ణశాల. ఆ సెలయేరు ఎండిపోయింది. ఆ పర్ణశాల స్థానే వెలసిన శుభ్రంగా వెల్లవేసిన గోడలు, వాటిమీద పెంకులతో, దూరానికి బొమ్మరిళ్ల సమూహంలా తోస్తుందా ఆశ్రమం.

అక్కడ పెరిగిన కొబ్బరిచెట్లు కూడా ఆశ్రమవాసుల్లాగే వినయంగా తలలు వాల్చి వుంటాయి. అక్కడి వేప, రావి వృక్షాలు వీస్తూ స్వామీజీ చిరునవ్వులాంటి చల్లని గాలుల్ని వీస్తుంటాయి. అక్కడ శాశ్వత నివాసం చేసే ప్రతి మనిషి యజమానే. ప్రతీ వ్యక్తీ సేవకుడే. అది స్వామీజీ అలవరచిన క్రమ శిక్షణ.

సాయంత్రం ఆరు గంటలు దాటి వుంటుంది. చిన్న వెదురు బద్దలు పేర్చి తయారుచేసిన ఆశ్రమం ఆవరణ గేటు ముందర ఆగిందొక ఆటో. అందులోంచి దిగిన వ్యక్తికి నలభయి అయిదేళ్ళకి పైనే వయసుంటుంది. అతని చేతిలోవున్న బ్యాగుని ఒక పక్కన ఉన్న టేబిల్ మీద, పి. రాజేంద

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రేరియన్ పబ్లిసిటీ కంపెనీ అని టైప్ చేయబడి వుంది.

ఎడమ చేతిలో బాగ్ పట్టుకుని, గేటు దాటి ఆవరణలో అడుగుపెట్టాడు రాజేంద్ర. మూడు రోజులుగా లంఖణాలు చేసినవాడిలా కనిపిస్తున్నాడు ముఖం చూస్తే. కళ్ళు నిద్ర లేమివల్ల కాబోలు, ఎర్రబారి వున్నాయి. కొదిగా పెరిగిన జుట్టుని, జేబులో దువ్వెన తీసి దువ్వుకునేందుకు కూడా ఓపికలేనివాడిలా నీరసంగా అడుగులు వేస్తున్న అతనికి, ఆవరణలో అడుగు పెట్టగానే, గుండెల్లో ఉదయం నుంచీ మండుతున్న గుండెలమీద చల్లని నీళ్ళు చిలకరించినట్లుగా అనిపిస్తోంది. దృష్టి సారించి తన చుట్టూ పరిసరాలని పరికించాడు.

అక్కడక్కడా చెట్ల కింద సిమెంటు చప్టాలమీద జనం గుంపులుగా కూర్చొని వున్నారు అయినా మొత్తంమీద అంతటా నిశ్శబ్దంగా వుంది.

ఏటు దారితీయాలో తెలియని వాడిలా ఒక క్షణం నిల్చుండిపోయాడు రాజేంద్ర. అతని పరిస్థితి గమనించినట్లుగా అతని వైపు వచ్చాడొక వ్యక్తి. శుభ్రమయిన తెల్లని దుస్తుల్లో ఉన్న అతను "ఎవరు కావాలి?" అని పలుకరించాడు రాజేంద్రని.

ఎందుకో కొద్దిగా తడబడుతున్నాడు రాజేంద్ర. "నేను... స్వామీజీని చూడాలి."

"తప్పకుండా చూడవచ్చు. అల్లదిగో అక్కడ కనిపిస్తున్నదే ప్రార్థనా మందిరం. ఒక గంట తర్వాత అక్కడికి రండి" అని చెప్పి వెళ్ళిపోయాడు

జనం ఎవరూ లేని చోటు చూసుకుని కూర్చుండిపోయాడు రాజేంద్ర. ఎదురుగా మంచి నీళ్ళ కొళాయి కన్పించింది. దాహం వేసింది. మధ్యాన్నం భోజనం కూడా చేయలేదేమో, గొంతు అంతా తడి ఆరిపోయినట్టుగా ఉంది.

బ్యాగుని కింద ఉంచి, రెండు దోసిలి పట్టి దాహం తీరేదాకా నీళ్ళు తాగేడు. చిన్నప్పుడు స్కూలు ఆవరణలో కొళాయి దగ్గర చొక్కా తడుపుకుంటూ, దోసిళ్ళతో నీళ్ళు తాగిన రోజులు గుర్తొచ్చాయి. చిత్రంగా అలసట అంతా చేత్తో తీసేసినట్లుగా అయింది. చెట్టు బోదెకి వీపు ఆనించి విశ్రాంతిగా కూర్చున్నాడు.

"ఎంత ప్రశాంతంగా వుంది? ఎప్పుడూ ఇక్కడే వుండిపోతే బాగుంటుంది" అనిపించింది అతనికి.

"రావటమయితే వచ్చాను గానీ, స్వామీజీకి ఏమని చెప్పాలి? ఎలా వివరించాలి?" అన్న సందేహం బయలుదేరింది మనసులో. కళ్ళు మూసుకుంటే వారం రోజులనుంచీ జరుగుతున్న ఒక్కొక్క సంఘటనా కళ్ళకు కట్టినట్లుగా గుర్తొస్తున్నాయి.

వారం రోజుల క్రిందట తెలిసిందా విషయం... అదే తనకి అన్యాయం జరగబోతోందనీ... అదీ తను ఇన్నాళ్ళూ... ఇన్నేళ్ళూ పడిన శ్రమకి, చూపించిన విశ్వాసానికీ ప్రతిఫలంగా. ఆఫీసులో సీనియర్ ఆర్టిస్ట్, కాపీరైటర్‌తో రహస్యంగా చెపుతున్నా తన చెవుల్లో పడనే పడింది.

ఇన్నాళ్ళుగా మేనేజర్ అవుతానని ఎంతో ఆశపెట్టుకున్న తనని కాదని, తన తలమీదికి మరో కొత్తవాణ్ణి, అదీ తనకన్నా వయసులో అనుభవంలో కూడా చిన్నవాణ్ణి తెచ్చి మేనేజరుగా నియమిస్తారట.

మేనేజింగ్ డైరెక్టర్‌కి దూరపు చుట్టం, సీనియర్ ఆర్టిస్ట్ యూసఫ్‌ఖాన్ చెబుతున్నది అబద్ధం అనుకునేందుకు ఆస్కారం లేదు.

ఆవేళంతా పిచ్చెక్కినట్లు అయింది. ఏ పనీ చేయాలనిపించలేదు. నేరుగా వెళ్ళి ఎం. డి. అలీ గార్నే అడిగేద్దామా అని పించింది ఒక క్షణంలో.

పదిహేను సంవత్సరాల క్రితం ఈ కంపెనీ ప్రారంభించిన రోజుల్లో ఇక్కడ చేరాడు రాజేంద్ర. తల్లిదండ్రులిద్దర్నీ చిన్నతనంలోనే పోగొట్టుకొని, అనాథగానే, అతి కష్టంతో పైకి వచ్చిన అతను, తన కుద్యోగం ఇచ్చిన మహమ్మద్ అలీ గార్ని స్వంత తండ్రిలా అభిమానించి, గౌరవించాడు.

ఆయన చెప్పిన ఏ పని అయినా, తన ఉద్యోగ పరిధిలో ఉన్నదీ లేనిదీ అయినా చూసుకోకుండా చేసాడు. అదంతా తనకి ఆయన మీదున్న గౌరవం వల్లే గానీ, ఆయన తనకి ప్రతిఫలంగా మరేదో ఇవ్వాలని అనుకో లేదు ఎప్పుడూ.

అలాంటిదిప్పుడు, ఇన్నేళ్ల తర్వాత, తన సిన్సియారిటీ గుర్తించి, ఏడాదిగా ఖాళీగా ఉన్న మేనేజర్ పదవి తనకే ఇస్తారని ఆశించాడు. అదయినా తన అనుభవానికీ, అర్హతకీ ఆశించకూడని పదవి యేమీ కాదు.

ఈ కంపెనీలో తన ఇన్నేళ్ళ సర్వీస్‌లో అనుదినం, అనుక్షణం కంపెనీ అభివృద్ధి కోసమే పాటుపడ్డాడు. డ్యూటీకి కాలపరిమితి అన్నది ఉంచుకోకుండా, తనలో పనిచేసే శక్తి, ఓర్పు ఉన్నంతవరకూ పనిచేశాడు. ఆఫీస్‌లో, ఇంట్లో కూడా, ఇక్కడి సమస్యలు, వాటికి అత్యవసరంగా తీసుకోవలసిన చర్యల గురించే, ఆలోచించి సతమత మయ్యాడు.

నిద్రలో, మెలకువలో తన బుర్ర నిండుగా ఉండేది ఆఫీస్ వ్యవహారాలే. తను వేరు, కంపెనీ వేరు అని ఎప్పుడూ అనుకోలేదు ఈ బంధాన్ని ఇంత గట్టిగా ఏర్పరచుకోవటమే తను చేసిన పొరపాటేమో! అని ఇప్పుడు అనిపిస్తోంది. తనమీద తనకే అసహ్యంగా ఉంది. తనవంటి వెర్రివాడు ఈ ప్రపంచంలో బ్రతకటమే దండుగ అనిపిస్తోంది.

కంపెనీ ప్రారంభంనుండీ ఇప్పటిదాకా ఎటువంటి సమస్యలనీ, ఒడిదుడుకులనీ ఎదుర్కొన్నదీ తను స్వయంగా చూశాడు. ముఖ్యమయిన ప్రతీ సంఘటనలో తన పాత్ర ఉంది.

ఏటా మంచి లాభాలను తెచ్చిపెట్టే, పెద్ద పెద్ద కంపెనీలనీ, కస్టమర్సనీ కాంట్రా

డాక్టర్లకు సలహా

వర్ధమాన దేశాలలో డాక్టర్ల కొరత ఎంతైనావుంది. పైగా ఆ దేశాల డాక్టర్లు అభివృద్ధిచెందిన దేశాలలో నివసించడం యీ కొరతను ఎక్కువ చేస్తున్నది. పశ్చిమజర్మనీలో వర్ధమాన దేశాలకు చెందిన డాక్టర్లు సుమారు నాలుగువేలమంది వున్నారు. వీరందరూ తమ స్వదేశాలకు తిరిగివెళ్ళి దేశప్రజల అభివృద్ధికి కృషిచేయడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తగిన సలహాలను, సహాయాన్ని చేయాలని ఆలోచిస్తున్నది. ఈ డాక్టర్లకు ఎక్కువమందికి తమ స్వదేశాలలోని వైద్యసమస్యలను గురించి తెలీదు. పైగా పశ్చిమ జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశంలో ఆధునిక పరికారాలతో పనిచేయడం అలవాటైంది. అందువలన వీరు స్వదేశాలలో పనిచేయడానికి అవసరమైన "ప్రాథమిక విజ్ఞానాన్ని" అందచేయాలని ఆలోచిస్తున్నారు.

కృలు సంపాదించటంకోసం, కాళ్ళకు బల పాలు కట్టుకుని తిరిగినవాడు తనే. కొన్ని ముఖ్యమయిన ఆర్డర్సు, అతి త్వరగా ముగించ వలసిన అవసరం ఏర్పడినప్పుడు, అర్ధరాత్రి, అపరాత్రి అనుకోకుండా పనిచేసిందీ, పలు గురితో చేయించిందీ తనే. ఇన్ని చేసిన తనకు చివరికేం మిగిలింది ?

ఉదయం కొత్త మేనేజర్ రమేష్ చౌదరి ఉద్యోగంలో చేరాడు. అప్పటినుంచీ ఆఫీస్‌లో ముళ్ళమీద కూర్చున్నట్లుగా ఉంది రాజేంద్రకి. ఏ పనీ చేయాలనిపించలేదు. ఎవరితో మాట్లా డాలనీలేదు. ఎవరిని పలకరించబోయినా, తన ముఖం చూసి జాలిపడుతున్నట్లుగా కనిపిం చారు. ఆ సానుభూతి భరించటం మరీ కష్టం అయిపోయింది. అందుకే చాలా సేపు స్టెనో గ్రాఫర్‌ని గూడా రానివ్వకుండా తలుపులు బిడాయించుకుని తన గదిలోపలే ఉండి పోయాడు.

పుండుమీద కారం జల్లినట్లుగా, అలీగారి ఫోన్‌కాల్ వచ్చింది. "కొత్త మేనేజర్‌కి, అన్నీ దగ్గరుండి చూపించు రోజా" అని ఆదేశం ఇచ్చారు. తల నొప్పితో పగిలిపోయేలా ఉంది. అయినా, అలీగారి ఆదేశాన్ని అధిగమించటం అన్నది అలవాటులేని పని. తలనొప్పి బిళ్ళ ఒకటి మింగి, ఒక కప్పు కాఫీ తెప్పించుకుని త్రాగి, మేనేజర్‌గార్ని దర్శించుకున్నాడు.

మేనేజర్ రమేష్ చౌదరికి వయసు ముప్పయి ఏళ్ళకన్నా ఉండవు ఎం. కాం. తర్వాత బిజినెస్ మానేజ్‌మెంట్, పర్సనల్ మానేజ్‌మెంటు వగయిరా డిగ్రీలేవో తీసు కున్నాడట. ఇవన్నీ చూసే ఆకర్షించబడి

ఎందుకీ పలాయనం

ఉంటారు 'అలీ'గారు

ఈ పరిస్థితిలో తను ఏం చేయాలి అన్నదే అర్థం కాకుండా ఉంది రాజేంద్రకి. ఈ అవమానాన్ని భరించి ఇక్కడే కాలం గడపాలా? కుక్కిన పేనులా పడి ఉండాలా? లేక ఇక్కడ ఉద్యోగం వదిలేసి మరోచోట వెతుక్కోవాలా?

ఏమిటో ఆ ఊహే విచిత్రంగా తోస్తోంది. గ్లోరియన్ కంపెనీ వదిలి మరోచోట ఉద్యోగం వెతుక్కుంటూ వెళ్ళవలసి వస్తుందని తను కలలో కూడా ఊహించి ఉండలేదు. మూడు రోజులనుండీ ఈ అయోమయంలో పడి కొట్టుకొంటున్నాడు. ఎంతగా గుచ్చి అడిగినా, ఇంట్లో భార్యకు కూడా జరిగిన విషయం చెప్పలేదు.

ఆలోచనలు తనకు తెలీకుండానే, అసలు సమస్యనిదాటి ముందుకు వెళ్ళిపోతున్నవి. అస లెందుకిలా జరిగింది? నిజాయితీగా, కష్టపడి పని చేసేవాడి కెప్పుడూ ఇలాంటి గతేనా పట్టేది? ఈ లోకం తీరు ఎందుకిలా ఉంది ?

"అయినా అందరికీ, అంతటా ఇలాగే ఎందుకు జరుగుతుంది? నా ఖర్మ అది నా తలరాత ఇలా ఉంది అంతే' అనుకున్నాడు రాజేంద్ర.

తన బతుకు చిన్నతనంనుంచీ ఇంతే? ఇంట్లో చాకిరీ అంతా చేసి, కష్టపడి చదివి స్కూల్లో మంచి మార్కులు తెచ్చుకునే తనంటే చిన్నాన్నకీ, పిన్నమ్మకీ గిట్టేదికాదు. వాళ్ళ కొడుకు, తనకి అన్నయ్య, తనకన్నా రెండేళ్ళు పెద్దవాడు, ఒకో క్లాసు రెండేసి సంవత్సరాలు చదివినా, రోజూ స్కూలు ఎగ వేసి, దార్లో గోలీలు ఆడుతూ ఉండిపోయినా వాడంటే ప్రేమా, ప్రీతి.

కాలేజీ రోజుల్లో ఫస్ట్‌మార్కులు రావాలని తను చేసే ప్రయత్నాలన్నీ వ్యర్థం అయేవి. తను ఎంత బాగా పరీక్షలు వ్రాసినా స్వయం శక్తితో, అత్తెసరు మార్కులకి మించి తెచ్చు కోలేని తన క్లాసుమేట్సు ఎందరో తనని మించి పోయేవారు. కారణం వాళ్ళ వెనుక ఉన్నడబ్బు, పరపతులేనని అందరికీ తెలిసిందే.


చదువుకునే రోజులనించీ, తనతో ఎంతో స్నేహంగా ఉండే సరోజ, పెళ్ళిమాట వచ్చే సరికి, తను ఆమెకి తగడని నిర్మొహమాటంగా చెప్పేసింది. ఆమే తన జీవితానికి వెలుగు కావాలని మనసా వాచా కోరుకున్న తనని కాదని మరో ఆస్తి. అంతస్తు ఉన్నవాణ్ణి చేసుకుని వెళ్ళిపోయింది దాంతో అసలు తనలో వివాహేచ్ఛ నశించిపోయింది.

మళ్ళీ ఇద్దరు బిడ్డల తండ్రి అవాలిసిన వయసులో మిత్రుల బలవంతంతో కస్తూరిని పెళ్ళి చేసుకున్నాడు.

ఉద్యోగ ప్రయత్నాలో, అయితే మాత్రం, తనకు తగిలిన ఎదురు దెబ్బలు ఎన్నో? దర ఖాస్తులు పంపకున్న ఉద్యోగాలకీ, ఇంటర్వ్యూ లకి తిరిగిన ఆఫీసులకీ లెక్కేలేదు తనలాంటి దౌర్భాగ్యుడికి ఇక ఎక్కడా ఏ ఉద్యోగం దొరక దని నిరుత్సాహ పడిపోయిన రోజులో చిట్ట చివరికి 'గ్లోరియన్'లో సెలక్షన్ అయింది. అదే మహాప్రసాదంగా భావించి అందులో చేరి పోయాడు. జీవితం అంతా అందులోనే గడిచి పోతుందని అనుకున్నాడు

ఇప్పుడయితే ఈ అవమానాన్ని భరించ లేక ఇక్కడ రాజీనామా చేసి, మరోచోట ఉద్యోగం వెతుక్కోవాలని అనిపిస్తుంది. కానీ నిజంగా ఆ పనే చేయగల శక్తి తనకుందా? ఏమో! తనవంటివాడు ఎటు వెళ్ళినా దురదృష్టం వెంబడే ఉంటుంది ఇన్నేళ్ళు సర్వీసు చేసిన ఈ కంపెనీలో తనకీ, తన అనుభవానికీ లేని విలువ మరోచోట దొరుకు తుందనే నమ్మకం ఏమిటి? తన విద్యార్హతే ఒట్టి బి.యస్సే.

ఎం. ఏ లు, ఎం. కాంలు ఆపైన మేనేజ్ మెంటు డిగ్రీలు, టెక్నికల్ డిప్లొమాలు, తీసుకున్న ఎందరో ఉద్యోగాన్వేషణలో ఉన్న ఈరోజుల్లో, ఒట్టి డిగ్రి వాళ్ళకి విలువ



ముంటుంది? తొందరపాటుతో ఇక్కడినించి పరిగెత్తి పోయాక, తన పరిస్థితి సిటిలో నుండి బయటపడ్డ చేపలా అవుతుందేమో అని భయం.

అసలింతకీ ఎటూ నిర్ణయించుకోలేక ఇక్కడికి వచ్చాడు ఎప్పుడో ఒక స్నేహితుడి ద్వారా ఈ స్వామీజీని గురించి విన్నాడు. ఇందుపొద్దు ఆయన ఉపన్యాసాలు విన్నాడు, మరో మిత్రుడి వెంట. ఆవాళ ఎందుకో ఈ ఆశ్రమానికి రావాలనిపించింది ఆఫీసు నుండి తిరుగా ఇటే వచ్చాడు.

ఆలోచనల్లోపడి ఎప్పుడు ఏడు గంటలు అయిందీ చూసుకోలేదు రాజేంద్ర. చుట్టూ ముసురుకుంటున్న చీకటినీ, ఆవరణలో వెలుగుతున్న దీపాలని చూసి తెలివి తెచ్చుకుని ప్రార్థనా మందిరం వైపు అడుగులు వేసాడు

అయిదు వందల మంది సుఖంగా కూర్చోగల ఆ హాలు అప్పటికే సగం పైగా నిండిపోయి వుంది

రాజేంద్ర వెళ్ళి ఒకచోట కూర్చోవటమూ భజన ఆరంభమూ ఒకేసారి జరిగాయి.

"సిద్ధి వినాయక భవభయ హరణ" అని స్వామీజీ శ్రావ్యంగా పాడుతూ వుంటే అందరూ పలుకుతున్నారు. రాజేంద్రకి పాట లేవీ తెలియవు మౌనంగా స్వామీజీ వైపు చూస్తూ కూర్చుండి పోయాడు.

ఆయన వయస్సు అరవయి పైన వింతయినా ఉన్నా ఆశ్చర్యం లేదు. ఆయన పొడవాటి గడ్డం, కనుబొమలు, మెడదాకా ఉన్న పలుచని జుట్టు, ధరించిన వస్త్రాలు అన్నీ స్వచ్ఛమయిన ధవళ వర్ణంలో నే ఉన్నాయి కళ్ళు అక్కడ కూర్చున్న ప్రతి ఒక్కరినీ 'తనవైపే ఆయన చూస్తున్నారు' అన్న భ్రమ కలిగిస్తుంటాయి.

చిన్న పాటలు అలా రాకయుక్తంగా ఆయన పాడుతూ వుంటే, భక్తిపారవశ్యంతో అంతా పలకుతున్నారు. తనకి తెలీకుండానే ఆ ప్రవాహంలో తన స్వరమూ కలిసిపోయింది అని గంట తర్వాత భజన ముగిసినప్పుడుగానీ, రాజేంద్రకి తెలిసిరాలేదు.

ఒక్కొక్కరేలేచి స్వామీజీపాదాలకి నమస్కరించుకుని బయటికి వెడుతున్నారు. హాలు అంతా ఖాళీ అయింది. రాజేంద్ర, మరో ఇద్దరు మిగిలారు. ఆ ఇద్దరూ అక్కడే స్వామీజీ దగ్గరికి వెళ్ళి అయిదు నిమిషాలసేపు ఏదో మాట్లాడి వెళ్ళిపోయారు. రాజేంద్ర ఒక్కడే మిగిలాడు ఆఖరుకి. తన వెంటరమ్మని సైగచేసి పక్కనున్న మరో చిన్న గదిలోకి నడిచారు స్వామీజీ.

రాజేంద్ర మనసంతా ఉద్వేగంతో నిండి ఉంది. ఏంచెప్పాలి. ఎలా చెప్పాలి? అన్న సందేహానికి కంగలేదు

స్వామీజీ చూపించిన కుర్చీలో ఎదురుగా కూర్చున్నాడు. పేరూ, ఊరూ చెప్పి పరిచయం చేసుకున్నాడు. "ఏదో, అశాంతితో బాధపడుతున్నట్లున్నావు నీ మనసులో ఏముందో చెప్పు నాయనా" ఆయన అన్నారు చిరునవ్వుతో.

అంతే! అడ్డు, ఆపకట్టు లేని ప్రవాహంలా తన్నుకొచ్చేసింది రాజేంద్రలో ఆవేశం. తన మనసు, జీవితం అంతా విప్పి ఆయనముందు పరిచాడు. మౌనంగానే అన్నీ ఆలకించారాయన. రాజేంద్ర చెప్పటం ముగించిన తర్వాత ఆయన కొన్ని క్షణాలు ఏమీ మాట్లాడలేదు.

"అయితే ఆరంభం నుండే, అంతటా దురదృష్టమే ఎదురయింది అంటావు. అంతే కదా ?" అన్నారు సాలోచనగా

ఎందుకీ పలాయనం

రాజేంద్ర ఏం మాట్లాడకుండా తల వంచుకున్నాడు.

"ఒక కాగితం ఇవ్వు" అని అవతలి గదిలో ఉన్న ఒక శిష్యుణ్ణి అడిగి తీసుకున్నారు. దాని మీద ఏమిటో వ్రాసారు.

"ఈ కాయితంలో కొన్ని వివరాలు ఉన్నాయి. ఒక్కొక్కటే చదివి బాగా ఆలోచించి, నీవు అసంతృప్తి పొందిన విషయాలకి మాత్రం ఏదయినా గుర్తు పెట్టు. దాన్ని నాకు చూపించ నక్కరలేదు నీవు గుర్తు పెట్టిన వివరాల సంఖ్య నాకు చెబితే చాలు" అని చెప్పి కళ్ళు మూసుకుని, జపమాల చేత పట్టుకుని కూర్చున్నారు.

రాజేంద్రకిదంతా వింతగా ఉంది. 'ఏమిటీయన తనకు సాంత్వనగా నాలుగు మాటలు చెప్పటం పోయి ఇలా పరీక్ష పెడుతున్నట్లు ప్రశ్న పత్రాన్ని అందించారు' అనిపించింది.

అయినా సరే చూద్దాం అని నిరుత్సాహంగానే అందులో ఉన్న వివరాలు చదువుకున్నాడు అక్కడ ఇలా వ్రాసి ఉంది.

1. నీ జీవిత భాగస్వామిని
2. సంతానం
3. స్నేహితులు
4. ఉన్న ఊరు
5. ఆర్థిక స్థితి
6. నీ మతం
7. నీ దేశం

ఒకటికి రెండుసార్లు అన్నీ చదువుకుని ఆలోచనలో పడిపోయాడు

తన భార్య కస్తూరి వల్ల ఏనాడూ ఏ విధమయిన అసంతృప్తినీ పొందిన గుర్తు లేదు. చాలా నెమ్మదస్తురాలు మంచి మనసున్నది, పెళ్ళి అయిన నాటి నుండీ, ఈనాటి దాకా ఒకే రకంగా తన మనసుని అర్థం చేసుకుని తన సుఖసంతోషాలకోసమే అన్నట్లుగా నడుచుకుంది. ఆమెలేని జీవితం తన ఊహకి అందదు. ఎన్ని జన్మలకయినా, ఆమే తన భార్య కావాలని కోరుకుంటాడు, తనకు నిజంగా అలా కోరుకునే అవకాశమే వస్తే.

తన సంతానం-సూర్యం, సుధ. ఇద్దరూ ఆణిముత్యాలు. తను వాళ్ళకి ఎప్పుడూ క్రమశిక్షణ అంటూ ఏమీ పెట్టలేదు. అలాగని వాళ్ళు తమ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగ పరుచుకున్నదీ లేదు.

ఈ కాలేజీలో చేరిన సూర్యం, ఇంకా హైస్కూలు చదువులో వున్న మధు ఇద్దరూ శ్రద్ధగా చదువుకుంటూ బుద్ధిగా వుంటారు. అమ్మా, నాన్నా అంటే అభిమానమూ ఉంది గౌరవమూ వుంది. ఇలాంటి పిల్లలను కన్న తాము అదృష్టవంతులు అని తన మిత్రులు, పరిచయస్థులు ఎందరో అంటారు.

తనకి స్నేహితులకి లోటు లేదు. ఆఫీసులో అయినా, బయట అయినా, అందరితో కలుపుగోలుగా ఉండటం తనకు అలవాటు. మామూలు ముఖపరిచయం ఉన్న వాళ్ళే కాకుండా, తనకోసం అవసరం అంటూ రావాలేగానీ, ఎంత సహాయాన్ని అయినా అందించగల మిత్రులకి కొదువ లేదు.

ఉన్న ఊరు హైదరాబాదు పుట్టి బుద్ధెరిగినప్పటినించీ తనజీవితమంతా ఇక్కడే గడిచింది. ఊరు కాకుండా మరో చోట జీవితం బాగుంటుందేమో అని తను ఒక్కసారయినా అనుకున్న గుర్తు లేదు. రోడ్లు, బజారు! పబ్లిక్ గార్డెన్స్, హుస్సేన్ సాగర్, బిర్లా మందిరం వంటి ఈ ఊరి పరిసరాలకి తను ఎంతగా అలవాటు పడ్డాడంటే, ఉద్యోగపు పనిమీద మరో ఊరు వెళ్ళాల్సి వచ్చినా, నాలుగు రోజులకే ఎప్పుడు హైదరాబాదు చేరతానా? అని మనసు లాగుతుంది.

తన సంపాదనకీ, ఖర్చులకీ పొంతనకుదరక పోవటం, అప్పు చేయటం అన్న అలవాటు తన కెప్పుడూ లేదు. పెళ్ళవగానే తన బాధ్యత కొంత పెరిగినా, కస్తూరి ఉద్యోగస్తురాలు అవటం వల్ల, అదేమంత భారంగా తోచలేదు. సంపాదన హద్దులను మించే గొంతెమ్మ కోర్కెలు కోరుకునే తత్వమూ కాదు, తమిద రిదీ

మతం - దేశం ఇవి రెండూ తనకి పుట్టుకతో సంక్రమించాయి. ఈ రెండింటినీ ఎన్నుకుని మరీ పుట్టడం అన్నది ఏ మనిషికి సాధ్యం అయ్యేపని కాదేమో!

మతం పట్టింపు తన కెప్పుడూ లేదు. మనిషి అయిన వాడికి ఏదో ఒక మతం ఉండటం, మానసికంగా ఆరోగ్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుందని అనుకుంటాడు

VANI/ELR

ఎందుకీ పలాయనం

తను ఇతర దేశాల జీవన విధానాలు, ఇతర మతాల తీరు తెన్నులూ ఇన్నేళ్ళ జీవితంలో చాలా తెలుసుకున్నాడు. స్కూలు రోజుల మంచీ, తరతరాల భారతీయ చరిత్రని చదువుకున్న అతను తనీ దేశంలోనే పుట్టటం తన అదృష్టంగా భావిస్తాడు. ఇక్కడి ఆచారాలు, సంప్రదాయాలు, మనుషుల మధ్య సంబంధ బాంధవ్యాలు, మమతాను రాగాలు ఇవే తనకు నచ్చుతాయి.

స్వామీజీ కళ్ళు తెరిచారు. "అయిందా?" అన్నారు గడ్డం సవరించుకుంటూ.

ఏదీ నిశ్చయించుకోని వాడిలా అయోమయంగా చూశాడు రాజేంద్ర. "విన్నింటికి గుర్తులు పెట్టావు?"

"ఊహు"

"ఓహో, అయితే, నీకు అసంతృప్తి కలిగించిన విషయం ఏదీ అందులో లేదన్న మాటేనా?"

"... ... ..."

"చూశావా? దురదృష్ట జాతకుణ్నని అన్నావు అంతా విదురుదెబ్బలే తిన్నానని అన్నావు. కానీ నీ మనసుకు సంతృప్తిని, సంతోషాన్ని కలిగించే వరాలు, దైవం నీకు విన్ని యిచ్చినదీ అర్థం అయిందా? ఇన్నీ వున్న నీవు దురదృష్టవంతుడివి విలాఅయ్యావయ్యా" అన్నారు తమాషాగా కళ్ళు ఆర్పి నవ్వుతూ.

స్వామీజీ ఏదో మాజిక్ చేస్తున్నట్లుగా ఉంది రాజేంద్రకి. ఆయన మాటలు అర్థం అయీ కానట్లుగా ఉన్నాయి. కానీ తనలో అంతవాకా ఉన్న నిరుత్సాహం అంతాపోయి కొత్త శక్తి వచ్చినట్లుగా ఉంది.

"సమస్యల్ని భూతద్దంలో చూసి బెదిరిపోవటం తెలివితక్కువ కదూ? వెళ్ళిరా నాయనా. ఇంట్లో నీకోసం ఎదురుచూస్తూ ఉంటారేమో" అని లేచి నిలుచున్నారు స్వామీజీ.

మరో ఆలోచన లేకుండా వంగి ఆయన పాదాలని కళ్ళకి అద్దుకున్నాడు రాజేంద్ర.

ఆశ్రమం గేటు దాటి బయట అడుగు పెట్టిన అతనికి తను వెళ్ళవలసిన దారి సుగమంగా కన్పించింది.

ఊహల ఉయ్యాల - 11

రంగుల బొమ్మల కథ బాపు



(ఇంకా ఉంది)

సినిమా



'నివురుగప్పిన నిప్పు'లో కృష్ణ, జయప్రద

ప్రతిజ్ఞలో బెదిరింపు

పొలం... రైతులు కబుర్లు చెప్పుకుంటూ పనులు చేసుకుంటున్నారు. ఇంతలో "రాజా వెడలె రవి తేజము లలరగ" అన్నట్లు — గొడుగు పట్టిన మనిషి వెంట రాగా, త్రిమూర్తుల (సాక్షి, మాడా, త్యాగరాజు) పరివారంగా శ్రీశ్రీశ్రీ నాగరాజు (త్యాగరాజు)గారు పొలం ప్రవేశం చేశారు. శ్రీవారి వెనుకగా ఖాళీ బళ్ళు, నలుగురు రౌడీలు కూడా ఉన్నారు. ఇంత ఆర్భాటంగా విచ్చేసినా — ఖాతరు చేయని రైతుల నిర్లక్ష్యానికి నాగరాజు మనసు కుతకుతలాడింది. "కరణం! మనం ఎదురుపడితే వణికిపోతూ తల వొంచుకొని వెళ్ళే వీళ్ళు కనీసం వినయంగానైనా లేచి నుంచోవటంలేదు. కారణం ఏమిటంటావ్ ?" అని అడిగాడు.

"అయ్యా, వాళ్ళు ఆ భరత్‌గాడి కబుర్లు విని కొస్త డాబు చేస్తున్నట్లున్నారు. అనవసరంగా గొడవ ఎందుకు ? మన పని మనం చూసుకుందాం," అని సలహా ఇచ్చిన కరణం (సాక్షి) అక్కడున్న రైతుల నుద్దేశించి, "రేయ్! ధాన్యం బస్తాలెవ్వీరా? అయ్యగారు అప్పుకు బదులుగా అవి తీసుకెళ్ళటానికి వచ్చారు. ఎక్కడున్నాయ్ ?" అని అడిగాడు.

రాముడనే రైతు — ముందుకొస్తూ, "ఇక్కడెందుకుంటాయ్, బాబూ ? అవి పట్నంలో సహకార సంఘం దుకాణాల్లో ఉన్నాయ్," అన్నాడు.

నాగరాజు మండిపడుతూ, "రేయ్! ఈ దరిద్రపు వెధవలకు కొమ్ములొచ్చినట్లున్నాయ్. యీళ్ళ తోళ్ళు వలిచి బళ్ళమీద కప్పండిరా!" అంటూ లైన్ క్లియరెన్స్ ఇచ్చాడు రౌడీలకు.

ఇంతలో ఒక కర్ర వచ్చి అడ్డు పడింది. భరత్ (మోహన్‌బాబు) నాగరాజు ఎదుటకొచ్చి, "రేయ్! ఈ గ్రామం నీదా ? నీ తండ్రిదా ? తాతదా ? ముత్తాతదా ?" అన్నాడు ఆవేశంతో.

నాగరాజు తన చెవులను తానే నమ్మలేక పోయాడు. "నన్ను... నన్ను — ఏరా అంటావా ?"

"నాగరాజా! గౌరవం ఇచ్చి పుచ్చుకునేట్లుంటే, ముందుగా ఇచ్చితీరాలి. పేదవాడైనా, పెద్దవాడైనా — ఎదుటివాడు మనిషేనని గుర్తుంచుకొనితీరాలి. నీ దగ్గర అప్పు తీసుకున్నందుకు వాళ్ళు పండించిన ధాన్యమంతా నీకిచ్చి నష్టపోవాలా ? వాళ్ళ కష్టమంతా గంగపాలవ్వాలా ? ఈ అన్యాయాన్ని, అక్రమాన్ని తరతరాలుగా చేస్తూ, పేదల్ని దోస్తూ — పైగా, దాన్ని ఆనవాయితీ అంటావా ? వాళ్ళు నీ చెప్పులకింద నలిగేట్లు చేస్తావా ? నాగరాజా! నేను వాళ్ళల్లో ఆలోచనలు రేపి, వాళ్ళ పంటను పట్నంలో ఎక్కువ ధరకు అమ్ముకునేట్లు చేశాను," అన్నాడు భరత్.

"భరత్! నా ఊరొచ్చి, నా కెదురొచ్చి — నీ మాటతో రైతులందర్నీ నీవాళ్ళను చేసుకొని నన్నే దెబ్బ తీయాలని చూస్తున్నావు కదూ ? చూస్తాను!" నాగరాజు విసురుగా వెళ్ళిపోయాడు.

ప్రముఖ నటుడు మోహన్‌బాబు నిర్మాతగా మారిన శ్రీ లక్ష్మీప్రసన్న పిక్చర్స్ "ప్రతిజ్ఞ" చిత్రం తాలూకు డబ్బింగ్, రీరికార్డింగ్ కార్యక్రమాలు ముగిశాయి. జూన్ రెండో వారం పూర్వార్థంలో విడుదలవుతుంది. కవిత, రూప, అరుణ, కాంతారావు, ఆనందమోహన్, భీమరాజు, ధూళిపాళ ఇతర పాత్రధారులు. కథ — స్క్రీన్‌ప్లే ఎం. డి. సుందర్, మాటలు సత్యానంద్, పాటలు ఆత్రేయ రాశారు సత్యం సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, హరినాథ్ కూర్పుతో బోయిన సుబ్బారావు దర్శకుడు.

'గోపాలకృష్ణుడు' లో



విశేషాలు

-జి. వి. జి.


మాదాల రంగారావు చిత్రాలు

నటుడు, నిర్మాత, రచయిత మాదాల రంగారావు మే 4న నవతరం పిక్చర్స్ "ప్రజాశక్తి" చిత్రానికి శ్రీశ్రీ గీతాన్ని చక్రవర్తి స్వరకల్పనలో రికార్డ్ చేశారు. "మూఢ నమ్మకాల పేరున జరిగే అన్యాయాలకు, దేవుడి పేరిట జరిగే దోపిడీలకు స్వస్తి చెప్పాలంటూ అమాయకపు ప్రజల కళ్ళు తెరిపించే చిత్రం – ప్రజాశక్తి. షూటింగ్ జూన్ మొదటి వారం నుంచి మన రాష్ట్రంలో ఒకే షెడ్యూల్లో పూర్తవుతుంది." అన్నారు ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే రాసిన మాదాల. కొమ్మినేని కృష్ణమూర్తి దర్శకత్వం వహించే ఈ చిత్రానికి మాటలు ఆర్. రామారావు, పాటలు శ్రీశ్రీ., గజ్జెల మల్లారెడ్డి, ఎస్. వి. జి. ఎస్. రావు, వంగపండు ప్రసాదరావు, శ్రీకాంత్ రాశారు. ఆర్. రామారావు ఛాయ, హనుమంతరావు కూర్పు, టి. కృష్ణ, గోగినేని నరసింహారావు సహకార దర్శకత్వం నిర్వహిస్తారు.

"విప్లవ శంఖం" చిత్ర నిర్మాతలలో ఒకరు, మాదాల ఆత్మీయుడు అయిన టి. కృష్ణ దర్శకత్వంలో "జనం మనం" చిత్రం, బీరం మస్తాన్‌రావు దర్శకత్వంలో "విముక్తి పోరాటం" చిత్రాలు ఈ ఏడాదిలోనే తయారవుతాయి. ఇవికాక విశ్వశాంతి విశ్వేశ్వరరావు రూపొందించే "తిరుగుబాటు", పి. సి. రెడ్డి దర్శకత్వంలో తయారయ్యే చిత్రాలలో కూడా మాదాల ప్రధాన భూమికలను నిర్వహిస్తారు.



'పెళ్లీడు పిల్లలు'లో విజయశాంతి, సుమలత



అక్కినేని నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి

"విప్లవ శంఖం" నూరు రోజుల వేడుక సందర్భంలో కె. హేమాంబరధరరావు దర్శకత్వంలో శ్రీశ్రీ సమర్పించే "మహాప్రస్థానం" చిత్రం విడుదలవుతుంది.

"రాముడు కాదు కృష్ణుడు"లో జయప్రద స్థానే రాధిక

"కాల్‌షీట్లు సర్దుబాటు కానందువల్ల జయప్రద బదులు రాధికను బుక్ చేయడం జరిగింది," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు దర్శకత్వంలో వంగునూరి శ్రీనివాసరావు సమర్పించే లక్ష్మి ఫిలిమ్ కంబైన్స్ వారి పై చిత్రంలో ఎ. ఎన్. ఆర్., జయసుధ, రాధిక, జయంతి, ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు, సత్యనారాయణ, గిరిబాబు, అల్లు రామలింగయ్య, మమత, సూర్యకాంతం, రాజసులోచన, జయమాలిని పాత్రధారులు. చక్రవర్తి సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, భాస్కరరాజు శిల్పం, ఎస్. రాధాకృష్ణ సహదర్శకత్వం, రాజేంద్ర – ఇమంది రామారావు సహకార దర్శకత్వంతో అనూరాధాదేవి నిర్మాత.

బాపు దర్శకత్వంలో కృష్ణావతారం

"జూన్ 23 నుంచి జూలై 10 వరకు మొదటి షెడ్యూల్ జరుగుతుంది," అన్నారు జయకృష్ణ. ఈయన నిర్వహణలో రచయిత ముళ్ళపూడి వెంకటరమణ నిర్మించే చిత్రకల్పన ఫిలిమ్స్ "కృష్ణావతారం" చిత్రంలో కృష్ణ, శ్రీధర్, కాంతారావు, ప్రసాద్‌బాబు, జ్యోతి, విజయలలిత, విజయశాంతి, పి. ఆర్. వరలక్ష్మి గెస్ట్‌లుగా జె. వి. సోమయాజులు, సత్యనారాయణ పాల్గొంటారు. మహదేవన్ సంగీతం, బాబా ఆజ్మీ ఛాయ, భాస్కరరాజు శిల్పం, అనిల్ దత్తాత్రేయ కూర్పుతో బాపు దర్శకుడు.

పగబట్టిన సింహంలో గర్జించిన సింహం

అదొక ఫైవ్ స్టార్ హోటల్లోని పెద్ద గది. అందులో ఎం. ఎల్. ఎ.లు—వారికి అండగా నిలబడి పేద ప్రజల గుడిసెలను ఖాళీ చేయించిన కిరాయి గూండా దాసును అభినందిస్తున్నారు. ఒక ఎం.ఎల్.ఎ. 'దాసూ, నువ్వు చేసిన సహాయానికి ఇది నా కానుక. అనుకున్నట్టే ఈ రోజు ఫైవ్ స్టార్ హోటల్‌కు ప్రారంభోత్సవం చేయగలిగాను. ఈ సందర్భంగా మన ఫ్రెండ్స్ అందరికీ పార్టీ ఏర్పాటు చేశాను,'' అంటూ ఓ సూట్‌కేస్‌ను దాసుకిచ్చాడు.

హాల్లో కోలాహలం మొదలైంది. అందరూ ఆడుతున్నారు. పాడుతున్నారు. తాగుతున్నారు. తూలుతున్నారు. ఒకరిపై ఒకరు పడుతున్నారు. ఎవరి ఆనందంలో వారున్నారు. ఇంతలో హఠాత్తుగా 'లయన్' (కృష్ణ) మేడమీదికొచ్చి నిలుచున్నాడు. అప్రయత్నంగా అతన్ని చూసిన ఎం. ఎల్. ఎ. అదిరిపడి, ''ఎవర్నువ్వు ?'' అన్నాడు.

''నిజాన్ని, నిన్ను అన్వేషించుకుంటూ వచ్చాను,'' అన్నాడు 'లయన్' గంభీరంగా.

దాసు లేచి నిలుచొని, ''దౌర్జన్యం చేయటానికొచ్చావా ?'' అన్నాడు.

''కండకావరంతో కిరాయి కోసం పేదల నోళ్ళు కొట్టే నీలాంటి తొత్తులకు బుద్ధి చెప్పటానికి వచ్చానురా !'' అంటూ 'లయన్', ఎం. ఎల్. ఎ. వంక తిరిగి, ''ప్రజల మనుషులమని చెప్పుకుంటూ వాళ్ళను దోచుకోవడం నీలాంటి నాయకుల లక్షణంరా !'' అన్నాడు.

''ఓ ! పీడిత ప్రజల ప్రతినిధివా ? ఎదుటివాడి ఐశ్వర్యాన్ని చూసి కళ్ళల్లో కారం చల్లుకోవడం నీ లక్షణమా !'' ఎం. ఎల్. ఎ. హేళనగా నవ్వాడు.

''ఎక్కడ్నుంచి వచ్చిందిరా నీకు ఐశ్వర్యం ? కర్షకుడి చెమట కక్కితే వచ్చింది. కార్మికుడి రక్తం చిందితే వచ్చింది. అది నీ సొంత డబ్బని డబ్బాకొట్టుకుంటే సరిపోతుందా ?'' అని 'లయన్' ముందుకు నడుస్తూ, అందరి వంకా చూసి, ''దేవుడికి ముందూ, నాయకుడికి వెనకా భజన లేకపోతే అందంగా ఉండదట. మీరంతా భజన సంఘంగా చేరి, వీడి దుర్మార్గాలకు చేయూతనిస్తున్నారా ? సిగ్గులేదూ మీకు ? మీ దగ్గరున్న డబ్బు మా వాళ్ళకివ్వండి,'' అని గర్జించాడు.

వాళ్ళదగ్గర డబ్బు తీసుకున్న యూస్సీ తుపాకీ తిప్పి మడమతో ఎం. ఎల్. ఎ.ను కొట్టి, ''నువ్వు కూల్చేసిన ఒక్కొక్క పూరి గుడిసెకు ఒక్కొక్క తూటా చొప్పున నీ శరీరంలో దింపేయాలి ఛీ !'' అంటూ డబ్బును 'లయన్'కు అందించగా ఉన్నట్టుండి పోలీస్ సైరన్ వినిపించింది.

''పోలీసులకు ఇన్‌ఫర్‌మేషన్ అందింది. అందరం కలిసివెడితే ప్రమాదం. ఎవరిదారిన వారు స్థావరానికి చేరుకోండి,'' అంటూ 'లయన్' డబ్బు సంచితో తుర్రుమన్నాడు. అతన్ని యూస్సీ (ప్రభ) అనుసరించింది.

అంతకు మునుపు ఆనందంగా ఉన్న అక్కడి వారందరి ముఖాల్లో విచారం అలుముకుంది.


పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో కలిదిండి విశ్వనాథరాజు నిర్మించే ''పగబట్టిన సింహం'' చిత్రానికి కథ, సమర్పణ, నిర్మాణ సారథ్యం : ఎన్. వి. సుబ్బరాజు.




''కథ పెట్టి చిత్రాలు తీస్తే దెబ్బ తింటున్నాయి– ఈసారి కథ లేకుండా సినిమా తీయదల్చుకున్నా !''

''పెళ్ళిళ్ళ పేరయ్య'' లో జ్యోతిలక్ష్మి




The fragrance of choice coconuts in every drop.
Yendelux
coconut oil
ఎన్‌డిలక్స్
కొబ్బరి నూనె
15, 4 కిలో టిన్నులందును
1 Litre 500, 200 ml
పాలిథీన్ శీసాలయందును లభించును
ము. ము. నాగలింగ నాడార్ సన్స్
ప్రొప్రయిటర్లు: శ్రీ నాగలింగ విలాస్ ఆయిల్ మిల్స్ కొల్లం-కేరళ
ఫోన్: ఆఫీస్ 2244, 4484, మిల్లు: 2266, 4611.



సినిమా

"రఘురాముడు"లో శోభన్ ద్విపాత్రాభినయం


"శోభన్‌బాబు సరసన శారద, మరో నటి నాయికలు," అన్నారు కొమ్మినేని. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో దోనవల్లి బాబూరావు సమర్పించే శాయికృష్ణ ఎంటర్‌ప్రైసెస్ వారి పై చిత్రంలో సత్యనారాయణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య ఇతర ముఖ్య భూమికలు పోషిస్తారు. భీశెట్టి కథకుడు. గొల్లపూడి సంభాషణలకర్త. చక్రవర్తి సంగీతం, పింజల వెంకటేశ్వరరావు శిల్పం, కందస్వామి కూర్పు నిర్వహిస్తారు. మేలో పాటలు రికార్డవుతాయనీ జూన్‌లో షూటింగ్ ప్రారంభమవుతుందనీ నిర్మాతలు భద్రయ్య, రాజమౌళి తెలిపారు.


'విప్లవ జ్యోతి'లో ఫటాఫట్ జయలక్ష్మి

బాలయ్య చిత్రంలో కృష్ణంరాజు


"షూటింగ్ జూన్ 9 నుంచి, అన్నారు ఎం. బాలయ్య, బి.ఇ. ఈయన కథ, దర్శకత్వంలో అమృతా ఫిలింస్ నిర్మించే చిత్రంలో కృష్ణంరాజు, రావు గోపాలరావు ప్రభృతులుంటారు. డి. వి. నరసరాజు సంభాషణలకర్త. ఎం. ఎస్. విశ్వనాథన్ సంగీత దర్శకుడు.

ఉషా ఇప్పుడు మరో గొప్ప ప్రత్యేకతకు నాంది పలుకుతోంది. అనేక రకాల డీలక్స్ బహుళపయోగకారి కవ్రపనులు.



కుట్టు మిషన్‌ల తయారీలో భారత దేశంలో అగ్రగామి అయిన ఉషా, ఇప్పటికే అపూర్వమైనవిగా నిలిచిన అనేక రకాల ప్రత్యేకతలను మొదటిసారిగా ప్రవేశ పెట్టింది. ఇప్పుడు, మీకు అతి సుందరమైన అనేక రకాల డీలక్స్ బహు-ఉపయోగకారి కవ్రపనులను సమర్పిస్తోంది:

- అతి ఖచ్చితంగా సరిపడే బేస్, కవరు ఆకర్షణీయమైన ప్యాక్‌లో ఉంటాయి.
- జాగా కలిసొచ్చే విధంగా రూపకల్పన జరిగిన అనేక రకాల బహు-ఉపయోగకారి ఫోల్డింగ్ టేబుల్, కేబినెట్‌లు.



స్ట్రీమ్‌లైన్డ్‌తో సహా అన్ని ఉషా కుట్టు మిషన్‌లతోబాటు దొరుకుతాయి.

● బ్రిటన్, జర్మనీ, అమెరికా, ఇంకా ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ● స్టిచింగ్ జాగాలో వెలుతురుకుగాను లోపలే నిర్మాణమైన లైటు ● ఎంబ్రాయిడరీ, మామూలు కుట్టు పనులకు తక్షణం మార్పు చేసుకోవచ్చును ● బాబిన్‌ని సులువుగా మార్చుకొనడానికిగాను హింజ్-టైప్ స్లైడ్ ప్లేట్ ● 5 ఏండ్ల గ్యారంటీ.

ఉషా

అద్భుతమైన నాణ్యతకు ప్రతీక

ఇప్పుడే కొనండి. గెలుచుకునేందుకు లక్షకుపైగా బహుమతులు.

ULKA-JEW-1332 TEL

సినిమా



'ఇల్లంతా సందడి'లో జయమాలిని

ఇల్లంతా సందడిలో ఇంటి ముందు గొడవ

చాలా హుషారుగా పూలు, పళ్ళు, సెంట్ సీసా, అగరొత్తుల కట్టతో వచ్చిన మోహన్ (చంద్రమోహన్), తన ఇంటి ముందు జరుగుతూన్న గొడవకు అవాక్కయి నిలుచుండిపోయాడు. అతని భార్య లక్ష్మి (ప్రభ) చీర పైకి కట్టి, రెండు చేతులతో పేడ పట్టుకుంది. ఎదురుగా పేడ తట్టతో ఉన్న స్థూలకాయురాలు (కల్పనారాయ్)తో "అట్టే వాగావంటే మర్యాదుండదు. నీ తాతకు చెప్పుకో. నేనివ్వను!" అంది.

"ఇదిగో ... మాటలు జాగ్రత్తగా రానియ్! గేదె నాది; పేడ నాదే!" అంది స్థూలకాయురాలు.

"గేదె నీదయితే, ఈ చోటు నాది. ఇక్కడేసింది కాబట్టి మాదే."

"మర్యాదగా తట్టలో వేస్తావా – లేదా ?"

"పోవే, బోండాం! తట్టలో కాదు; నీ మొహంమీద కూడా వేయను పోవే!"

విషయం అర్థం చేసుకున్న మోహన్ "లక్ష్మీ, ముందది పారేసి, లోపలికి పో!" అన్నాడు.

భర్తను చూశాక లక్ష్మిలో ధైర్యం మరింత హెచ్చింది. "మీరూర్కోండి. మీకేం తెలీదు. గేదె దానిదంట. రావే. ఇప్పుడు మాట్లాడవే! నా మొగుడొచ్చాడు. ఇహ మాట్లాడవే!"


"నాకూ ఉండాడు మొగుడు. ఇదిగో, మగడా! ఇటా!" అని స్థూలకాయురాలు పిలిచేసరికి అక్కడ మూగిన గుంపులోంచి ఓ సన్నటి శాల్తీ ఆయాసంగా ముందుకొచ్చాడు.

"రండి. ఇద్దర్నీ కలిపి ఉతికేస్తాను," అంది లక్ష్మి.

"లక్ష్మీ! ఏమిటిది ? నీకేమన్నా పిచ్చి పట్టిందా ? పెద్దమ్మా! దాన్ని లాక్కుపో!" అని మోహన్ తులసమ్మతో చెప్పాడు. తులసమ్మ (నిర్మల) లాక్కెడుతూ ఉంటే, "ఇదిగో! ఆ పేడ దానికిచ్చారా – మీతో మాట్లాడేది లేదు," అంది లక్ష్మి.

మోహన్ ఆ స్థూలకాయురాలికి దణ్ణం పెడుతూ, "అమ్మా! గేదె ఓనరు తల్లీ! ఇదిగో నీ గేదె పవిత్ర పేడ. చేటతోకూడా తీసుకెళ్ళు. తప్పు నీ గేదెది, నీది కాదు; నాది," అంటూ లెంపలు వేసుకున్నాడు.

మే 15 నుంచి 26 వరకు జరిగిన రెండవ షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయిన రాజ్యలక్ష్మి కంబైన్స్ "ఇల్లంతా సందడి" చిత్రాన్ని రేలంగి నరసింహారావు దర్శకత్వంలో యు. ఎస్. ఆర్. మోహనరావు నిర్మించారు. జూలై విడుదల. ★


THE MOST CONTROVERSIAL FILM OF THE YEAR
“నాతిచరామి” అనే అక్షరాలకు అర్థం తెలియని
ఈ అజ్ఞానాంధకారంలో ఆడదేం చెయ్యాలి?
శ్రీ క్రాంతి చిత్ర
ఇది పెళ్ళంటారా!
నిర్మాత: క్రాంతికుమార్
దర్శకత్వం: విజయ భాస్కర్
మాటలు సత్యానంద్
సంగీతం చక్రవర్తి
కెమెరా వెంకట్
THARAKA PRABHU ADS.
S.N.A.P.

సీరియల్

మనస్సు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

21

"...ఇదీ అసలు విషయం. శివప్రసాదు నా స్నేహితుడేకాదు, నా పేషెంటు కూడాను."

సుజాత కళ్ళు తుడుచుకున్నది.

కళ్ళు వాచిపోయి ఉన్నాయి.

నిస్సహాయంగా కూర్చుని ఉంది. ఇరవై నిముషాలుగా మట్టిబొమ్మలా కూర్చొని అతను చెబుతున్నది వింటూ ఉన్నది.

"మీరు ధైర్యంగా ఉండాలి. జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇప్పుడు అతను మీ భర్త, ప్రసాద్‌ను మళ్ళీ మామూలు మనిషిని చెయ్యగలననే నమ్మకం నాకుంది."

సుజాత శరత్‌బాబువైపు అనుమానంగా చూసింది.

"ఆ నమ్మకం నాకున్నది. అయితే మిమ్మల్ని అతనితోనే మళ్ళీ కాపురం సాగించమంటున్నానని అనుకోవద్దు. మీ మీద అలాంటి వత్తిడి తెచ్చే అధికారం ఎవ్వరికీ లేదు. మీకు అన్యాయం జరిగి పోయింది. దాన్ని ఎవరూ కాదనలేరు. మీరు కోర్టుకు వెళ్ళి విడాకులు పొందవచ్చును. చట్టం మీ వైపే ఉంది" శరత్‌బాబు కంఠం గంభీరంగా ఉన్నది.

"డాక్టర్ !"

"అవును ! భార్యాభర్తల్లో ఏ ఒక్కరు పిచ్చివాళ్లయినా కోర్టు రెండోవాళ్లకు విడాకులు మంజూరు చేస్తుంది. దానికి పెద్దగా లిటిగేషన్ ఉండదు. సాక్ష్యాలూ, పత్రాలూ, రుజువులూ ఏమీ అక్కర్లేదు. క్వాలిఫైడ్ డాక్టర్ సర్టిఫై చేస్తే చాలు. దాన్ని ఆధారం చేసుకుని మేజిస్ట్రేటు డిక్లరేషన్ ఇస్తాడు. కోర్టు వెంటనే డైవోర్సు గ్రాంటు చేస్తుంది. మీరు ఏ క్షణాన కోరితే ఆ క్షణాన సర్టిఫికెట్ నేను ఇస్తాను."

"డాక్టరుగారూ ?"

"తొందరలేదు. తాపీగానే ఆలోచించుకోండి. అన్యాయం జరిగిపోయింది మీకు. న్యాయం కోరుకునే హక్కు మీకుంది. అయితే మీకు జరిగింది, తెలిసి చేసిన మోసంకాదు. ఉన్మాదావస్థలో ఉన్న ఓ వ్యక్తి చేసిన పిచ్చిపని ఇది ! వాస్తవం చెప్పాలంటే మంచి చెడ్డలు విచారించకుండా, తొందరపడి, పేపరు ప్రకటన చూసి, ప్రసాదుతో పెళ్ళి నిశ్చయం చేసిన మీ నాన్నదే తప్పంతా. ఇంత చదువుకొని, మంచీ చెడూ తెలుసుకోగల వివేకం ఉండీ, ముక్కూ మొహం తెలియనివాడితో మీరు ఈ పెళ్ళికి ఒప్పుకోవడం కూడా తప్పే ! ఇదంతా స్వయంకృతాపరాధం !"

సుజాత కళ్ళు తుడుచుకొని మౌనంగా అతనికేసి చూసింది.

"మీరు ఇప్పుడు బాధపడి లాభంలేదు. ముందు చెయ్యాల్సిన దాన్నిగురించి ఆలోచించండి."

"అప్పుడు నేను ఏ పరిస్థితిలో ఉన్నానో తెలిస్తే మీరిట్లా మాట్లాడరు డాక్టరుగారూ ! మా నాన్నకు నేను రొమ్ముమీది కుంపటిలా ఉన్నాను. ఎలాగయినా పెళ్లిచేసి బరువు దించుకోవాలని చూశాడు. ఆయన చూసిన సంబంధం ఒప్పుకోక తప్పలేదు. వేరే గత్యంతరంలేదు. నాకు అనుకూలమైనవాడిని ఎంచుకొని చేసుకొనే అవకాశం అంతకంటే లేదు. తల్లిలేదు. నాన్న తప్ప 'నా' అన్నవాళ్లెవరూ లేరు. తండ్రి చాటు బిడ్డగా పెరిగాను. నాన్న టీచర్‌గా పనిచేస్తున్న ఊళ్ళోనే హైస్కూలూ, కాలేజీ కూడా ఉన్నాయ్ కనక బి.ఏ. వరకూ చదవగలిగాను. నాన్నకు వండి పెట్టడం, కాలేజీకి వెళ్ళడం తప్పించి నాకు వేరే జీవితంలేదు. మొన్నమొన్నటి వరకూ నాన్న పక్కలోనే పడుకొనే దాన్ని ..."

"ఓ మైగాడ్ ! మోస్ట్ అన్‌ఫార్చ్యునేట్ గరల్ !" శరత్‌బాబు కళ్ళు చెమ్మగిల్లాయి.

కిటికీలోనుంచి పడుతున్న సూర్యకిరణాల కాంతికి అతని కళ్ళల్లో తిరిగిన కన్నీటి బిందువులు మెరిశాయి.

"అదృష్టం ! దురదృష్టం ! డాక్టర్ ? ఈ మాటలకు అర్థం లేదేమో ! ఊహ తెలిసి నప్పట్నుంచీ ఏదో పోగొట్టుకొన్నట్టుగానే బ్రతికాను. ఏదో వంటరితనం, భయం నన్ను వెంటాడుతూనే ఉన్నాయి. కాని ప్రసాదుతో పెళ్లి అయినప్పట్నుంచీ నా అంత అదృష్టవంతురాలు లేదనుకున్నాను. అంతవరకూ నన్ను తరుముతూ వచ్చిన దురదృష్టం పారిపోయిందనుకున్నాను. విద్యావంతుడూ, అందగాడూ భర్తగా దొరికినందుకు ఆనందం పట్టలేకపోయాను. ఆర్థిక ఇబ్బందులు లేవు. ఆదరించే భర్త దొరికినందుకు ఉప్పొంగిపోయాను. నా ఇల్లే నా లోకం. నా సంసారం, నా భర్తే నా ప్రపంచం ! అదే నా సర్వస్వం నా స్వర్గం అని భావించాను. కాని అది మూణ్ణాళ్ళ ముచ్చటే అవుతుందనుకోలేదు. ఇంత త్వరలోనే నా ఆశా సౌధాలు పేకమేడల్లా కూలిపోతాయని ఊహించలేదు. తెల్లవారేసరికి స్వర్గధామంలోనుంచి నన్ను విధి నరకంలోకి తోసేస్తుందనుకోలేదు."

నిరాశా నిస్పృహాలతో నిండిపోయిన ఆ వాతావరణం విషాద పూరితంగా వుంది.

మూర్తీభవించిన శోకదేవతలా ఎదురుగా కూర్చుని ఉన్న సుజాతను చూస్తుంటే శరత్‌బాబు మనసు నీరయిపోయింది.

"మరేమిటి ? అది నా దురదృష్టం కాకపోతే? పత్రికల్లో ప్రకటనల ద్వారా జరిగిన పెళ్లిళ్లన్నీ ఇలా అయిపోతున్నాయా ? ఎంతమంది సుఖంగా లేరు?" సుజాత భారంగా నిట్టూర్పు విడిచింది.

ఐదు నిముషాలు ఇద్దరి మధ్యా నిశ్శబ్దం అలుముకుంది. మౌనంగా కూర్చున్నారు. ఆ వాతావరణం పురిపెట్టిన తాడులా ఉన్నది.

శరత్‌బాబు సోఫాలో ఇబ్బందిగా కదులుతూ అన్నాడు — "అయిపోయిందేదో అయిపోయింది. ఇందులో ఎవర్ని తప్పు పట్టడానికి లేదు. బిడ్డ సుఖం కోరి తండ్రి పెళ్లిచేశాడు. మతిస్థిమితంలేని శివప్రసాదు ఏదో చేసేశాడు. దాని ఫలితం మీరు అనుభవిస్తున్నారు. దీనిని గురించి ఇంకా ఆలోచించడం గత జలసేతుబంధనమే ! ఇప్పుడు దీనికి పరిష్కారం ఏమిటనేది ఆలోచించాలి."

"పరిష్కారమా ? ఇంక నాకేం మిగిలిందని పరిష్కరిస్తారు ?"

"మీరు అన్యథా భావించకపోతే నేనొకటి చెప్తాను."

జరిగిన కథ – 15 : శరత్‌బాబుపై సుజాత పెంచుకొన్న అనుమానాలు వఠి భ్రమలు మాత్రమేనని రేడియోలో వచ్చిన వార్తల ద్వారా తేలిపోతుంది. అయినా ఆమె అనుమానం మాత్రం అలాగే మిగిలిపోతుంది. శరత్‌బాబుకి 'మతి స్థిమితంలేదు' అని శివప్రసాద్ ద్వారా తెలుసుకొన్న సుజాత అతనిపై తన సానుభూతిని వ్యక్తం చేస్తుంది. సుజాత గత స్మృతుల్లోకి జారుకొంటుంది. సుజాతను చూడటానికి శివప్రసాద్ వస్తాడు. శరత్‌బాబు పెళ్లయిన కొద్దికాలానికే పిచ్చివాడయ్యాడని శివప్రసాద్ చెప్పగా, సుజాత దానికి కారణం అతని భార్యేనని వూహించుకొంటుంది. శరత్ భార్య సునంద తనలాగే ఉంటుందనీ, ఈత నేర్చుకొంటూ నీళ్ళల్లోపడి మరణించిందనీ భర్త ద్వారా విన్న సుజాత శరత్తే ఆమెని చంపి వుంటాడని అనుకొంటుంది. సుజాత ఏవేవో పీడ కలలు కంటుంది. శివప్రసాద్ ఢిల్లీ వెళ్లటానికి టికెట్ బుక్ చేసుకొంటాడు. సుజాత శరత్‌ని ఇంకా అనుమానిస్తూనే వుంటుంది. సుజాతకు పసుపు కొమ్ముమ్మ, పసుపుతాడుతో తన పెళ్లైన వైనం గుర్తొస్తుంది. క్యారియర్ మీల్స్ తెచ్చిన శరత్‌ను చూసి విస్తుపోతుంది. ఆ రాత్రి తనకు కాపలా పెట్టుకున్న పనిచేసే నర్సమ్మ కూతురు సుజాతని శరత్‌బాబే నీళ్లల్లో పడేసివుంటాడని అనుమానిస్తుంది సుజాత.

సుజాత అతని ముఖంలోకి చూసింది.

"మీరు నిస్పృహ చెందనవసరంలేదు. ఆశల్ని చంపుకోవాల్సిన అవసరం అంతకంటె లేదు. మళ్ళీ మీ జీవితం చిగిరించాలనీ – ఎన్నో వసంతాలు రావాలని ..." శరత్‌బాబు ఆగి ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె ముఖంలో వచ్చే మార్పుల్ని పరిశీలించడానికి ప్రయత్నించాడు.

ఆమె నిర్లిప్తంగా వింటూ కూర్చుంది.

శరత్‌బాబు మళ్ళీ అందుకున్నాడు.

"మీరు ఊఁ అంటే చాలు. శివప్రసాదుకు పిచ్చి అని ఇప్పుడే సర్టిఫికెట్ ఇస్తాను. మేజిస్ట్రేట్ డిక్లరేషన్ తీసుకొని కోర్టులో దాఖలు చేస్తాను. నెలరోజుల్లో శివప్రసాదుతో జరిగిన మీ పెళ్లి రద్దు అయిపోతుంది. ఆ తర్వాత మీరు స్వతంత్రులు. మీ కిష్టమైన వ్యక్తిని ." అంటూ శరత్‌బాబు ఆగిపోయాడు.

పడగ విప్పిన నాగిని అతని కళ్ళముందు కదిలింది.

కలవరపడ్డాడు.

"అది ... అది ... మీ కిష్టమైతేనే! అంత వరకూ మీకు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది కలక్కుండా నేను చూసుకుంటాను. మీకు ఏ లోటూ లేకుండా..."

త్రాచుపాము పడగ నాట్యం చేస్తున్నది.

కాటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నది.

బుసలు కొడ్తూ నాలుకలు చాస్తున్నది.

అదును చూసి కాటు వెయ్యడానికి ఎదురు చూస్తున్నది.

శరత్‌బాబు జారిపోతున్న గుండెను ఎగదోసుకుంటూ ధైర్యాన్ని కూడదీసుకున్నాడు. పడగవిప్పిన పాము ముందు నాగస్వరం ఊదుతున్నాడు.

"మళ్ళీ మీ జీవితంలో పండు వెన్నెలలు కురవాలనీ, మధుర వీణలు మోగాలనీ నా ..."

బూర ఊదుతున్న చేతిని పాము కాటేసింది.


"నేను అతని భార్యని !"

"కాని అతను పిచ్చివాడు."

"అయినా అతను నా భర్త."

శరత్‌బాబు కళ్ళల్లో కార్తీకదీపాలు వెలిగాయి! ఆ వెలుగుల్లో ఆమె కళ్లు విడతలారిపోయాయి.

శరత్ చెయ్యి ముందుకు చాచి ఆమె కను పాపల్లో తన దృష్టిని నిలిపి ఉంచాడు.



ఆమెలో పడగవిప్పిన త్రాచు చుట్టలు చుట్టుకొని ముడుచుకుపోయింది. ఆమె నిర్లిప్తంగా, నిర్వికారంగా చూస్తున్నది. ఆమె ముఖంలో ఏ భావమూ కన్పించడంలేదు.

"కుష్టువాడిని తట్టలో పెట్టుకొని, సాని ఇంటికి బయలుదేరిన ఆమె ఎవరూ? నాకు పురాణాల్లో అంతగా ప్రవేశంలేదు. ఆ ఆడది ఎవరూ ?"

"సుమతి."

"దిగంబరంగా అతిధులకు ఆతిధ్యాన్నిఅందించిన ఆ అతివ ఎవరూ ?"

"అనసూయ."

"భర్తను స్నానానికి పంపి ఇంద్రుడితో ... ఆ భార్య ఎవరూ ?"

"అహల్య."

"చంద్రుడితో కులికిన ఆ ఇందువదన ఎవరూ ?"

"తార !"

మంత్రించి వదిలిన బొమ్మలా సమాధానాలు చెప్పుకుపోతున్నది సుజాత.

"ఆ మొదటి ఇద్దరు ఆడవాళ్ళూ మగవాళ్ళు పెట్టిన పరీక్షలో నెగ్గారు. కాని చివరి ఇద్దరూ మగవాళ్ల మోసానికి గురి అయ్యారు వాళ్ళ కామానికి బలి అయ్యారు. అయినా వాళ్ళు నలుగురూ పతివ్రతలేగా ? పాతివ్రత్య ధర్మాన్ని పాటించిన వాళ్ళేగా ? అయినప్పుడు ..."

"యముడితో పోరాడి భర్తను తిరిగి బ్రతికించు కున్న సావిత్రి గురించి మీకేమీ తెలియదా ?"

"అంత సాహసం మీరు చెయ్యలేరేమోనని..." శరత్‌బాబు ఆమె ముఖంమీదినుంచి తన దృష్టిని పక్కకు తిప్పుకొని అన్నాడు.

ఆమె రెప్పలు కనుపాపలమీద రెపరెపలాడాయి.

ఆమెలో చైతన్యం సెలఏరులా ప్రవహించ సాగింది.

"సావిత్రికున్న ఓర్పూ, దీక్ష, పట్టుదలా మీలో లేవేమోనని నా సందేహం."

"నా గుండె చీల్చి చూడండి."

"మరణించిన భర్తను బతికించుకొన్నది సావిత్రి. మరి వ్యాధి గ్రస్తుడైన భర్తను మీరు దక్కించుకోలేరా ?"

"నన్నేం చెయ్యమంటారో చెప్పండి."

సుజాత అప్రయత్నంగా లేచినిలబడింది.

"మీరు నిప్పుల్లో దూకనవసరంలేదు. నీళ్ళల్లో మునగనవసరంలేదు. నాతో సహకరించండి. చాలు!"

"ఆయన మానసిక వ్యాధి మీరు నయం చేస్తానంటే ... ?" కొంచెం ఆగింది.

"మీరు డాక్టరు. సైకియాట్రిస్టు ! నా భర్తకోసం నేనేదయినా చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను."

"అతను మీకు భర్త ! నాకు ప్రాణమిత్రుడు. మనిద్దరం కలిస్తే, అతడ్ని ఈ మానసిక రుగ్మత నుంచి పూర్తిగా విముక్తుడ్ని చెయ్యగలమనే నమ్మకం నాకుంది. పోతే మీరు చేయవలసింది ... "

"అమ్మగోరూ ! అమ్మగోరూ !" అంటూ పనిమనిషి నర్సమ్మ రివ్వున దూసుకొని ఇంట్లోకి వచ్చింది.

శరత్‌బాబును చూస్తూనే – "డాకటర్ బాబుగారూ ! మీ సేతిసలవ బాబుగారూ ! మా పిల్ల సుజాత లేచి ఆడుకొంటున్నది. నా పెనిమిటొచ్చిండు మీ కాళ్లమీదపడి మీ రుణం తీర్చు కుంటామని. అంతకంటే తమరికి మేమేం చెయ్య గలం దొరా ! పేదోళ్ళం !" గలగల చెప్పుకుపోతున్నది నర్సమ్మ.

నర్సమ్మ మొగుడు లోపలకొచ్చి రెండుచేతులూ జోడించి, వంగి వంగి 'దండాలు బాబయ్యా !" అన్నాడు.

గోడన ఉన్న గడియారం పదకొండుకొట్టింది.

"ఇగ నువ్వు పో మావా ! నేను బట్టలు గుంజేసి వస్తా !" అని భర్తకు చెప్పి వంటగది వైపుకు నడిచింది నర్సమ్మ. పెరట్లోకి వెళ్తూ ఏదో అనుమానం వచ్చినదానిలా గుమ్మంలోనే ఆగిపోయింది.

"ఏటమ్మగోరూ ? ఇంతవరకూ వంటే మొదలెట్టలేదూ ? కడిగిన గిన్నెలు కడిగినట్టే ఉండి పోయినాయి ? డాకటర్ బాబుగారి వణ్ణానికి ఆలస్యం అయిపోలా ?" గుమ్మంలోనుంచే పెద్దగా అన్నది నర్సమ్మ.

"అవును నర్సమ్మా ! ఉండు వస్తున్నా ! నువ్వు కూడా సహాయం చెయ్యాలి ఈ పూట" డ్రాయింగ్‌రూం నుంచే బిగ్గరగా అన్నది సుజాత.

"అట్టాగే నమ్మగారూ ! బేగిరండి మరి !"

"ఇప్పుడు వంటేం చేస్తారూ ? ఈ పూట కూడా హోటల్ నుంచి క్యారియర్ తెప్పించుకుంటే పోతుందిగా ?" సలహాగా అన్నాడు శరత్‌బాబు.

"ఎందుకండీ ? అరగంటలో అయిపోతుంది. వారికి అసలు హోటల్ తిండి పడదు." అంటూ సుజాత హడావిడిగా వంట గదివైపు నడిచింది.

శరత్‌బాబు కలవరపడ్డాడు.

అంతలోనే తెప్పరించుకొని వెళ్తున్న సుజాతను చూస్తూ తనలో తనే నవ్వుకొన్నాడు శరత్.

వంట గదిలోకి అడుగు పెడ్తూనే ఆగిపోయింది సుజాత.

"నర్సమ్మా ! నా మనసేం బాగాలేదు. ఏదో ఒకటి నువ్వే చేసెయ్యి ఈ పూట వంట !"

"అట్టాగేనమ్మా ! మీరూ కన్నతల్లి కంటే ఎక్కువగానే బెంబేలెత్తిపోయారమ్మా. బగమంతుడు మేలు చేశాడు. సమయానికి ఆ డాకటర్‌బాబు ఆదుకున్నారు." నేలమీద కూర్చుని, కత్తిపీట కాలికింద పెట్టుకొని, కూరగాయలు తరుగుతున్న నర్సమ్మ ఆగి, తలెత్తి సుజాతకేసి చూసింది.

"ఇంతకీ పిల్లది ఎప్పుడు లేచిందీ, ఆ బాయిలో ఎట్టా పడ్డదీ, ఈ డాకటరుబాబు ఎప్పుడు చూశాడూ – అంతా మాయగా ఉందమ్మగారూ !" నర్సమ్మ మెదడు ఇప్పుడు పనిచెయ్యడం ప్రారంభించింది. గండం గడిచి తన బిడ్డ బ్రతికి బయట పడింతర్వాతే జరిగినదాన్ని గురించి ఆలోచించే మానసిక స్థితిలోకి వచ్చింది నర్సమ్మ.

సుజాత మౌనంగా నర్సమ్మకేసి చూస్తూ నిలబడింది.

"ఏమిటో నమ్మగారూ ? ఆ రోజు పిల్లి – ఈ రోజు నా పిల్ల... ఈ ఇంట్లో ఏదో మిత్తువ తిరుగుతోంది. భూతవైద్యుడిని పిలిపించండమ్మా ! లేకపోతే ఇల్లన్నా మార్చండి. ఆఁ ఇప్పుడు గుర్తొచ్చిం దమ్మగారూ ! ఈ ఇల్లు శానాళ్ల పాడుపెట్టారు. ఈ ఇంటిగలవాళ్ళ కోడలు ఆ తోట బాయిలోనే పడి పాణాలు తీసుకుందంట ! ఆయమ్మే దెయ్యమయి ఈ తోటలో తిరుగుతుండాది."

"నర్సమ్మా !" సుజాత గొంతు మూతిలో నుంచి అరిచినట్టు ఉన్నది.

"అవునమ్మగారూ ! తొందరగా ఇల్లు మారండమ్మగరూ !"

"అయ్యగార్ని రానియ్ ! మాట్లాడి అట్లాగే చేద్దాం."

సుజాత వంట గదిలోనుంచి బయటికి నడిచింది.

హాల్లోకి వస్తూ శరత్‌బాబు తన గదిలోకి వెళ్ళడం చూసి "డాక్టరుగారూ !" అని పిలిచింది.

శరత్‌బాబు గదిముందు ఆగి, ఆమెకేసి తిరిగి చూశాడు.

"వారింకా రాలేదు. ఎక్కడ తిరుగుతున్నాడో ఏమో ! అలా వెళ్ళి చూసొద్దాం. వస్తారా ?"

"ఉష్ ! పెద్దగ మాట్లాడకండి. వింటాడు." పెదవులకు చూపుడు వేలు అడ్డుపెట్టుకొని వారించాడు.

"ఎప్పుడూ ? ఎక్కడున్నారూ ?"

బెడ్‌రూంకేసి చెయ్యి చూపిస్తూ సైగచేశాడు శరత్‌బాబు.

బెడ్‌రూంలోకి పరుగుతీస్తున్న సుజాతను వెనకనుంచి వచ్చి పట్టుకున్నాడు శరత్. సుజాత గాభరాపడింది.

"సారీ !" అంటూ ఆమె చెయ్యి వదిలేశాడు.

"మీరు తొందరపడి ఏమీ చెయ్యొద్దు. ప్రసాదు కొద్ది క్షణాల క్రితమే వచ్చాడు. చాలా బాడ్ కండిషన్‌లో ఉన్నాడు. మానసికంగా, శారీరికంగా కూడా వాడి పరిస్థితి ఏమీ బాగాలేదు. ఇప్పుడు మీరు అతని కళ్ళబడితే ఏమౌతుందో చెప్పలేను. ఇంకా ఉద్రేకపడిపోతాడు. అప్పుడు వాడి మానసిక స్థితి ఇంకా దిగజారిపోతుంది."

శరత్‌బాబు గుక్క తిప్పకోకుండా చెప్పకుపోతున్నాడు.

సుజాత ఊపిరి బిగబట్టి వింటున్నది.

సుజాత మౌనంగా తల ఊపింది.

భర్త ఇంటికి తిరిగివచ్చాడని ఆమెలో కలిగిన ఆనందం నిముషాల్లోనే మరుగైపోయింది.

"ఇలా రండి !" అంటూ శరత్‌బాబు తన గదిలోకి దారితీశాడు.

ఆమె అతడ్ని అనుసరించింది.

"ఇవి త్వరగా స్టెరిలైజ్ చేసి తీసుకురండి." శరత్ సిరంజీ, సూదీ అందించాడు.

"ఇంజక్షన్ ఇస్తారా ?"

"ఆఁ ఇవ్వాలి. ప్రసాదుకు పూర్తిగా రెస్టు కావాలి. ఇరవై నాలుగు గంటలు పూర్తిగా వళ్ళు మరిచి నిద్రపోవాలి. అతడి మెదడుకి పూర్తి విశ్రాంతి కావాలి. రాత్రి జరిగినదంతా అతని మస్తిష్కంలో మరుగున పడిపోవాలి. అందుకే పెథిడిన్ ఇస్తున్నాను."

"రాత్రి తను చేసిందంతా ఇప్పుడు గుర్తు ఉందంటారా ?"

"అంతా గుర్తుండదు. లీలగా మనసులో మెదిలే అవకాశం లేకపోలేదు. అదీ మరో రూపంలో ఉండొచ్చు. ఆ సంఘర్షణే అతని మస్తిష్కంలో అంతర్గతంగా అలజడికి దారితీయొచ్చు. సబ్‌కాన్షస్‌స్టేట్ ఆఫ్ మైండులో జరిగినదాన్ని కాన్షస్‌స్టేట్‌లో గుర్తు చేసుకోవడానికి ప్రయత్నం జరగొచ్చు, అయితే అంత మాత్రంచేత సబ్‌కాన్షస్‌ను కాన్షస్‌నెస్ తెలుసుకోగలుగుతుందనుకోవడం పొరపాటు. వాటికి అసలు సంబంధం ఉండదని కానీ, అవి రెండూ విడివిడిగా ఉంటాయనుకోవడం కూడా పొరపాటే. అన్‌కాన్షస్‌నెస్, సబ్‌కాన్షస్‌నెస్, కాన్షస్‌నెస్, ఈ మూడు మానసిక అవస్థలూ

మ న సు క థ

ఒకదానికి ఒకటి సంబంధించినవే. ఒకే షెల్ఫులో ఉన్న మూడు అరలు."

శరత్‌బాబు హఠాత్తుగా ఆగిపోయాడు.

"సుజా ! సుజా !" పడక గదిలోనుంచి పెద్దగా అరవడం విన్పించింది.

"నన్ను పిలుస్తున్నాడండీ ! నేను వెళ్తాను." సుజాత గిర్రున వెనక్కు తిరిగింది.

శరత్ అడ్డంగా వచ్చి నిలబడ్డాడు.

"డాక్టర్ ! నేను వారిని చూడాలి ప్లీజ్ !" సుజాత ప్రాధేయపడింది.

జాలిగొలుపుతున్న ఆమె ముఖం చూస్తుంటే అతనికి బాధ కలిగింది.

"నీ భర్త మేలు కోరి చెప్తున్నాను. ఇహ మీ ఇష్టం !" శరత్‌బాబు అడ్డు తొలిగాడు.

"సుజా ! సుజాతా !" గదిలోనుంచి ప్రసాదు గొంతు విన్పిస్తోంది.

"ఊఁ త్వరగా తెచ్చుకోండి. ఈపాటికే ప్రసాదుకు పెథిడిన్ ఇచ్చి ఉండాల్సింది. ఇంకా ఆలస్యమైతే..." డాక్టర్ కంఠం కటువుగా పలికింది.

"మీకు పుణ్యం ఉంటుంది. నన్ను బలవంత పెట్టకండి. ఆయన అలా పడి ఉన్నారు. నా కడుపు తరుక్కుపోతున్నది. నా బాధ –" సుజాత ముఖానికి చేతులు అడ్డం పెట్టుకొని వెక్కి వెక్కి ఏడవ సాగింది.

శరత్‌బాబు ఆమె రెండు చేతులూ పట్టుకొన్నాడు.

"ఛా ! ఛా ! ఏమిటది ? నువ్వేడిస్తే ప్రసాదుకు బాగవుతుందా ? అతడి పరిస్థితి ఇంకా అధ్వాన్న మౌతుంది. ధైర్యంగా నిలబడి, ప్రసాదు మళ్ళీ మానసిక ఆరోగ్యాన్ని తిరిగి పొందేలా చెయ్యడానికి కృషి చేయాలి. అందుకు ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కోవాలి. అనుకొన్నది సాధించాలి." అనునయంగా చెబుతూ ఆమెను టేబులు ముందున్న కుర్చీలో కూర్చోబెట్టాడు.

తన భుజాలమీద అతడి చేతుల స్పర్శకు ఆమె గాభరాపడింది.

అతని చేతుల్ని తోసేస్తూ తీక్షణంగా అతని ముఖంలోకి చూసింది.

అతని మనసు చివుక్కుమన్నది.

"ఇదే నా చెల్లెలో లేక అక్కో అయితే నా చేతుల్ని ఇలా తోసేస్తుందా ? ఆమె బాధలో నన్ను పాలు పంచుకోనివ్వదా ? నా చెల్లెలు వస్తుండి, ఆమె కెదురుగా కూర్చుని నన్ను అన్నం తినమంటే తినగలవా ? చెప్పండి !" అతడి కంఠం రుద్ధమైంది.

కళ్ళు చెమ్మగిల్లాయి.

ఆమె లేచి నిలబడింది.

"అన్నయ్యా !" అని ఆమె అనలేదు.

"చెల్లీ !" అని అతడూ సంబోధించలేదు.

కాని ఆమె కళ్ళు అతన్ని ఆపాదమస్తకం కొలిచాయి.

ఆమె మనోనేత్రంతో అతని అంతరంగాన్ని చూడగలిగింది.

మరుక్షణంలో ఆమె అతడి కడుపులో తల దాచుకొన్నది. అతను ఆమె చెక్కిళ్ళమీది కన్నీటి చుక్కలు తుడిచాడు.

ఆమెకు నెత్తిమీదనుంచి బండరాళ్ళ బరువు దించినట్టుగా ఉంది.

మనసు తేలిగ్గా ఉంది.

సుజాత భర్త ఉన్న గదివైపు ఒకసారీ, శరత్ కేసి ఒకసారీ చూసి కదిలింది.

సిరంజీ, నీడిల్, పట్టుకొని వంట గదికేసి నడిచింది.

శరత్‌బాబు నిట్టూర్చాడు.

అర్ధగంట తర్వాత —

"ప్రసాదు హాయిగా నిద్రపోతున్నాడు. కావాలంటే – మీరెళ్ళి చూసిరావొచ్చు !" డైనింగ్ హాల్లో – ఉన్న సుజాతతో అన్నాడు శరత్.


సుజాత కదిలింది.


"ఒక్క మాట ! అతన్ని నిద్రలేపే ప్రయత్నం మాత్రం చెయ్యొద్దు." హెచ్చరికగా అన్నాడు శరత్.

"ఆ మాత్రం నాకు తెలియదంటారా ?" అన్నట్టు శరత్‌కేసి చూసి, చిన్నగా అడుగులో అడుగు వేసుకుంటూ భర్త పడుకొని ఉన్న గదిలోకి వెళ్ళింది సుజాత.

(ఇంకా వుంది)










సంపూర్ణ పోషకాహారంలో వుండవలసినవన్నీ కలిసివున్న రుచికరమైన పదార్థం

సిరిలాక్®

ఇన్‌స్టెంట్ వీట్ మిల్క్ సీరియల్

దీనిని తయారు చేయడం చాలా సులభం.
—దీనితో ముందుగా మరగబెట్టిన గోరువెచ్చని నీరు చేర్చండి.



ముందుగా మరగబెట్టిన నీటితో సెరిలాక్ చేర్చండి



బాగా కలపండి



వెంటనే యిచ్చేందుకు తయారు

ఇవ్వగలిగినంత కాలం మీ పాపకి చనుపాలు యివ్వండి—మీరు యివ్వగలిగిన మంచి ఆహారం అదే. 4 నెలల ప్రాయం వచ్చేసరికి పాపకి ఎక్కువగా పోషక పదార్థాలు కావాలి. ఘన పదార్థాలు తీసుకోడానికి పాప సిద్ధంగా వుంటుంది. సిరిలాక్ యివ్వడం వలన, పాలు యివ్వడం మానకుండా పాప ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టడం గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి.

మీ పాపకి సరిఅయిన పాళ్లలో పోషక పదార్థాలు అందించడానికి సిరిలాక్‌లో గోధుమ పిండి, పూర్తి మీగడ పాలు మరియు చక్కెర ఉన్నాయి. పిండి పదార్థాలు మరియు క్రొవ్వు పదార్థాలు శక్తి నివ్వడానికి, మాంసకృత్తులు పెరుగుదలకి, విటమిన్లు మరియు ఖనిజాల లోపాల నుండి రక్షణ కలిగించడానికి దీనిలో ఉన్నాయి. సిరిలాక్—మీ పాప బాగుగా, ఆరోగ్యంగా పెరగడానికి.

సిరిలాక్–పాలు వుండనే వున్నాయి

SAA/FSL/C/2258 TEL NESTLÉ

సంఘం గెలిచింది మనిషి ఓడిపోయాడు

బుద్ధరాజు సన్యాసిరాజు

'పోస్ట్'

సగటు తెలుగు సినిమాలో వినిపించే అతి సాదా డైలాగు విని వెళ్ళి తలుపు తెరిచాను.

పావుకేజీ బరువున్న కవరు వుంది.

'పత్రికకి పంపిన కధగాని తిరిగొచ్చేసిందేవిటి చెప్మా!' అని గాబరాపడ్డాను. కాదు.

దానిమీద ఎడ్రసు నా చేతి వ్రాతకాదు. 'హమ్మయ్య.'

ఫ్రం ఎడ్రసు చూసాను.

'సాంబ – అంబటి సత్రం – విజయనగరం.'

'ఈ దౌర్భాగ్యుడికి ఇప్పటికి గుర్తుకొచ్చానన్న మాట.'

నేను మద్రాసొచ్చేసి రెండేళ్ళయింది. కాని వాడిదగ్గరి నుంచి ఇదే మొదటి ఉత్తరం.

'ఆ మాటకొస్తే నువ్వు పరమ వీర దౌర్భాగ్యుడివి. నువ్వీ రెండేళ్ళలోనూ ఒక్క ఉత్తరం కూడా రాయలేదుగా' అంది మనస్సు.

నిజంవే.

కవరు చించి ఉత్తరం తీసాను.

"సన్నీ!

నీకు నేను ఉత్తరం రాయవలసి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు ... మనం 'టాంక్ బండ్' మీద కూర్చుని ప్రతి సాయంకాలం ఏవో కబుర్లాడు కునేవాళ్ళం. ఒకరోజు ... అదే, నీకు మద్రాసు ట్రాన్స్‌ఫర్ అయేముందు...చాలా గట్టిగా వాదించు కున్నాం. బహుశా నీకు గుర్తుండే వుంటుంది ... ఏంవిటీ? ఏ విషయంమీదా? వెధవా! అంత మతి మరుపేంవిటీ?! ... పోనీ... ఇదిగో చిన్న 'క్లూ'... 'ఫ్రీ సెక్స్'..."

ఆఁ...ఆఁ... కరెక్ట్...కరెక్ట్... గుర్తొచ్చింది.

కళ్ళు మూసుకుని నా బుర్రలో నేనే సినిమా చూస్తున్నాను.

సార్... సార్... మేడమ్... ఓ పాఠక మహాశయులూ... విత్ యువర్ కైండ్ పర్మిషన్... అంతా మీకు చెప్పేస్తానండీ... ప్లీస్.

ఆ వెధవా, నేనూ (ఆ వెధవంటే ఆ సాంబగాడు— దగ్గిర లేడుగా ఇప్పుడు భయపడ్డానికీ) ప్రాణ స్నేహితులం. వరసకు అన్నదమ్ములంకూడా. మా యిద్దరిమధ్యా ఏ అరమరికలూ వుండేవికావు. వాడితో మాట్లాడందే రోజు పూర్తయ్యేదికాదు నాకు. కారణం ఏమిటంటే వాడి ఆఫీసుకు వెళ్ళి కలవాలంటే విజయనగరానికున్న అతి మంచి రోడ్డు... అదే, టాంక్‌బండ్ రోడ్డుమీదుగా ఓ మైలున్నర దూరం నడిచివెళ్ళాలి. వాడి ఆఫీసు పని అయిన తరువాత ఇద్దరం వచ్చి, టాంక్‌బండ్‌మీద కూర్చుని ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తూ, రోడ్డుమీద పోయే వాహనాలను, జనాన్ని పరికిస్తూ పిచ్చాపాటీ మాట్లాడు కోవటం అలవాటు.

ఆ రోజూ అలాగే జరిగింది.

రోడ్డు ప్రక్కగా ఉన్న మెట్లమీదినుంచి గట్టు ఎక్కి, రోజూ కూర్చున్న స్థలంలో చతికిలబడ్డాం.

గట్టు మొత్తం చక్కని పూలమొక్కలు పెంచారు.

గట్టంతా పార్కులాగ తయారుచేసారు.

గట్టు దిగువ వెడల్పైన రోడ్డు.

రోడ్డు నానుకొని సుమారు మూడు నాలుగు మైళ్ళ దూరం పచ్చనిపొలాలు.

వాటికి 'నీటి ఎద్దడి' అంటే ఏమిటో తెలీదు— శ్రీమంతులకి ఆకలేమిటో తెలియనట్టు.

సమయం ఆరు కావస్తోంది.

తప్పచేసి దొరికిపోయినవాడిలా సూర్యుడి మొహం వెల వెలబోతోంది.

పగలంతా నీటిమొక్కల మొగ్గలను మేసిన పశులు బరువుగా రెక్కలువిదిల్చి గుంపులు గుంపులుగా పశ్చిమానికేసి ఎగిరాయి.

విహంగాలు తనని పట్టుకుంటాయేమో అని భయపడి, సూర్యుడు అతివేగంగా కొండల్లో దాక్కున్నాడు.

సూర్యుడి పలాయనం కళ్ళారా చూసిన శీతల పవనాలు తమ సామ్రాజ్యాన్ని నెలకొల్పాయి.

నిరంకుశ పాలన అంతరించి 'సర్వస్వామ్యం' ఏర్పడినంతగా సంతసిల్లి, ప్రతిపైరూ, చెట్టూ చేమా, ఊగి తూగి, ప్రక్కవాటితో స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నాయి.

ఇద్దరం మైకంగా ప్రకృతి అందాన్ని, సౌరభాల సుఖాల్ని అనుభవిస్తున్నాం.

పురపాలక సంఘంవాళ్ళు ఏర్పాటుచేసిన దీపాలు వెలిగాయి.

"ఈ దౌర్భాగ్యులకి ఎక్కడ దీపాలు వెయ్యాలో, ఎక్కడ వెయ్యగూడదో కూడా తెలీదు" గొణుగుతున్నాడు సాంబ.

"ఏంవిట్రా గొణుగుతున్నావ్?"

"గొణుగుడుకాదు నాన్నా. మన మునిసిపాల్టీ వాళ్ళ తెలివితేటల్ని ప్రశంసిస్తున్నాను... గత కొద్దిసేపూ ఉన్న అహ్లాదం, తన్మయత్వం ఇప్పుడు వుందా? ఇంత ప్రశాంతమైన వాతావరణంలో దీపాలు కావాలని ఎవడేడ్చాడు?"

"నువ్వు ఏడ్చినా, ఏడవకపోయినా పబ్లిక్ ప్లేసెస్‌లో వాళ్ళు దీపాలేర్పాటు చెయ్యాలి. అది వాళ్ళ విధి. ఇక్కడ ఆ లైట్లే లేకపోతే పోలీసోళ్ళకి కనీసం నాలుగైదు 'న్యూసెన్స్' కేసులు దొరుకుతాయి ప్రతిరోజూ" అన్నాను.

వాడి మొహం క్రోధంగా తయారయింది. అదే కావాలి నాకు. అప్పుడుగాని చర్చా కార్యక్రమం రూపొందదు.

"నీ ఉద్దేశంలో 'అది' న్యూసెన్స్ అన్నమాట" అన్నాడు నావేపు ఏవగింపుగా చూసి

"ముమ్మాటికీ. చట్టబద్ధం కాని పనేదైనా న్యూసెన్సే." వాడిని ఇంకా ఇరిటేట్ చెయ్యాలని అన్నాను.

వాడు ఉగ్రుడైపోయాడు.

"చట్టమూ చట్టుబండానూ — చచ్చువెధవా. చంద్రమండలానికి రోజుకో రాకెట్టు వెళ్ళే రోజుల్లో కూడా ఛాందస భావాలొదల్లేదు. ఏది చట్టం కాదు? లంచాలు పుచ్చుకోకూడదని చట్టం వుంది. కట్నాలు పుచ్చుకోకూడదని చట్టం వుంది. ఈ రెండు చట్టాల్నీ ఎంతమంది ఆచరణలో పెడుతున్నారు? ఎంతమందిని ప్రభుత్వం శిక్షిస్తోంది? ప్రకృతిసిద్ధమైన కోరికలు తీర్చుకోవడానికి ఒక ఆడా, మగా వారికి నచ్చిన పని చేసుకోవడం తప్పా? ప్రతివాడూ తన కిష్టమైన పని చేసుకోవచ్చు, అయితే ఆ పని ఎదుటివారికి అభ్యంతరకరం కాకూడదు. అంతేగదా? ప్రస్తుతం మనం న్యూసెన్సు కేసుల విషయం మాట్లాడుతున్నాం. ఉదాహరణకి ఒక జంట కలిసి వాళ్ళ వాంఛల్ని తీర్చుకుంటున్నారనుకుందాం. ఆ యిద్దరిలో ఏ ఒక్కరూ ఇంకొకరికి (ఎదటివారికి) అభ్యంతరకరమయ్యే పని చెయ్యటంలేదు కదా. పైగా ఇద్దరిలో ఒకరికి నచ్చేపని ఇంకొకరు చేస్తున్నారు. కనుక ఏ విధంగానూ వాళ్ళు దోషులు కారు. అలాగే ఇక్కడ నాలుగైదు జంటలు అలాంటి కార్యక్రమాల్లో ఉన్నారనుకుందాం. అందులో ఏ జంటా ఇంకో జంటకు అభ్యంతరకరం కాదుకదా! ఇంకో విషయం— ఏ జంటయినా ఇలాంటి పనికి ఉపక్రమించిందంటే సహజంగా చుట్టుప్రక్కల ఎవరూ లేరనేగా అర్థం. అలాంటప్పుడు వాళ్ళు చేసేపని అభ్యంతరకరం ఎలా అవుతుంది? నేరం ఎలా అవుతుంది? అంటే, మనం ఆలోచిస్తే ఈ ప్రక్రియ కేవలం పోలీసులకే అభ్యంతరమన్నమాట. కదా? అంటే, చట్టాన్ని కేవలం పోలీసులే తయారుచేసుకుని వాడుతున్నారన్న మాట. మరి అలాంటప్పుడు నీకు పౌరసత్వం ఎందుకు? ఓటు ఎందుకు? అన్నీ చట్టం ప్రకారమే జరగాలంటే నీకు స్వేచ్ఛ ఎక్కడుంది? స్వేచ్ఛ లేకుండా స్వతంత్ర్య భారతదేశంలో ఉంటున్నామని అనుకోవడం ఆత్మవంచన కాదా? ... ఛి ... ఛీ...

నీలాంటి చదువుకున్న మూర్ఖులున్నంత వరకూ దేశ పురోగతికి పనికొచ్చే ఓ పావు సంస్కరణ కూడా జరగదు.''

''ఇంతకీ నువ్వు చెప్పబోయేదేమిటి ?''

''ఏముందీ. ప్రకృతి సిద్ధమైన పనులు చేసుకోవడానికి సర్వ స్వతంత్ర్య, ప్రజాస్వామ్య దేశంలో ఎటువంటి అడ్డంకులూ ఉండకూడదు.''

''అంటే ఆడా, మగా ఎవరికి నచ్చినట్లు వాళ్ళు తిరగొచ్చంటావ్. వాళ్ళమీద చట్టరూపేణా గాని, సంఘంలోగాని ఎటువంటి అడ్డంకులూ ఉండకూడదంటావ్. అంటే 'ఫ్రీ సెక్స్' ఉన్న సొసైటీ కావాలంటావ్. అవునా ?''

''అవును. దానివల్ల నష్టమేమిటి ?''

''బోలెడున్నాయి సోదరా. ఫ్రీసెక్స్ ఉన్న సొసైటీలో వివాహాలకుగాని, ఆ కట్టుబాట్లకుగాని పెద్దగా ప్రాముఖ్యం వుండదు. ఆడా, మగా కోరిక కలిగినప్పుడు కలుసుకుంటారు. ఇష్టం లేనప్పుడు విడిపోతారు. ఆత్మీయతలు, బంధుత్వాలు మృగ్యం. పుట్టిన పిల్లలకు జ్ఞానం తెలిసేసరికి తల్లీ, తండ్రీ కలిసే ఉంటారని నమ్మకమేమిటి ? వాళ్ళ సంరక్షణ బాధ్యతాయుతంగా చూసి, బాగుచేసే వాళ్ళెవరు ? అది ఒక విషయం. పోతే, ఆత్మీయతలు మృగ్యమైన సమాజంలో ముసలి తల్లిదండ్రుల్ని పోషించేదెవరు ? ఇదంతా దేశవినాశనానికి, సంఘ దుర్బలతకు కారణం కాదా ?''

''ఏడిసినట్టుంది నీ సమర్థింపు. ప్రతివాడూ ఆలోచించే రీతిలో నువ్వెందుకాలోచించాలి? అభివృద్ధి చెందిన దేశాలన్నిట్లో సుమారుగా 'ఫ్రీ (సెక్స్) సొసైటీ' అమల్లో ఉంది. దానివల్ల ఆ దేశాలన్నీ అడుక్కుతింటున్నాయా ? సాంఘిక వ్యవస్థ అడుగంటిపోయిందా ?... ఏదయినా మనిషి ఆలోచనని బట్టి దేశ పురోగతి వుంటుంది. ఇక్కడ మనకు నచ్చిన అమ్మాయిని కనీసం చూడలేంగదా. ఒకవేళ ఏ ఒక్కడో తెగించి మాట్లాడ్డానికి ప్రయత్నించినా, ఆ అమ్మడు ఓ పేద్ద పతివ్రత పోజు పెట్టి 'నీకు అక్కలు లేరా, చెల్లెళ్ళు లేరా' అంటుంది. ఏం ? అక్కలూ,చెల్లెళ్ళూ లేనివాడే దాంతో మాట్లాడాలా? మాట్లాడితే ఆవిడ పాతివ్రత్యం దెబ్బతింటుందా ? ఈ లోపల ఈ వ్యవహారం చూస్తున్న చుట్టు ప్రక్కల జనం వాడికి చేతిపూజో, కాలిపూజో చేస్తారు. ఏమాత్రం పౌరుషం వున్నవాడయినా, వాడిలో విధిగా ప్రతీకారవాంఛ మొలుస్తుంది. అవునుమరి, వాడు శిక్షింపబడేటంత నేరం చెయ్యలేదే! అక్కడినుంచి మొదలవుతాయి 'కిడ్నాప్'లు, 'రేప్'లు. ఇది మాత్రం దేశానికీ, సంఘానికీ ఆరోగ్యకరమా ? చెప్పు.''

''కేరీ ఆన్''

''...అందుకే మనిషికి కూడు, గుడ్డ, గూడు, ఎంత అవసరమో, మానసిక, శారీరక ఆరోగ్యానికి, వాడు భావనచేసే పరిధిలో దొరకగలిగే సెక్సు కూడా అంత అవసరం. సొసైటీలో ఫ్రీ సెక్స్ ఉన్నప్పుడే అది సగటు మానవుడికి లభిస్తుంది. అలాంటప్పుడు మనిషి ప్రస్తుత వ్యవస్థ ప్రకారం సంసార బాదర బందీల వల్ల అనుభవిస్తున్న 'టెన్షన్' అనుభవించడు. తను చేస్తున్న పనిలో నూరు శాతం లీనమౌతాడు. ఉత్పత్తి పెరుగుతుంది, దేశం సుభిక్షమవుతుంది.''

''బాగానే చెప్పావు ... కానీ, నేను చెప్పిన అభ్యంతరాలన్నిటికీ నువ్వు సమాధానం చెప్పలేదు.''

''చెప్తున్నాను ... ఇద్దరూ హాయిగా ఉండగలిగి నంతకాలం కలసివుంటారు, లేకపోతే విడాకులు తీసుకుంటారు. పిల్లల బాధ్యత ప్రభుత్వం వహిస్తుంది. అందరి బాధ్యతా ప్రభుత్వానిదే కాబట్టి వారి వారి అభిరుచుల్నిబట్టి, చాకచక్యం, నైపుణ్యాలనుబట్టి వాళ్ళకు కావల్సిన చదువు చెప్పిస్తుంది. అందుచేత ఇప్పటిలాగా డబ్బున్నవాళ్ళే డాక్టర్లు, ఇంజనీర్లు, ఐ. ఏ. యస్.లు అయ్యే

రాత్రేవన్నా కలగన్నావా ? ప్రస్తుత పరిస్థితులు చూస్తున్నాక కల మాత్రం ఎలా వొచ్చిందీ అని మై డియర్ బ్రదర్, నీ ఉద్దేశాలు చక్కగా ఉన్నాయి. అయితే అవి ఇంకో దశాబ్దం పోయినా భారతదేశంలో నెలకొనే పరిస్థితి రాదు. ఎందుకంటే, ప్రజా నాయకుడిగా ఎన్నికైన ప్రతివాడూ అది తన నుదుట రాసిపెట్టి ఉందనుకుంటాడు తప్ప, ప్రజలు తనని ఎన్నుకున్నారనీ, ఆ ప్రజల బాగోగులు చూడటం తన బాధ్యత అనీ ఒక్కడైనా త్రికరణ శుద్ధిగా... చెయ్యకపోతే పోయె, అనుకుంటున్నాడా ?



అవకాశం తగ్గి, కేవలం అభిరుచి, నైపుణ్యం ఉన్నవాడు మాత్రమే కాగలుగుతాడు. అది దేశానికి మరింత మంచిదికదా. కొన్నాళ్ళ తర్వాత వాళ్ళే దేశ భవిష్యత్తును సక్రమంగా తీర్చిదిద్దుతారు. ఇకపోతే, ముసలివాళ్ళ సంగతి. వాళ్ళని కూడా ప్రభుత్వం ఒక నిర్ణీత వయస్సు వరకు ప్రత్యేకమయిన పనులకు నియోగించి, వాళ్ళ పోషణ భారాన్ని స్వీకరించుతుంది. పిల్లలకు, ముసలివాళ్ళకు తగిన వైద్య సదుపాయాలు కల్పిస్తుంది.''

''అహా. చాలా చక్కగా చెప్తున్నావు.

పోనీ ఓటు వేసేవాడయినా మంచివాడికి ఓటు వేస్తున్నాడా ? దేశంలో ఓటేసే జనాభాలో అరవై శాతం నిరక్షరాస్యులు, ఓ యిరవై శాతం చదువుకున్న మూర్ఖులు... కోపగించుకోకు, నాలాగా అన్నమాట. ఇక సవ్యంగా దేశం, ప్రజలు అని ఆలోచించేవాళ్ళు ఓ అయిదు శాతం అనుకో, మిగతా పదిహేను శాతం 'దేహం మిధ్య, దేశం మిధ్య' అని ముక్కు మూసుక్కూచునేవాళ్ళు. పైన చెప్పిన అరవై + ఇరవై శాతం ప్రజల వరం పట్టి, వాళ్ళ మహో

దౌర్బల్యాన్ని డయాగ్నోస్ చేయగల 'థీరీ' మన నాయకులకి తెల్సు. ప్రాక్టికల్‌గా ప్రూవ్ అయింది కూడా. ఎలక్షన్ల టైములో మంచి మందు వాడతారు... బస్, పరిస్థితి మామూలే. అందుకే ఏ గడ్డికరిచో ఓసారి ఎన్నికైనోడు జీవితం మొచి రిటైరవ్వాలి తప్ప, పదవినుంచి రిటైర్ కాదు. ఆ ధీమా వాళ్లకుంది. ఉండొచ్చు... ఉంటుంది. కాబట్టి వెర్రి తండ్రీ, మన నాయకులు ప్రజలకు పనికొచ్చే పనులేమీ చెయ్యరు. ఒకవేళ ఎవడైనా చెయ్యాలనుకుంటే వాడికి అధికార పక్షంలో, నూకలు చెల్లుతాయి..."

"నీ ఆలోచన పంథా వీసమెత్తు కూడా దాటకుండా చెప్తున్నావు. నీ స్వభావమే అంత. ఏదీ జరగదని కూర్చోవడం నీ లక్షణం. నీలాంటి పెసిమిస్టులవల్ల దేశానికి ఏమాత్రం ఉపయోగం లేదు."

"అంటే, అది జరగాలి, ఇది జరగాలి అని గాలి కబుర్లు చెప్తే సరిపోతుందా ?"

"గాలి కబుర్లెందుకు చెప్పాలి? ఏదైనా మనం చెప్తే చెయ్యగలగాలి. ఇప్పటి విషయమే తీసుకుందాం. నేను ఫ్రీ సెక్స్‌ను ఒప్పుకునే సొసైటీ కావాలంటున్నాను. గనక, నేను ఆ సిద్ధాంతాల్ని నమ్మి ముందుకెళ్తాను ... నా వ్యవహారాలన్నీ నీకు తెలుసు గదా. రమ నాతో కొన్నాళ్లు తిరిగింది, పెళ్లిచేసుకోమంది. నా భావాలు చెప్పాను. నచ్చలేదు. వేరే ఎవణ్నో పెళ్లిచేసుకుని హాయిగావుంది. ఇప్పుడు నేనూ, విజయా తిరుగుతున్నాం. ముందు ముందు చికాకులు లేకుండా అన్ని విషయాలూ చెప్పాను. ఒప్పుకుంది. పొత్తు కుదిరినన్నాళ్లు కలిసి ఉంటాం. ఎవరికిష్టంలేకపోయినా వాళ్లదారి వాళ్లం చూసుకుంటాం."

"ఒంట్లో ఉడుకు రక్తం ఉన్నంతకాలం చాలా మంది చెప్పేమాటలే ఇవి. అసలు నువ్వు నీ ఉనికిని మర్చిపోతున్నావ్. నీ ఇష్టం వచ్చినట్లు గెంతడానికి మన చట్టం, సంఘం అంగీకరించవు. అంతవరకెందుకు, ఇంట్లో పెద్దవాళ్లే ఒప్పుకోరు."

"నోరు ముయ్యిరా పిరికి సన్నాసీ. దేనికైనా ధైర్యం, ఆత్మవిశ్వాసం కావాలి. నీకా రెండూలేవు... నీతో అసలు ఈ విషయాలు మాట్లాడటమే శుద్ధ వేస్టు ... ఛి ... ఛీ."

సంఘం గెలిచింది...

"నిన్ను చూస్తే నాకు జాలేస్తోంది. ఏదో ఒకరోజు నువ్వు జీవితంలో ఓడిపోతావ్. ఆ రోజు నిన్ను చూసి నువ్వే సిగ్గుపడతావ్."

సినిమా విలన్‌లా నవ్వాడు నా మాటలకి.

"పంచదార కేజీ పావలాకే దొరికేరోజు రావచ్చుగాక, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో 'హరిత విప్లవం' వల్ల రెండు జిల్లాలూ 'అన్నపూర్ణ'లగుగాక, 'కుటుంబానికో ఉద్యోగం' పథకం ప్రభుత్వం మాటికి మూరుపాళ్లూ అమలు జరిపేసిన రోజు వచ్చినా వచ్చుగాక... కానీ మై డియర్ ఫూల్, ఈ సాంబ సిగ్గుపడే రోజు రాదు, రాబోదు... హహహ ..."

అదండీ ఆ రోజు జరిగిన విషయం.

మరి ఉత్తరం పూర్తిచెయ్యనా ?


"కన్ను"

తీక్షణ వీక్షణా బాణాలను
అతి జాగ్రత్తగా దాచుకొన్న
అందమైన అంబుల పొది... అది —
గాఢమైన ప్రేయసీ ప్రియుల్లాంటి
రెండు రెప్పల్ని అప్పుడప్పుడూ కలిపి
కౌగిలింతల్ని ప్రసాదించే గది... అది —
బాష్పకణాల బాణీలను కూర్చి
విషాద గీతికలను తరచుగా
వినిపింపచేసే విపంచిక... అది —
రాత్రి సుషుప్తి శీతలాన్ని
వదలగొట్టుకొంటూ... వెచ్చగా
రసమయ స్మృత్యాగ్ని కణాలను
రగిలించే వాసంతిక... అది—!

—వీరవల్లి వీణావాణి

"... ఆ రోజు అలా ఛాలెంజ్ చేసిన వాణ్నేనా నేను ? అని అనుకుని, నువ్వన్నట్టుగా నన్ను చూసి నేను సిగ్గుపడుతున్నాను. సన్నీ !... జీవితం మనం అనుకున్నంత జాలాయిగా గడవదని అర్థం చేసుకుంటున్నాను. ఇప్పుడు జీవితంతోను, పరిస్థితులతోను రాజీపడిపోయానని ఒప్పుకుంటున్నాను. అసలేం జరిగిందో రాయనేలేదు నేనింతవరకూ.

విజయా, నేనూ కలిసి తిరిగేవాళ్లం. వాళ్లింట్లో వాళ్లెప్పుడూ మాకు అడ్డు చెప్పలేదు. విజయవాళ్ల అన్నయ్య నాతో సరదగా ఉండేవాడు. నా భావాలన్నీ నా చెల్లికి కూడా నేర్పాను. అమ్మా, నాన్నా ఒక ప్రక్క మందలిస్తున్నా, వాళ్లని కేర్ చెయ్యలేదు. చెల్లికి విజయవాళ్లన్నయ్యతో పరిచయం పెరిగింది. కొన్నాళ్లు గడిచాయి. చెల్లి కాలు జారిందని చుట్టుప్రక్కలవాళ్లు అన్నారట — ఓ రోజు నాన్న నామీద విరుచుకుపడ్డారు — నా ప్రభావంవల్లనే అది చెడుతిరుగుళ్లు తిరుగుతోందని. నాలుగు రోజుల తర్వాత ఓ రోజు నాన్న, చెల్లిని గొడ్డును బాదినట్టు బాదుతున్నారు. చుట్టుప్రక్కల ఉన్న ఆడ జనం మూగారు. వాళ్లని చూసి మరీ రెచ్చిపోయారు నాన్న. అమ్మ ఏడుస్తోంది. నేను అడ్డుకోబోయాను నాన్నని. నన్ను చాలా మాటలన్నారు. విషయం బోధపడింది నాకు. 'పెళ్లి కాకపోతే తల్లి కాకూడదా ?' అన్నాను, నా ఆధునిక భావాల ప్రేరేపణమీద, ఉద్రేకంగా. అంతా నన్ను పురుగుని చూసినట్టు చూసి, చావడి మెట్లమీద ఉమ్మి, వెళ్లిపోయారు. ఆ రాత్రి చెల్లి ఆత్మహత్య చేసుకోబోయింది అమ్మ కేకలేసి నానా గందరగోళం చేసింది. దాని పెళ్లి చెయ్యకపోతే ఏ నుయ్యో, గొయ్యో చూసుకుంటానంది ... నాన్న ఎవ్వరితోనూ మాట్లాడటంలేదు. అమ్మ మంచం పట్టింది ... విధిలేక విజయద్వారా వాళ్లన్నయ్యతో పెళ్లి విషయం కదిపాను. నేను విజయను చేసుకుంటే, తను చెల్లిని చేసుకుంటానన్నాడు ... నా భావాలు చెప్పాను...గంగలో దూకమన్నాడు నన్నూ, మా కుటుంబాన్నీ. 'నీకుండే భావాలు నాకు మాత్రం లేవని ఎందుకనుకున్నా'వన్నాడు. నాకు అతను చెప్పింది నిజమే అనిపించింది. నా సంకుచితం నాకు



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

బి. ఎ. — కటక్

నాకు మూడు సంవత్సరములనుండి తరచు నీళ్ళ విరోచనాలు అవుతున్నాయి. రక్తం గూడా పడుతుంది. చాలామంది డాక్టర్లకు చూపించాను. ఎన్నో మందులు వాడాను. ఎక్స్‌రే తీసి ఏమీలేదని అన్నారు. ఆఖరికి 'కొలైటిస్' అని చెప్పారు. మందులు వాడగానే తగ్గుతుంది. మరలా 10 రోజులకి ఆరంభం అవుతోంది. దీనికి నివారణ తెల్పండి ?

★ అల్సరేటివ్ కొలైటిస్ అనే లక్షణం ఎందువల్ల ఏర్పడుతుందో ఇంతవరకూ నిర్ధారణగా కనుగొనబడలేదు. కారణం కనుగొనబడకపోవటం వల్ల నివారణ కూడా నిర్ధారణగా చేయటం కష్టమే! కాని కాల్రక్రమేణా చాలామందికి ఈ రోగ లక్షణాలు సమసిపోతాయి. నరాల ప్రేరేపణని తగ్గించటానికి మందులు వాడటం, కడుపు గోడలలో ఏర్పడే "అల్సర్" మానటానికి మందులు వాడటం మాత్రమే ప్రస్తుత చికిత్సా విధానం.

కె. కె. — అనకాపల్లి

నా వయస్సు 21 సంవత్సరములు. నేను పుట్టిన దగ్గరనుండి నా ముక్కు కొంచము పెద్దదిగా వున్నది. దానిని చిన్నగా ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నయము చేయవచ్చునా ?

★ తప్పకుండా నయంచేసే అవకాశం ఉన్నది. కాని సరిగా కుదరకపోయినప్పుడు ఇదివరకు ఉన్నదే బాగుండేది అనిపిస్తుంది.

కె. టి. పి. — నిమ్మగడ్డ

నాకు ఒక్కొక్క సమయములో రెండు చెవులూ వినిపించటంలేదు. చెవిలో మాని వేసినపుడు పోటు లాగ వచ్చును. తరువాత దురద పుట్టును. దేనితో నైనా త్రిప్పినపుడు చెవిలోపల ఏదో అడ్డు పడ్డట్లుగా వుంటుంది. ఆవులించినపుడు లోపల 'డబ్ డబ్' అనే శబ్దము వినబడుతుంది. తరువాత చెవిలో చీము కారుతుంది.

★ ఈ లక్షణాలు మిడిల్ ఇయర్ ఇన్‌ఫెక్షన్‌ని (ఆటైటిస్ మీడియా) సూచిస్తుంది.

చెవులమంచి కారే చీమును తీసి లేబరేటరీలో పరీక్షింపచేసి, అందులో ఉన్న క్రిములు ఏ యాంటీబయాటిక్‌కి లొంగుతాయో తెలుసుకొని ఆ మందుని చెవులలోకి వేయటం, మాత్రల రూపంలో లోనికి తీసుకోవటంవల్ల ఈ లక్షణం నయమవుతుంది.

వి. పి. — కొత్తగూడెం

నా భర్త సింగరేణి కంపెనీలో 'బి. ఎఫ్' ఉద్యోగమునకు సెలక్షను అయి మెడికల్ ఫిట్‌కి వెళ్ళినారు. మెడికల్ ఫిట్‌లో నా భర్తకు దూరము చూపు ఎడమకన్ను 6/6, కుడికన్ను 6/18.3 వున్నదని మెడికల్‌లో అన్‌ఫిట్ అని చెప్పినారు. కనుక ఈ కుడికన్ను తిరిగి చూపుసరిగా వచ్చే అవకాశము వున్నదా ? మీ సలహా కోరుచున్నాను

★ ఈ దృష్టి లోపానికి నేత్రవైద్యులచేత పరీక్షింపచేసి కళ్ళజోడు వాడవలసి ఉంటుంది.

కె. వి. ఎమ్. — మల్కనగిరి

మా ఆవిడ వయస్సు 32 సం॥లు. ఈవిడకు వుండి, వుండి వొళ్ళంతా బరువు అయిపోతున్నట్లు వుండటం, ఏది ముట్టుకున్నా ఎక్కువ చళసరిగా అనిపించటం, క్రిందకి చూస్తే భూమి లోతుగా కనిపించడము అవుచున్నది. ఈ విధంగా రెండు సంవత్సరములనుండి వున్నది. ఏదో మామూలు అనారోగ్యమున్నా వస్తున్నదనుకున్నాము. కాని ఈమధ్య ఒకటి, రెండు మార్లు ఇలాగే వచ్చి వళ్ళు, కాళ్ళు, చేతులు చల్లబడిపోయాయి. దీనికి ఏమి చెయ్యాలి ?

★ మీరు మీ శ్రీమతిగారిని మెడికల్ స్పెషలిస్ట్‌లకి చూపించి, నెత్తురు, మూత్రం, మల పరిశోధన మొదలయినవి చేయించి రోగ నిర్ధారణ చేయించవలసి ఉంటుంది. బ్లడ్ కొలెస్టరాల్, ప్రోటిన్ బౌండ్ అయొడిన్ మొదలయిన పరీక్షలవల్ల రోగ నిర్ధారణ అవుతుందని నా అంచనా! ఈ పరీక్షల ఫలితాల ననుసరించి చికిత్సా విధానాలు నిర్ణయించబడతాయి.

కె. ఎన్. — మచిలీపట్టణం

మా అమ్మాయి వయస్సు 15 సంవత్సరములు. ఇంకా పుష్పవతి అవలేదు. వైట్ డిశ్చార్జి అవుతున్నది. కాళ్ళు లాగుతున్నాయి అంటోంది. నడుము నెప్పి వుంటుంది ?

★ కొందరు చాలా ఆలశ్యంగా పుష్పవతి అవటం సహజమే! అనుమానం తీరటానికి లేడీ డాక్టర్ల వద్ద పరీక్షింపచేయటం మంచిది.

డి. ఎస్. ఎమ్. — పోతునూరు

నా వయస్సు 18 సంవత్సరములు. నాకు రొమ్ములో గడ్డలు కట్టుచున్నవి. ఇలా కట్టినపుడు రొమ్ము వాచి బాగా నెప్పి పుట్టుచున్నది.

★ దీనికి వేడినీళ్ళ కాపు, ఆస్పిరిన్, మగాన్‌రిల్ మాత్రల వాడకం, మాత్రమే చేయవలసి ఉంటుంది. వాపు బాగా ఎక్కువగా ఉండి, జ్వరం వస్తే యాంటీబయాటిక్‌లు వాడవలసి ఉంటుంది.

బోధపడింది. తల్లిదండ్రుల పరిస్థితి చూడలేక ఆ పరిణామాలకు తలవంచవలసి వచ్చింది.

నువ్వు మద్రాసెల్లిపోయిన తరువాత ఆ రోజే మొట్టమొదటిసారిగా గుల్కొచ్చావ్ ...

సిగ్గుపడ్డాను.

రెండు పెళ్ళిల్లూ క్రిందటి నెల జరిగాయి.

కావాలనే నీకు పెళ్ళి కార్డు పంపలేదు — క్షమించు.

ముఖ్యంగా ఒక విషయం — మేం నలుగురం ఈ నెల పదునాల్గవ తేదీని బయలుదేరి మెయిలుకి వస్తున్నాం నీ దగ్గరకొచ్చి, అలా తిరుపతి వెళ్దామని. పదుహేను ఉదయం మద్రాస్ సెంట్రల్‌కి వస్తావ్ కదూ. శలవ్.

ప్రేమతో —

నీ దగ్గర ఓడిపోయిన,

'సాంబ.'

సంఘం గెలిచింది...

అదండీ వాడు రాసిన ఉత్తరం 'యాజ్ ఇటీజ్'గా.

మరి ఈ మాత్రం దానికే 'సావుకేజీ బరువనీ, నువ్వు పత్రిక్కి రాసిన కథంత అనీ మొదట్లో జోగావెందుకూ' అనరూ, మీరు ?

అక్కడే వుందండీ కిటుకంతా.

నేనో రచయితలా కొంతసేపు ఫీలయిపోదామని, వాడు 'ఫ్రీసెక్స్' అనే 'క్లూ' ఇచ్చినట్టూ, అది పట్టుకుని జరిగిన విషయం నేనే చెప్పినట్టు రాసాను.

కాని అదంతా మోసం — వాడు ఉత్తరంలో రాసిన విషయాలే అన్నీనూ.

నాకేగనక పాత సంగతులు గుర్తుంటే ఈపాటికి ఓ పేద్ద రచయితనైపోయి, అందరిలాగా మిమ్మల్ని సాహిత్య బాధితుల్ని చెయ్యనూ ! (ఇప్పుడు మాత్రం తక్కువ తిన్నావా !)

సార్... సార్... మేడమ్... పుస్తకం మూసేయకండి... ప్లీస్... ఇంకొక్క నిముషం నాతో సహకరించి, మీ తల భారం తగ్గించేసుకోండి.

నేను మిమ్మల్నో ప్రశ్న వేస్తాను.

నేను : సాంబ ఓడిపోయినట్టు తనకు తానుగా ఒప్పుకుంటున్నాడు. అయితే మరి నేను గెలిచినట్టూ, సాంబగాడు ఓడిపోయినట్టూ మీరు భావిస్తున్నారా ?

(నేను ఊహించిన) మీ సమాధానం : హరి దేవుడా (బాధపెట్టువాడే భగవత్స్వరూపుడు గదా మరి !) మమ్మల్నొదిలెయ్... ముమ్మాటికీ నువ్వే గెలిచావ్... ముమ్ముమ్ముమ్మాటికీ సాంబ ఓడిపోయాడు... రామచంద్రా... సీతాపతే... రక్షించు తండ్రీ.

కాదు.

నా అభిప్రాయం : సంఘం గెలిచింది — మనిషి ఓడిపోయాడు. ★

VIP PRESENTS


THE CHAMP

THE DESIGN CHAMP*
Contoured to give you the best support.

THE ELASTIC CHAMP*
The toughest and most comfortable
Made from imported rubber

THE FABRIC CHAMP
Finest 100% doubled-combed Egyptian cotton.

THE GRIP OF A CHAMP
A gentle but firm 'stretch' band around your legs, too



* FABRIC AND ELASTIC DESIGN REGD

VIP CHAMP

Deluxe Briefs

6 WINNING COLOURS.

You can't beat it for quality. Or price.

Avenues HH/IR/244

సీరియల్
కాలం కరిగాక
వలివేటి నాగచంద్రావతి

రోజులు గడుస్తున్నయ్యిగానీ రేపోమాపో అనుకున్న ఆ శుభ ఘడియలే దగ్గరపడ్డంలేదు ఎంతకీ.

కాగా, కొన్నాళ్లనించీ తన ఒంట్లో ప్రారంభమైన నలతను గురించిన కలత మనసును వేధిస్తున్నది మీనాక్షిని.

కడుపులో ఏదో వుండలుండలుగా పైకి తెములుకుని వచ్చే వికారం; వుండుండి ఏవో విచిత్రమైన కోరికలు; ఇదంతా దేనికి మూలమో తెలుసుకోలేనంత పసిపాప కాదు మీనాక్షి.

ఈ విషయం పెద్దవాళ్ల చెవిని పడకముందే, నలుగురి నోళ్లలోనూ నానకముందే తమ వివాహం జరిగిపోవాలి.

ఈ సంగతి మురళి చెవిని వేద్దామని ఎంత ప్రయత్నించినా వీలుకావటంలేదు.

మురళి ఎందుకిలా మారిపోయాడు? తన కళ్ల పడకుండా మొహం చాటేస్తున్నాడెందుకని?

ఇన్నాళ్లూ తన దర్శనం కొరకు, తన చిరునవ్వు కోసం తపించిపోతూ, మేడ గదిలో పెరటివైపు కిటికీ దగ్గర ఒకే ధ్యానం చేస్తూ వచ్చిన మురళి ఈవాడు కలవరిస్తున్నా కనబడడెందుకని?

తాము కలుసుకోడానికై ఎన్నో సంకేతాలూ, గుర్తులతో యుక్తులు పన్నిన మురళి ఈమధ్య ఎంతో వీలుగా తటస్థపడిన సందర్భాలనే వుపేక్షిస్తున్నాడెందుకని?

వుండుమీద కారంలా కొత్తగా తల్లి తెచ్చిన సమాచార మొకటి — ఈ శెలవులయిన వెంటనే మురళి విశాఖపట్నంలో యం. బి. బి. యస్. చదవటానికి వెళ్లిపోతున్నాడట.

ఇదే నిజమైతే తనకేది దారి?

తను ఎవరితో చెప్పుకోవాలి ఇక?

ఏమని చెప్పుకుంటుంది ఇంకొకరితో?

తన గతి ఏం కాబోతోందో?

తిన్నదంతా వాంతి చేసుకుని పైత్యం చేసినట్టున్నదని తల్లి దగ్గర బొంకి నీరసంగా పక్కమీద వాలిన మీనాక్షికి ఆలోచనలు పలువిధాల పోయినై. మింగలేనంత దుఃఖమొచ్చి దిండులో మొహం దూర్చి, బావురుమన్నది నిశ్శబ్దంగా.

గుండెలదురుతున్నయి. కన్నీళ్లతో దిండు తడిసిపోతున్నది.

పైత్యానికి విరుగుడుగా అల్లపు రసం తీసి, 'ఒళ్లు వెచ్చబడలేదుగదా బిడ్డకు' అనుకుంటూ, దగ్గర చేరిన తల్లికి కూతురి చెంపలమీద తడి కనిపించి విస్తుపోయింది.

అయినదానికీ కానిదానికీ పేచీపడి కన్నీళ్లు పెట్టుకునే తరహా కాదు మీనాక్షిది.

(గత సంచిక తరువాయి)

పోనీ ఈమధ్యలో ఆ పిల్ల కోరినదీ, తాము కాదన్నదీ ఏమీ లేదుకూడాను. మరెందుకీ దుఃఖం?

రాజ్యలక్ష్మమ్మ కూతురి వంటిమీద చెయ్యి వేసింది బుజ్జగింపుగా.

తల్లి రాక గమనించని మీనాక్షి ఉలిక్కిపడి తల పైకెత్తింది. ఉబ్బిన కళ్లను దాయలేక, సూటిగా తల్లిని చూడలేక రెప్పలు వాల్చుకున్నది.

తడిసిన కలువరేకుల్లాంటి కళ్లను చూడగానే మనసు నీరైపోయి, "ఏమ్మా — ఎందుకూ?" అన్నది మెత్తగా.

అణుచుకున్నా ఆగని ఆవేదనా, అలజడీ ఆ సౌమనస్య వాక్యాలతో మరింతగా పొంగి కన్నీళ్ల రూపంలో బయటపడిపోతూంటే బేలగా తల్లిని కరుచుకుపోయింది మీనాక్షి.

రాజ్యలక్ష్మమ్మకేమీ అంతుపట్టడంలేదు. ఈ అకాల విలాపానికి కారణం సాధారణమైనది కాదని మాత్రం అర్థమైపోయిందావిడకు.

ఏదో అనుమానం పుట్టుకొచ్చి మనసులో సుళ్లు తిరుగుతోంది. కానీ కూతురిపై వున్న నమ్మకం దాన్ని నోటివెంట బైటకు రానివ్వటం లేదు.

ఓదార్పుగా వీపు నిమురుతూ ఆ పిల్ల దుఃఖ భారమంతా తీర్చుకోనిచ్చి, ఆమీద మెల్లిమెల్లిగా ప్రశ్న వెనకాల ప్రశ్న వేస్తూ అసలు విషయం రాబట్టింది.

పైత్యమనుకుంటున్న మీనాక్షి వాంతులు వేవిళ్లని తెలియగానే గుండె గుభేలుమని కాళ్లకింది భూమి కృంగుతున్నట్టూ, కళ్లముందు గాఢాంధకారం పరుచుకున్నట్టూ, అయిపోయింది.

ఇంటి పరువు ప్రతిష్టలు పునాదులతో కదులుతున్నట్టూ, కూతురి కళంకాన్ని లోకం కోడై కూస్తున్నట్టూ, దాని భవిష్యత్తు పాడైనట్టూ మేలుకునే కలగన్నది రాజ్యలక్ష్మమ్మ.

జరిగిన కథ — 1 : కలపవ్యాపారంమీద రెండు చేతులా సంపాదిస్తున్న కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల ఏకైక పుత్రుడు మురళి — హైస్కూలు మాస్టారుగా రిటైరయి, వున్న ఆస్తినంతా తెగనమ్మి ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేసేసి, కేశవరావ్ అవుట్ హౌస్‌లో అద్దెకి దిగిన రంగనాథం, రాజ్యలక్ష్మమ్మగార్ల ఆఖరి సంతానం మీనాక్షిని మాయమాటలతో మోసపుచ్చి తన కోర్కెను తీర్చుకొంటాడు మురళి. కామేశ్వరమ్మకు ఆడపిల్ల పుడుతుంది.

ఆ పళంగా, కొన ఆశతో, గుండెలు గుప్పుక్కుంటూ, నడకా పరుగూ కాని వేగంతో కామేశ్వరమ్మ దగ్గరకు పరిగెత్తింది.

ఒడిలో బిడ్డకు పాలిచ్చుకుంటూ తీరుబాటుగా చేటలో బియ్యాన్ని వేళ్లతో కదుపుతూ రాళ్లేరుతోంది కామేశ్వరమ్మ ఇంటి వరండాలో.

విషాదం గూడుకట్టుకున్న వదనంతో పడుతూ లేస్తూ వస్తున్న రాజ్యలక్ష్మమ్మను చూచి నివ్వెరపోయింది; 'ఏం కొంపలంటుకున్నాయి చెప్మా!' అని.

నిలబడలేక ఆవిడ ఎదురుగా కూలబడి, "కామేశ్వరమ్మగారూ ... " అన్నది తడబడిపోతూ రాజ్యలక్ష్మమ్మ.

"అదేవిటండీ ఒంట్లో బాగాలేదా ఏమిటి?" అన్నది కామేశ్వరమ్మ చేట దూరంగానెట్టి, ఆమెకేసి ఆశ్చర్యంగా చూస్తూ.

"ఒంటికి రోగమేమీలేదు కామేశ్వరమ్మగారూ! ఇంటికే వచ్చిపడింది పెద్దముప్పు. మీరు కనికరించకపోతే మేమంతా గంగలో దిగక గత్యంతరం లేదు" అన్నది రాజ్యలక్ష్మమ్మ దీనంగా.

కళ్లవెంట ధారాపాతంగా కన్నీరు కారిపోతోంది. సముద్రంలో మునిగిపోతున్నవాడి ఆర్తనాదం వినిపించిందామె కంఠస్వరంలో.

కామేశ్వరమ్మ కరిగిపోతోంది. కానీ తన సానుభూతి, స్నేహమూ అలుసుగా తీసుకుని ఏ డబ్బో సర్దుబాటు చెయ్యమంటుందేమోనన్న సంకోచం ఆమెను తొందరపడకుండా ఆపుచేస్తోంది.

'ఏ అప్పులాడో కొంపమీదికొచ్చి కూచున్నాడేమో?' అని ఆవిడ అనుమానం. 'తక్కువ వాళ్లని దగ్గరకుతీస్తే ఇదే ప్రమాదం' అనుకుంటూ, "అసలు సంగతి చెప్పకుండా ఎందుకండీ అంత ఢీలా పడిపోతారూ? చెప్పండి ఏమిటో! పైకమైతే నా చేతిలో వుండదని మీకూ తెలుసుగా!" అన్నది ముందరి కాళ్లకు బంధం వేశాననుకుంటూ.

"ఊహు ... డబ్బుతో అవసరం లేదు కామేశ్వరమ్మగారూ ... అంతకన్నా మించినదే ...నా బిడ్డను మీ కడుపులో పెట్టుకుని మా పరువు కాపాడాలి ... చచ్చి మీ కడుపున పుట్టయినా మీ రుణం తీర్చుకుంటాను" అంటూ వేడుకున్నది రాజ్యలక్ష్మమ్మ.

"మీనాక్షి కేమయింది?" కామేశ్వరమ్మ నిజంగానే కంగారు పడింది.

"ఇంకేం కావాలి? కన్నెపిల్లకి కాకూడనిదే అయింది ... "

గద్గద కంఠంతో చెప్పలేక చెప్పలేక, తడబడుతూ, మాటలు కూడదీసుకుంటూ, ఎలాగో మీనాక్షి నోటంట తను విన్నదంతా చెప్పింది రాజ్యలక్ష్మమ్మ.

అంతా విన్నాక కామేశ్వరమ్మ మొహంలో రంగులు మారాయి.

మొహం చిట్లించి, "ఏమిటి మీరనేది? మీ ఇష్టమొచ్చినట్టు అపవాదులు వెయ్యకండి. మా మురళి మీ మీనాక్షిని కళ్లెత్తి చూశాడన్నా నమ్మను నేను" అన్నది దృఢంగా. "మీరే చెప్పండి? ఒక్కసారైనా వాళ్లిద్దరూ మాట్లాడుకోడంగానీ, సన్నిహితంగా మసలటంగానీ చూశారా మీరు?" అని రెట్టించింది.

రాజ్యలక్ష్మమ్మ వెంటనే ఏమీ చెప్పలేకపోయింది.



తరవాత —

"నిజమే. మనకెంత మాత్రం అనుమానం కలక్కుండా గ్రంధం నడిపారు గనకనే పరిస్థితి ఇంత ముంచుకొచ్చింది" అన్నది విచారంగా. "కాని దాని ఫలితం ఎదురుగా కనబడుతుంటే కూడా వాళ్ళ ఏమీ ఎరగరని ఎలా సమాధానపడమంటారు చెప్పండి" అన్నది రాజ్యలక్ష్మమ్మ దీనాతిదీనంగా అయిపోతూ.

"నేను మీ పిల్లమాట చెప్పడంలేదు. ఆ పిల్ల కళంకాన్ని మా అబ్బాయికి అంటగట్టవద్దంటున్నాను. అది ఎవరి ప్రసాదమో? ఇందులో నా బిడ్డ ప్రమేయం లేదని మాత్రం ఖచ్చితంగా నాకు తెలుసు" కామేశ్వరమ్మ కంఠం కఠినంగా మ్రోగింది.

కలవరపడిపోయింది రాజ్యలక్ష్మమ్మ. "లేదు లేదు కామేశ్వరమ్మగారూ! అమ్మాయి అబద్ధం చెప్పలేదు. ప్రమాణం చేసిమరీ చెప్పిన విషయాలివి. మీకు సందేహం వద్దు. మీ మురళినే అడగండి. వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు. కాకుంటే మనకు తెలియ పరచడానికి కాస్త వెనకా ముందాడారు. ఎటొచ్చీ, చిన్నతనం కొద్దీ ముందస్తుగానే వయసు తొందరకి లొంగిపోయారు. అంతే. ఇప్పుడైనా మించిపోయిందేముంది కామేశ్వరమ్మగారూ! మీరు పెద్దమనసు చేసుకుని మీనాక్షిని మీ ఇంటి కోడలిని చేసుకోండి. మా గుండెల్లో బరువు తగ్గించండి" కామేశ్వరమ్మ రెండు చేతులూ పట్టుకుని ప్రాధేయపడింది రాజ్యలక్ష్మమ్మ.

అంటరాని వాళ్ళని తాకిన చాదస్తురాలిలా విదిలించేసుకుంది కామేశ్వరమ్మ. వెనక్కి వెనక్కి జరిగింది.

"ఇదిటండీ అసలు సంగతి? ఆ తిరుగుబోతుని మా కంటగట్టాలనా ఈ వగలన్నీ ? ఏమో అను కున్నానుగానీ ఇలా తడిగుడ్డలతో గొంతుకోసే రకా లనుకోలేదు. ఎవడి వల్లోనోపడి మచ్చతెచ్చుకున్నది చాలక, పచ్చగా, బొద్దుగా, కళ్లకింపుగా వున్నాడు గదా అని-మా వాడికి గాలం వేస్తోందా ! ఆ పిల్ల చెప్పే కల్లబొల్లి కథలు నమ్మటానికి మేమంత అమాయకులం కాదుమ్మండీ ... ఇదిగో చూడండీ మా మురళిని పనిమాలా అడగాలిసిన పనిలేదు. వాడి బుద్ధి బంగారం; నాకు తెలుసు. అలివిమాలిన ఆశలు మానమని మీ అమ్మాయికే భయభక్తులు చెప్పకుని అదుపాజ్ఞల్లో పెట్టుకోండి" మరిక మాట్లాడాల్సినది లేనట్టు లేచి లోపలికి రివ్వున దూసుకుపోబోయింది కామేశ్వరమ్మ.

విలవిల్లాడుతూ ఆమె కాళ్లకడ్డం పడింది రాజ్యలక్ష్మమ్మ. "అలా అనకండి. ఏ దుష్ట ఘడియనో నా బిడ్డ కాలుజారిన మాట నిజమే. కాని ఇంతవరకూ కన్నెత్తిచూడని బుద్ధిమంతురాలని అగ్గించిన మీరే తిరుగుబోతని తూలనాడ్డం సబబు కాదు. మీరిప్పుడు తృణీకరిస్తే దాని బ్రతుకేంకాను కామేశ్వరమ్మగారూ" వలవలా ఏడుస్తోంది రాజ్యలక్ష్మమ్మ.

"అపురూపంగా చూసుకోవాలిసిన శీలాన్ని చేతులారా మంటగలుపుకున్నందుకు అనుభవించాలి సిందే. తప్పతుందా !" తిరుగులేని తీర్పు ఇచ్చేసి పాప నెత్తుకు నడిచి ధడాలున తలుపులు బిడాయించు కున్నది కామేశ్వరమ్మ.

ఉరిశిక్ష వేసిన జడ్జీ తన పని అయిపోయిందని నిశ్చింతగా పీఠం దిగిపోతే, చిన్న అపరాధానికి పెద్ద శిక్ష విధించబడ్డ నేరస్థుళ్లా వుండిపోయింది రాజ్యలక్ష్మమ్మ.

కళ్ళు పీకేసి మెయిన్‌రోడ్డుమీద ఒదిలేసినట్టూ, నడుస్తున్న దారి నరభక్షకులున్న అడివిదాకా సాగి వెనుతిరిగేందుకు లేకుండా హఠాత్తుగా మాయమయి పోయినట్టూ అనిపించిం దావిడకు.

ఆ క్షణాన ఎవరిమీదనో ఎందుకో ఇదమిత్థంగా తెలియని దారుణమైన కసి పెరిగిపోయింది గబగబా. ఆమె సుతిమెత్తని మనసు రాక్షసంగా మారి, కామేశ్వరమ్మ నిర్దాక్షిణ్యంగా వేసేసిన తలుపుల్ని విరక్కొట్టెయ్యాలనుకుంది; కామేశ్వరమ్మ పీక నులిమెయ్యాలనుకుంది; ఈ మనస్తాపానికి కారణ మయిన మీనాక్షిని కాళ్లతో మట్టగించి చంపెయ్యా లనుకుంది ! తన జుట్టు తనే రక్తమొచ్చేలా పీక్కోవాలనుకుంది. ఎన్నో చెయ్యాలనుకుంటున్నవన్నీ మవ్వేం చెయ్యలేవని వెక్కిరించినట్టయి, జ్వలిత జ్వాలగా చెలరేగిన ఆవేశమంతా చల్లారిపోయి గోడకి జార్లబడిపోయింది. మరేదైనా ప్రయత్నం చెయ్యాలనిగానీ, కనీసం అక్కణ్ణుంచి వెళ్లిపోవాలని గానీ ఆవిడకు తట్టనేలేదు. అలా శూన్యంలోకే చాలాసేపు చూస్తూ కూర్చుండిపోయింది.

బెల్లు లేని రిక్షావాళ్ళ 'సైడో — సైడో' అంటూ పెట్టే కేకలుగానీ, గంపలోని కూరల జాబితాని అలవాటుగా దండకం చదువుకుంటూ పోయే కూరల వెంకాయమ్మ కంచు గొంతు గానీ ఆమెకు వినిపించలేదు.

తెలిసిన మొహాలు ఒకటి రెండు అటువైపుగా వెడుతూ వింతగా ఆమెవంక చూడ్డంకూడా ఆమె గమనించలేదు.

"అదేటమ్మా అలా కూకుండిపోనారు ?" అని పనిమనిషి అచ్చమ్మ వెళ్లిపోతూ హెచ్చరించేవరకూ అలాగే యోగసమాధిలో ఉన్నట్టే ఉండిపోయింది రాజ్యలక్ష్మమ్మ.

తెప్పరిల్లుకున్నాక తనిక్కడ ఇలా కూర్చుండి పోవటం ఎంత అసహజంగా ఉంటుందో గ్రాహ్యని కొచ్చి పనిమనిషి కాక తనని ఇంకెంతమంది చూశారో అని భయపడింది.

"అబ్బే మరేం లేదే — కామేశ్వరమ్మగారిని పలకరిద్దామని ఇటుగా వచ్చానా — ఏమిటో కళ్ళు తిరిగినట్టయి ఇలాగే కూర్చుండిపోయాను." అనేసి దానికిక మాట్లాడే సందు ఇవ్వకుండా గబగబా పెరటివైపు తమ ఇంటికేసి వచ్చేసింది రాజ్యలక్ష్మమ్మ.

తలుపు తోసి ఇంట్లో అడుగు పెట్టంగానే మంచంమీద మగత నిద్రోతున్న మీనాక్షి కనబడి మళ్లా ఎక్కళ్లేని కక్షా ముంచుకొచ్చింది. అసహ్యంతో మొహం తిప్పకునేసరికి, వంటింట్లో రోటి పక్క పచ్చడిబండ కనిపించి కర్తవ్యం గుర్తు చేసినట్టయింది.

"ఆ బండతో మీనాక్షి తలపైన ఒక్కపెట్టు పెడితేనో... ఒదిలిపోతుంది... శనిగ్రహం." పచ్చడి బండ పట్టుకుని మీనాక్షి పడుకున్న మంచందాకా ఒచ్చేసింది రాజ్యలక్ష్మమ్మ.

శాపవశాత్తు ఈ లోకానికి విసిరివేయబడ్డ ఏ దేవకన్యో ఇలా సొమ్మసిల్లి పడిపోయినట్టు పడి వుంది మీనాక్షి.

ఆ బాలిక కనుగొలుకుల్లో నిలిచిన కన్నీరు మిలమిల లాడుతూ, 'ఆమె ఇంత శిక్షకు పాత్రురాలు కాదుసుమా !' అని హెచ్చరించినై దీనంగా.

"మేమీ అకార్యం చూడలేకనే ఇల్లా తలలు వాల్చుకున్నాం సుమా !" అన్నట్టు కనురెప్పలు అరమూతలుపడి ఘడియలు వేసుకున్నాయి.

ఆ అర్థింపు లేవీ తలకెక్కని దానిలా పచ్చడి బండ పైకెత్తబోతూ, ఒక్కసారి — ఆఖరుసారిగా కూతురి మొహం చూసేందుకు ముందుకు వంగింది రాజ్యలక్ష్మమ్మ.

అబగా మళ్లీ చూడలేనే అన్న ఆత్రంతో పదేపదే చూస్తోన్న రాజ్యలక్ష్మమ్మకు హఠాత్తుగా ఏదో తట్టినట్టయింది.

దుఃఖ భారంతో చెమ్మగిల్లి మసకేసిన రాజ్యలక్ష్మమ్మ కళ్ళూ, విపరీతమైన వేదనవల్ల విచక్షణ కోల్పోయిన మనసూ, మీనాక్షి మొహానికి లేని ప్రత్యేకత ఏదో తెచ్చిపెట్టినయి. అందమైన ఆ మొహంలో జీవకళ లోపించినట్టుగానూ, ఉచ్ఛ్వాస నిశ్వాసాల వల్ల కలిగే ఏ మాత్రపు కదలికా లేనట్టు గానూ అగుపించింది ఆవిడకు. మీనాక్షి నిద్ర సాధారణమైన నిద్రకాక శాశ్వత నిద్రకాదు కదా అన్న అనుమానం ఆవిణ్ణి విభ్రాన్తురాల్ని చేసింది


అంతే ! కన్నబిడ్డనే చంపుకోవాలనుకున్న ఆ కర్కశత్వం స్థానే నవనీత సదృశమైన మాతృభావం తలెత్తి ఆవిణ్ణి వణికించేసింది.

"అయ్యో నా తల్లీ ! ఏ మఘాయిత్యం చేశావే అమ్మా ..." అంటూ చేతిలో బండ మూలకు గిరాటేసి అమాంతం కూలబడి కూతురి తలను గుండెల కదుముకుంటూ ఘొల్లుమన్నది.

పచ్చడి బండబరువుగా నేలకు పడిన చప్పుడుకు ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది మీనాక్షి.

తల్లి ఎప్పుడొచ్చిందో తెలియదుగానీ, రాగానే తన్ని చుట్టేసుకుని ఏడుస్తోందని మాత్రం అర్థం చేసుకున్నది. మొదట్లో తల్లి ఆక్రోశానికి కారణం స్ఫురించక కాస్సేపు అయోమయంగా అనిపించినా తరవాత్తరవాత మెల్లిగా తల్లి కామేశ్వరమ్మ ఇంటికి పరిగెత్తిన వయినం గుర్తుకొచ్చి, వట్టిచేతులతో తిరిగివచ్చి వుంటుందని వూహించి, ఆమె గుండెకు కరుచుకుపోయి తానూ కుమిలిపోయింది.

తాను భ్రమపడ్డానని తెలుసుకున్నాక కొంత




మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు
సబ్బు- ప్రేమ్

క్రొత్త

సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్.
దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును
ఆహ్లాదింపజేయును


మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్


Imageads-M-1564



జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ

ప్రేమ్ – తాజాతనము నందించు సబ్బు.





స్థిమిత పడింది రాజ్యలక్ష్మమ్మ. కానీ ఎదురుగా బంగారబ్బొమ్మలాంటి కుమార్తె ! బగ్గంపాడయిన దాని భవిష్యత్తు !! దాని జీవితంలో చెరగనిమచ్చ ! ప్రక్షాళన చేసేందుకు ఎంత మాత్రమూ సాధ్యం కాని కళంకం !! కమ్ముకొస్తున్న కారుచీకటిలా, చుట్టేస్తున్న కొండచిలువలా, ఆపత్తు మీదకొచ్చి పడుతున్నా కాళ్ళూ చేతులూ కట్టిపడేసిన దానిలా అయ్యిందే — అన్న బాధ గుబులు గుబులుగా కెరటాలు కెరటాలుగా ముంచెత్తగా —

'నేనేం చేయనమ్మా' అని గుండె రోదిస్తూంటే కూతురి తలను తడిమేస్తూ అలాగే వుండిపోయింది రాజ్యలక్ష్మమ్మ.

* * *

రంగనాధంగారు స్వతహాగా కాస్త పరధ్యాన్నం మనిషి. తన రోజువారీ కార్యక్రమాలకి ఆటంకం కలిగితే తప్ప ఇంట్లో వాతావరణం మారిన సంగతి అంత చప్పున గుర్తించలేడు.

అట్లాంటిది ఆ రోజు ప్రయివేట్లు ముగించుకుని ఇంటికి జేరుకుంటూనే ఇంట్లో మామూలుగా నిండివుండే ప్రశాంతతని మించిన నిశ్శబ్ద గాంభీర్యమేదో అలుముకుని ఉండటం గమనించాడు.

సామాన్యంగా ఆయన ప్రతిరోజూ మధ్యాహ్నం ఏ మూడు నాలుగు గంటలకో ఇన్ని కాఫీనీళ్ళు గొంతులో పోసుకుని బయలుదేరుతాడు. తను ప్రయివేట్లు చెప్పుకునే నాలుగిళ్ళలోనూ అయిందనిపించుకుంటాడు. ఆపైన ఈ సాంసారిక తాపత్రయాల నించీ కాస్సేపు తెరిపిన పడ్డం కోసం, పెద్దతనం నచ్చేసింది కనక ఇక కొంచెం ఆధ్యాత్మిక చింతన అవసరమనితోచి అలా ఏ వేణుగోపాలస్వామి కోవెలకో, ఏ గీతా భవనానికో వెళ్ళేవాడు. అక్కడ ఏ పురాణశ్రవణమో, హరికథా కాలక్షేపమో చేశాక తిరిగివస్తూ రామాయణమైతే రాముడి పితృవాక్య పరిపాలనని తలుచుకుని మెచ్చుకుంటూనో, అదే భారతమయితే కృష్ణుడి రాజకీయ చతురతకి వుప్పొంగిపోతూనో మెల్లగా భోజనాల వేళకి ఇంటికి చేరుకుంటాడు.

ఇది ఆయన రిటైరయినప్పటినించీ అలవాటుగా సాగిపోతున్న కార్యక్రమం.

ఆయన వచ్చే సమయానికి కుంపటిమీద వేణ్ణీళ్ళు పెట్టి తయారుగా వుంచేది రాజ్యలక్ష్మమ్మ. ఆ గోరువెచ్చని నీళ్ళతో హాయిగా చిరాకు తగ్గేలా

కాలం కరిచాక

స్నానం చేసేవాడు. స్నానమయ్యేలోగా కంచంలో అన్నీ వడ్డించి భోజనానికి సిద్ధం చేసేది భార్య. ఆ రోజు తాను విన్న విశేషాలు ఆవిడకీ, కూతురికీ తన సొంత చమత్కారాలు జోడించి చెబుతూ, తృప్తిగా భోజనం ముగించి పక్కమీద మేను వాల్చేవాడు.

కానీ ఈ రోజు మామూలుకు భిన్నంగా వీధి తలుపు జారేసి వుంది. సంధ్య వాకిలి వూడ్చి ముగ్గేసిన జాడలేదు. రోజూ తను రాగానే, చేతికర్రా, కండువా అందుకునే మీనాక్షి ఇంట్లో వున్న అలికిడే లేదు. దీపాలు పెట్టే వేళ మించినా ఇంట్లో దీపం వెలగటంలేదు. కనీసం దేవుడి గూట్లో నూనె దీపమన్నా వెలిగించినట్టు లేదు. ఏదీ కానివేళ పడుకోగూడదని ఆంక్ష పెట్టే రాజ్యలక్ష్మమ్మ నట్టింటో కొంగుపరుచుకుని మునగదీసుకు పడుకున్నది. మంచంమీద మీనాక్షి తీరూ అట్లాగే వున్నది. వేడినీళ్ళ కాదుగదా అసలు కుంపటి అంటించిన ఛాయలు గూడా లేవు.

ఈ వైపరీత్యాని కాయన ఆశ్చర్యపోయాడు. 'ప్రొద్దుట పది గంటలకు తను భోంచేసి బయలుదేరే వేళకు అంతా మామూలుగానే వుందే ! కాకుంటే ఈ వేళో రెండు కొత్త ప్రైవేట్లు కుదుర్చుకోవటంవల్ల మధ్యలో ఇంటికి రావటం పడలేదు. ప్రొద్దున వెళ్ళినవాడు మళ్ళీ ఇదే రావటం. ఈ నడుమన ఏం జరిగిందో ?' కీడు శంకించి ఆయన ఆందోళనపడ్డాడు.

తలుపు తీసి చెప్పులు విడిచిన సవ్వడికి రాజ్యలక్ష్మమ్మ లేచింది. ఆవిడ మొహం అతి ఉదాసీనంగా వున్నది ఆ ముభావం వెనకాల ఎదుర్కోలేని విపత్తేదో గూడు కట్టుకునున్నదని ఆయన పసిగట్టాడు. ఆవిడ అంతగా డీలా పడిపోవటం ఆయన ఎంగడు. దానాదీనా ఏమి వినాలిసి వస్తుందో అని భయపడి వెంటనే ఏమీ కదలెయ్యలేకపోయాడు.

రాజ్యలక్ష్మమ్మ వంట ఇంట్లోకి వెళ్ళబోతూ, "వేడినీళ్ళ పెట్టలేదు, తొట్టిలో నీళ్ళ స్నానం చేసి రండి." అన్నది.

మాట్లాడకుండానే స్నానం ముగించుకువచ్చాడు. కంచంలో పెట్టిన అన్నం చల్లగా చేతికి తగిలి ప్రొద్దుటి వంటే అని తెలిసిపోయింది. ఆధరువులూ లేవు. ఆవకాయతోనే అయిందనిపించి లేచిపోయాడు.

అలవాటుగా సాయంత్రం గీతాభవనంలో జరిగిన సత్యసాయిబాబాగారి ఉపన్యాస సారమూ, శ్రీకృష్ణ భగవానుని ఉపదేశ సారమూ, భగవద్గీత సారాన్ని ఆమెకు వినిపించాలనిపించింది.

బజార్లో పేరయ్యగారు కనిపించి చెప్పిన సంబంధం తాలూకు కుర్రవాడి స్థితిగతుల భోగట్టా వివరాలు చెప్పాలనీ అనిపించింది. కానీ రాజ్యలక్ష్మమ్మ ముఖంమీద పేరుకున్న చెదరని గంభీరముద్ర ఆయన్ని నోరు విప్పనివ్వలేదు.

వంటిల్లు సద్దేస్తున్న భార్యతో వాళ్ళిద్దర్నీ కూడా భోంచెయ్యమని చెబుదామనుకుని తన మాట వినిపించుకునే లక్షణాలేమీ కనబడక తటపటాయించి వూరుకున్నాడు.

తనకు తానే దుప్పటి దులిపి వేసుకుని నడుం వాల్చాడు అసంతృప్తిగానే.

ఊరు సద్దుమణుగుతోంది. మనుషుల సందడి తగ్గి ఇలకోళ్ళ కోలాహలం హెచ్చుతోంది. 'మాకు ఏ వేళయినా ఒకటే' అన్నట్టు అప్పుడప్పుడూ ఓ లారీ హారనో, ఓ రైలు కూతో వినబడుతోంది.

పడుకున్నాడన్న మాటేగానీ రంగనాధంగారికి మంచంమీద పక్క కుదరక ఇబ్బందిగా మసులుతున్నాడు.

'తను ఇల్లు విడిచి తిరిగి వచ్చిన ఈ కొన్ని గంటల్లోనూ ఇక్కడ ముంచుకొచ్చిన ఉపద్రవమేమిటా ?' అన్న మధన మూలాన ఎంతకీ నిద్ర పట్టిందికాదు.

చాలా సేపటికి మాగన్నుగా కునుకు పట్టిందేమో రాజ్యలక్ష్మమ్మ సద్దుచెయ్యకుండా గదిలోకి రావటం ఆయనకు తెలియలేదు.

కాళ్ళమీద చల్లని చెయ్యి పడేసరికి పట్టేపట్టే నిద్ర తేలిపోయి కళ్ళు తెరిచాడు.

తలవంచుకుని అపరాధినిలా కాళ్ళదగ్గర కూర్చునివున్నది రాజ్యలక్ష్మమ్మ.

కుటుంబ సమస్యలు పిల్లల ముందు చర్చించటం ఇష్టంలేక అప్పుడప్పుడూ ఆవిడ ఇలా పొద్దుపోయాక తన దగ్గరకు రావటం మామూలే. కానీ ఈవేళ ఆ రాకలో ప్రత్యేకత వుంది.

దైన్యం మూర్తీభవించినట్టు ఆవిడ కేవలం సమస్యా పరిష్కారానికికాక, తనలోనే దాచుకున్న ఏదో మొయ్యలేని భారాన్ని తనతో పంచుకోవాలని వచ్చి వుంటుందనుకున్నాడు. ఆవిడ పరిస్థితికి జాలనిపించిందాయనకు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

సి. ఎస్. — ఎర్రమంట్ల

ముగ్గవారిని మరీ దుయ్యబట్టేస్తున్నారు —

★ రామ ! రామ ! నాకేం పిచ్చా? వెర్రా?!... ఈ మాట వాళ్లే అనరే !!

ఎం. ఎస్. ఆర్. ఎం. బి. ఆర్. — బైపల్లి

జీవితం అనే నాటకంలో మనుష్యుని పాత్ర ఎంత ?

★ రచయిత ... కేటాయించినంత !

కుమార్ — ఉరవకొండ

సినిమారంగం నుంచి బహిష్కరింపబడిన నటి, విడాకులివ్వబడిన భార్య వీరిలో ఎవరిది భరించరాని దుఃఖం రామలక్ష్మిగారూ ?

★ ఎందుకయ్యా ఇలాంటి సాడిస్టు ఊహలు? ఏం ? ఇద్దరూ దొరికిన విముక్తికి హాయిగా ఊపిరి తీసుకుంటున్నారనుకోకూడదూ ?

సిహెచ్. బి. — గర్మికుర్తి

కొంతమంది హోదా, ఆస్తి, అంతస్తులకే ప్రాధాన్యం యిస్తూ అమ్మాయి ఎలా వున్నా ఆస్తి వుంటే చాలని పరిపుచ్చుకొనే వాళ్లున్నారు. అలాంటి వారిని ఏమనాలి ?

★ తమలో తమ శక్తిసామర్థ్యాలలో నమ్మకం లేనివాళ్లు. వర్తమానం కంటే భవిష్యత్తుకే ప్రాధాన్యం యిచ్చే వాళ్లు.

ఎస్. ఆర్. బి. హెచ్. — ఎమ్మిగనూరు

పత్రికవారి దృష్టిలో ప్రశ్నావళి పాఠకుల ప్రయోజనార్థమే నంటారా ?

★ ఒక్క ప్రయోజనమే ఆశించే మనిషికారు ఆంధ్రపత్రిక సంపాదకులు. కాస్త వినోదం వారికీ సరదాయే !

వై. ఎస్. — వేటపాలెం

మగవాడు రోడ్డుమీద తలవంచుకు వెడుతూ వుంటే ఆడవాళ్లు గోల చేస్తారు... అదే మగవాడు చేస్తే...

★ మగవాడు తలొంచుకు నడవడమూ — ఆడవాళ్లు గోల చేయడమూనా ? ఏ సినిమాలో సీనో అయివుండాలి ?... నా లాం టి ముసల్ది వెడు తూంటేనే — ఏదో అనకుండా వూరుకోరే — ఎలా నమ్మడం ? !

కె. జి. ఆర్. — జయపురం

నేటి సినిమాలపై మీ అభిప్రాయం ?

★ ప్రేక్షకాభిరుచికి కొలబద్దలు కదా అవి !

డి. వి. డి; కె. ఎస్. కె. యు. ఎల్. — భోగాపురం

కె. రా.గారూ! స్నేహితులంటే అంతా సమమే కదా. కొంతమంది పైకి స్నేహంగా లోన కుళ్లు బుద్ధితో వుంటారు. అలాంటివారిని ఏమనాలి ?

★ అలాంటివారితో, స్నేహం చేసినందుకు - మనమే బాధపడి నెమ్మదిగా ఒదుల్చుకోవాలి. స్నేహంలో వ్యక్తిత్వం చంపుకోకూడదు.

వి. ఎస్. బి. — హైదరాబాదు

నో లేడీస్ ఫస్టు. జంట్సు ఆల్వేస్ ఫస్ట్. యామ్ ఐ కరెక్ట్ ?

★ ఎస్—సర్ ఎమ్. సి. పి !! కుసంస్కారానికి పరాకాష్టలాగా వుంది మీ బుద్ధి.

ఎమ్. ఎస్. ఆర్. — బైపల్లి

జీవితంలో నాది అనేది ఏది ?

★ బాగా ఆలోచిస్తే — ఏదీ లేదు !

పత్రిక వచ్చిన వెంటనే మీ పేజీ చూస్తాను. మీ సమాధానాలు నాకు నచ్చుతాయి ?

★ కొయ్ ! అనాలనే వుంది. కాని సభ్యత కాదుకదా. థ్యాంక్యూ.

కాలం కరిచాక

లేచి కూర్చుని భార్య తలపైన చెయ్యివేసి, "రాజీ" అన్నారు మృదువుగా.

ముసురుపట్టిన ఆకాశంలావున్న రాజ్యలక్ష్మి హృదయం భర్త ఆదరణ స్పర్శతో చల్లగాలి తగిలిన నల్లమేఘంలా అయి కన్నీళ్లు వర్షంలా కురిశాయి.

గుండెలవిశేలా నిశ్శబ్దంగానే రోదిస్తున్న ఆవిణ్ణి సందర్భం తెలీకుండా ఎలా ఆదుకోవాలో, ఏమని ఓదార్చాలో తెలీలేదు ఆయనకు.

సంగతేమిటో తెలుసుకోవాలనే కుతూహలం తొందరిస్తున్నా అది వినగలిగే స్థయిర్యం తనకు వున్నదా లేదా అని వెనకాడుతూనే, "ఏమయింది రాజీ ? ఏమీ చెప్పకుండ ఇలా బెంబేలెత్తిపోతే నేనెలా తెలుసుకుంటాను చెప్పు" అన్నారు.

అప్పటికే ఆయన ధైర్యం సగం దిగజారి పోయింది. గుండె దడదడలాడుతోంది. విషయం వివరించి చెప్పేసరికి ఆవిడకంటే ఎక్కువగా ఆయనకే తట్టుకోగలిగే ఆసరా అవసరమయింది.

మొదటినించీ ఆయన గుండెజారుడు మనిషే. ఎంతటి విపత్కర పరిస్థితిలోనూ ధైర్యం చెడకుండా నిలబడగలిగే మనిషి రాజ్యలక్ష్మి.

పెద్దకూతురి కట్న కానుకల కోసం పొలం అమ్మినప్పుడుగానీ, రెండో కూతురి వివాహ సమయంలో ఇల్లు తాకట్టు పెట్టాలిసొచ్చినప్పుడు కానీ, రంగనాధంగారిలా ఆవిడ బెంగపెట్టుకోలేదు. "ఎందుకండీ అంత దిగులు ? మీ రెక్కలు చల్లగా వున్నంత కాలం మనకేం ఫరవాలేదు." అని ధీమాగా ఆయనకు ఆత్మవిశ్వాసాన్ని ఎప్పటికప్పుడు మారిపోసిం దావిడే.

మెడ తిరగనన్ని నగలూ, ఒక్కటొక్కటిగా కొడుకుల చదువులకీ, అల్లుళ్ల హంగామాలకీ కరిగి పోతున్నప్పుడు కూడా, "ఇలాటివాటికి ఆదుకుంటాని క్కాకపోతే మరెందుకవీ ?" అనే దావిడ నవ్వుతూ.

దివాణం లాంటి లోగిలి వదిలి రెండు గదుల ఇరుకింట్లో మసలాలిసొచ్చినా, అదే సొంత ఇల్లన్నంత పొందిగ్గా ఇమిడిపోయిందే తప్ప ఏదో దరిద్రం బాముకున్నట్టు నీళ్లగారిపోలేదామె.

పట్టుచీరెలు కట్టుకున్నప్పటి సంతృప్తే నేతచీరెలు చుట్టుకున్నప్పుడూ పొందగలిగిందే కానీ కించపడలేదు. తమ అంతస్తు మారటాన్ని ఆవిడెప్పుడూ దుస్థితి కింద తీసుకోలేదు. ప్రతి చిన్న దుమారానికీ రివటాకులా కంపించిపొయ్యే రంగనాధం గారికి ప్రతిసారీ ఆవిడే ఆలంబనమై నిలిచేది.

కానీ ఈనాటి ఆఘాతానికి ఆయనతోపాటు ఆవిడా సమంగా కృంగిపోయింది. ప్రవాహంలో గడ్డిపోచల్లా దుఃఖంలో కొట్టుకుపోయారిద్దరూ.

* * *

తెల్లవారింది; కొందరికి నునుచీకటి తెరలు విడకుండానే తెల్లవారింది; కొందరికి చల్లని ఉదయపు కాంతితో తెల్లారింది. మరికొందరికి బాలభానుడి నులివెచ్చటి కిరణాల కితకితలతో తెల్లవారింది.

మందారాలు పూర్తిగా విచ్చుకున్నా, చంద్ర కాంతలు మొహాలు ముడిచేసుకుంటున్నా, పొద్దు తిరుగుడు పూలు తలలు తూర్పునించి నెమ్మదిగా పైకి లేస్తున్నా రంగనాధంగారి కుటుంబానికి మాత్రం తెల్లవారలేదు.

ఆ ఇంట వున్న ముగ్గురూ కళ్లు మూసుకుని పడుకునున్నా అది నిద్ర కాదు; దడుపు, భయం.

చీకటి చీరల్ని లాగేసి బట్టబయలుగా పకృతి కాంతను బయట కీడుస్తున్న లోకబాంధవుడు తమ తప్పునీ గుర్తుపట్టేసి రచ్చకీడుస్తాడేమోనన్న భీతి.

'ధణేల్' మన్న చప్పుడుతో ఉలిక్కిపడి కళ్లు తెరిచింది రాజ్యలక్ష్మి.

అలమర్లో పెరుగిన్నె తోసేసి విజయగర్వంతో పాలు నాక్కుంటూ నిష్క్రమిస్తోంది పిల్లికూన.

నిట్టూరుస్తూ లేచింది రాజ్యలక్ష్మి. ఎవరు ముందు లేచినా వాళ్ల వెనకాలే తనూ లేవాలని కనిపెట్టుకునున్న రంగనాధమూ లేచేడు.

కాలకృత్యాలన్నీ యంత్రవతుగా ముగిశాయి.

తొమ్మిది గంటలయింది. రంగనాధం కండువా భుజాన వేసుకుని బయలుదేరాడు. ఎక్కడకూ అని అడగాలనిపించలేదు రాజ్యలక్ష్మికు.

నిజానికి అలా అడిగివుంటే ఏమీ చెప్పలేక పొయ్యేవాడే రంగనాధం. ఇంట్లో నిలవలేక, ఆ ఘోర నిశ్శబ్దాన్ని తట్టుకోలేక అట్లా ఏ ఆలోచనా లేకుండానే బయటపడ్డాడంతే.

ఇల్లు వదిలినా ముసురుకుంటున్న ఆలోచనల్ని తప్పించుకోలేకపోయాడు. కాని త్వరగానే ఓ నిర్ణయానికి వచ్చి కేశవరావుగారి కలప అడితీకేసి నడిచాడు.

(ఇంకా వుంది)

స్టైలుగా



అవును, మీరు కూడా స్టైలుగా, అందంగా
వుండగలరు. మాంఛియర్ టెరీన్*
కాటన్ సూటింగ్‌లు మరియు దావరీన్ టెరీన్
కాటన్ షర్టింగ్‌లలో—సల్వార్-కమీజ్
సూట్స్‌కు కూడా అనువైనవి. కనులకు ఇంపైన
రంగులు. చక్కటి మడత. అందుబాటైన ధర.

దావణగేరె
ఫ్యాషన్ వస్త్రములు.

ది దావణగేరే కాటన్ మిల్స్ లిమిటెడ్,
హనుమంతప్ప బిల్డింగ్స్, చిత్రదుర్గ రోడ్, దావణగేరే-577 002
షో రూమ్: కావేరి భవన్, బెంగళూరు-560 009.
దాజిబాన్ పేట్, హుబ్లి 580 020. చిత్ర దుర్గా రోడ్, దావణగేరే 577 002.


*టెరీన్— కాఫీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

TA/DCM/C/3/TEL

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]


మహాబలుడు దారాసింగ్ అంటున్నారు:
“బలంగా ఎదగండి, న్యూట్రమూల్
మొనగాడవండి.”
DARA SINGH
ప్రసిద్ధ మల్లయుద్ధ వీరుడు
దారాసింగ్ అభిమానాన్ని
న్యూట్రమూల్ చూరగొందంటే
ఆశ్చర్యం ఏముంది! అమూల్
వారి న్యూట్రమూల్‌లో శరీర
ఆరోగ్యానికీ,బలానికీ కావలసిన ఎన్నో
పోషక తత్వాలు పుష్కలంగా
ఉన్నాయి – అతి శ్రేష్ఠమైన మాల్ట్,
రుచికరమైన కోకో, మీగడ కట్టిన
అమూల్ పాలు, శక్తితో నిండిన
ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజ
పదార్థాలు పైగా, న్యూట్రమూల్ రుచి
కూడా అద్వితీయం! ఇవన్నీ కూడా
బోర్న్‌విటా, బూస్ట్, మాల్టోవాల
కంటే ఎంతో తక్కువ ధరకే!
Nutramul
AMUL'S NOURISHING DRINK
daCunha/GCM/43/TL/82
మార్కెట్ చేయువారు.
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్
మార్కెటింగ్ ఫెడరేషన్ లి.
ఆనంద్ 388 001 గుజరాత్


మధుర స్మృతులు కలిగించే ఆనందం...
రోజంతా నిలిచివుండే తాజాతనం

ఘాటాక్షుని డైరీ

నగలకోసం హత్య!

మే పదో తేదీన తమిళనాడుకు చెందిన వీరవ కల్లూరులో 25ఏళ్ల వసంత అనే వివాహిత చెర్లో స్నానం చేసి వస్తూండగా 21ఏళ్ల స్వామి అనే అతను ఆమె మీద పడి కత్తితో గుండెలో రెండు సార్లు పొడిచి చంపి, ఆమె వంటిమీదున్న ఏడువేల రూపాయల నగలు ఎత్తుకు పారిపోయాడుట.

మతకలహాలకి దారితీసిన ఆత్మరక్షణ!

ఏప్రియల్ పదో తేదీన మహబూబ్‌నగర్‌లో మధ్యాహ్నం మూడున్నరకు బి.ఎ. చదువుతూన్న జయరాజు అనే వో 24ఏళ్ల యువకుడు లస్సీ తాగుతూండగా బదర్ అనే అతను కొంతమంది స్నేహితులతో వచ్చి ఆతన్ని ఆట పట్టింపనారంభించాడుట. అతను వారితో తగవు ఎందుకని వెళ్లిపోతూండగా మూకుమ్మడిగా వారంతా అతని మీద పడి, తన్ననారంభించేరుట. బదర్ కత్తితో ఆ జయరాజును గాయపరచేసరికిహ ఆత్మరక్షణ కోసం అతనా కత్తిలాక్కుని బదర్‌ను పొడిచినాడుట. బదర్ అక్కడికక్కడ చనిపోయాడు. జయరాజు అపస్మారకస్థితిలో వెళ్లి పోలీసులకు లొంగిపోతే, వారు ఆతన్ని ఆసుపత్రిలో చేర్చబోయేసరికి వూరి ముస్లిమ్‌లు అంతా చేరి ఆతన్ని చంపేయాలని పోలీసు వ్యానుని ఆపేసరికి వారు వ్యానును మళ్లించి, సాయుధపోలీసులతో మళ్లీ బయలుదేరి, ఆసుపత్రిలో చేర్చి ఆతన్ని ఆ వూళ్లో కాపాడడం కష్టమని తలచి హైదరాబాద్ ఆసుపత్రికిచేర్చారుట. వూరి ముస్లిములంతా కోపోద్రేకాలతో జయరాజు ఇంటిమీద పడి ఆతని తమ్ముడు అబ్రహం లింకను, తల్లిదండ్రులను చావబాది, ఇల్లంతా పాడుచేసి మరీవదిలి పెట్టారుట.

తల్లీ కూతుళ్లని హత్యచేసిన ఇంటి దొంగలు!

మద్రాసుకు చెందిన రాధాకృష్ణన్ అనే అతను గత ఇరవైయ్యేళ్లగా ధనం అనే ఆమెను ఉంచుకుని, ఆమెకు తత్ఫలితంగా అయిదుగురు పిల్లలను, వో బంగళాను యిచ్చాడుట. వో ఏడాదిక్రితం రమణి అనే ఆమెను ఉంచుకున్నాడుట. అప్పటికే రమణి ముగ్గురు పిల్లల తల్లట. ఈ రమణిని రాధాకృష్ణన్ ఉంచుకోడం ధనానికసలు ఇష్టంలేకపోయిందట. రాధాకృష్ణన్ దూరపు బంధువు జయకుమారీ సంగతి పసిగట్టి తన స్నేహితుడు లింగస్వామితో కలసి ధనం ఇంట్లో మకాంవేసి, రమణిని రాధాకృష్ణన్నుంచి వేరు చేస్తామని వాగ్దానం చేశారుట. వాళ్లిద్దరూ ఇల్లంతా పిలుపాలులు చూసుకుని ఒక రోజు ఇంట్లో ధనం, ఆమె కూతురు మల్లిక ఉన్నప్పుడు హటాత్తుగా వారిరువురిమీదా పడి, వారిని దారుణంగా హత్యచేసి, వారి వంటిమీద నగలూ, ఇంట్లో నగదు మొత్తం పదిహేనువేలరూపాయల కిమ్మత్తు చేసే వాటితో పారిపోయారట. కర్ణాటకకు చెందిన కొళ్లేగల్‌లో వీరిద్దరూ పోలీసులకు దొరికారట. మద్రాసు న్యాయస్థానం వీరిరువురికీ మరణ శిక్ష విధించిందట. ఇద్దరూ లోగడ విడిగాను, జంటగాను కొన్ని నేరాలు చేసినవారేనట. కొళ్లేగల్‌లో కొన్నాళ్ల క్రితం స్థిరపడ్డారట.

40 మించి జనాభాను భరించలేని గ్రామం!

జావాకు చెందిన దేజబు అనే వూరిలో గత కొన్ని వందల ఏళ్లగా జనాభా నలభయివుండేనట. నలభై ఒకటవ వ్యక్తి వూరి జనాభాలో చేరకుండా ఆ వూరివారు వూరును కాపాడుకుంటూ వస్తున్నారట. ఆ వూరికి ఎవర్నీ రానివ్వరట. వూరిలో ఒకర్ని ప్రముఖుడుగాఎన్నుకుంటారట. ఎవరైనా చనిపోయేలోగా ఎవరికైనా పిల్లో, పిల్లాడో పుడితే ఆ పసికందు ప్రాణమైనా సరే తీసేసి, ఆ వూరి సంఖ్య నలభైగా మిగిల్చే అధికారం ఆ వూరి ప్రముఖునికి ఉందట— ఏడిసినట్టుంది! కొత్తగా పుట్టిన పసికందును చంపేకన్నా చావసిద్ధంగా ఉన్న ఏ ముసలాణ్ణయినా తెగెయ్యొచ్చుకదా! ముసలాడయితే అడుగుతాడు, పసికందయితే అడగలేదనేకదా ఈ పద్ధతి?

కాబోయే డాక్టర్లు తెల్సుకోవాల్సిన విషయాలు!


ఉస్మానియా విశ్వవిద్యాలయపు మెడికల్ ఫైనలియర్ వోరల్ పరీక్షలలో—హిప్పీలనగా ఎవరు? వారు ఎచట ఎక్కువగా ఉందురు? అనీ, గబ్బర్ సింగ్ (షోలే సినిమా విలను) ఎవరు! అతనిమీద మీ అభిప్రాయమేమి? అని ప్రశ్నించారని లోక్‌దళ్ మెంబరు మిస్టర్ జనార్ధనరెడ్డి వాపోయారట!

క్రొత్తరకం నిరసన ప్రదర్శన!

త్రివేంద్రం (కేరళ) సెంట్రల్ రైల్వేస్టేషను క్యారియేజు, వేగనులకు చెందిన పనివారికి గత మూడేళ్లగా యూనిఫారంగానీ, బూట్లుగానీ ఇవ్వనందుకు పనివారు కినుక వహించి, వారిలో వో ఇరవై మంది కేవలం 'లోపల లాగూలు'మాత్రమే వేసుకుని, చొక్కాగానీ, బనీనుగానీ లేకుండా పనిలోకి వెళ్లి తమ నిరశనను తెలియజేశారట.

తండ్రీ కొడుకుల హత్య!

కుటుంబ కలహాల కారణంగా ఏప్రిల్ 22వ తేదీ మార్కాపురంలో పట్టపగలు నట్టనడి రోడ్డుమీద పచ్చిపాల పెద్దన్న అనే 60ఏళ్ల అతనిని గంగయ్య అనే అతను పొడిచి,చంపేశాడుట. అతని కొడుకు బక్కయ్యకీ విషయం తెలిసి, పోలీసులకు రిపోర్టివ్వడానికి వెళ్తూండగా గంగయ్య అతన్ని ఆపి, కత్తితో గుండెల్లో ఒకే ఒక పోటు పొడిచి, చంపేశాడుట.





అంతరార్థం

'ముద్దంశెట్టి'

వేడివేడిగా వున్న 'టీ' ని వూదుకుంటూ తాగుతున్నాడు కూర్మారావు.

"మీ అమ్మని యిక్కడికి తీసుకొచ్చి మావాఁ..." మెల్లగా అంది కూనమ్మ.

భార్య యిలా అనడం, ఒక్కసారి ఆశ్చర్యం కలిగించింది కూర్మారావుకి. ఆమెకేసి అదోలా చూశాడు. 'తాను కలగనడం లేదుకదా...? అనుకున్నాడు క్షణంపాటు. కలకాదని, తాగుతున్న వేడి 'టీ' గుర్తు చేసింది.

కూర్మారావు అంతగా ఆశ్చర్యపోడానికి కారణం లేకపోలేదు. ఇప్పటికి అయిదేళ్లయ్యింది - తానీ వూరొచ్చి... తనకి పెళ్ళయి; ఒక్కరోజు కూడా అత్త విషయం కూనమ్మ ప్రస్తావించలేదు సరిగదా, యెప్పుడైనా ఆమె ప్రస్తావన వస్తే ఛరున ఒంటికాలు మీద లేచేది. అటువంటి కూనమ్మ, అత్తని తీసుకురమ్మని చెప్తూ వుండటం, ఆశ్చర్యం కలిగించక మరేమవుతుంది ?

"ఏటే కూనా, యియ్యాల అర్థాంతరంగా నీలో మారుపొచ్చేసిందేటి ? ఆఁ..."అన్నాడు సూటిగా ఆమె మొహంలోకి చూసి.

"నీకు యేలాకోలంగా వుంటాది గాని, నాను సెప్పినట్టు సెయ్యిమావాఁ ! నానేం సెప్పినా, యేంసేసినా, దానికేదో అర్థముంటాది..." కాస్తంత విసుగ్గా అంది కూనమ్మ.

కూర్మారావు, టీ తాగడం ముగించి, గ్లాసుని పెళ్ళాం చేతికందించాడు.

"అసలిసయం యేటో నాతో సెప్పకూడదేటి ? ఇన్నిరోజులూ మా అమ్మ మీద లేని పేమ, యిప్పుడొచ్చేసినాదేటి ?" అన్నాడు.

కూనమ్మ, మొహం చిట్లించుకుంది. మొగుడెప్పుడూ యిలా నిలదీసి అడిగిన రోజు యింతవరకూ లేదు. ఈ రోజేమిటి చెప్మా యిలా అడుగుతున్నాడు? ... అని మనసులో అనుకుంది.

"అబ్బబ్బ ! నీతో యిదే సిక్కు మావాఁ ... అన్నింటికీ ఆరాలు తీస్తావు. నా నేం సేసినా, మన మంచికి, మన పిల్లల మంచికే సేత్తాను కదా" విసుగ్గా అంది.

"ఏటే ఆ మంచి నే నాను తెల్సుకోకూడదేటి ?"

"మీ అమ్మ బాగా డబ్బు యెనకేసిందట! వడ్డీలకి అప్పులిస్తందట కూడా. ఆమెని మనం తీసుకొచ్చి కొద్దిరోజు లాదరించినామనుకో. లోకమూ మెచ్చుకుంటుంది ... మీ అమ్మ మురిసిపోద్ది. ఆమెని మెప్పించి, మనసు మార్చి, ఆమె దగ్గరున్న డబ్బు చేజిక్కించుకున్నామనుకో ! ... సక్కటి దుకాణం పెట్టుకోవచ్చు. దాంతో మనం పెద్దోలమై పోవచ్చు. మన అదురుష్టవేఁ మారిపోద్ది" అంటూ తన మనసులోని మాట చెప్పింది కూనమ్మ.

పెళ్ళాం ఆలోచన బాగా నచ్చింది కూర్మారావుకి..

"అదా సంగతి ? నీ బుర్ర మా గొప్పదుమనే ఉందే కూనమ్మా సరే! ఎల్లి తీసుకొత్తాలే" అన్నాడు.

కూనమ్మ, తృప్తిగా ముసి ముసిగా నవ్వుకుంది. ఆమె మెదడులో యేవేవో ఆలోచనలు అప్పుడే స్వైరవిహారం చేస్తున్నయ్

* * *

కూర్మారావు తల్లి, ఎరకమ్మ. ఎరకమ్మ మొగుడు చనిపోయేసరికి, కూర్మారావు వయస్సు సుమారు పదిహేనేళ్ళు. వాణ్ణి ఎరకమ్మ, ఆ యింటా, యీ యింట అంట్లు తోముకుని పెద్దవాణ్ణి చేసింది. ఆమె పన్జేస్తుండే ఓ ఇంటి యజమాని ధర్మమా అంటూ, కూర్మారావుకి పక్కవూరి ఫ్యాక్టరీలో ఓ చిన్న వుద్యోగం దొరికింది. ఉద్యోగం దొరగ్గానే, వాణ్ణో ఇంటివాణ్ణి చేసెయ్యాలనుకుంది, ఎరకమ్మ. ఆ మరుసటి సంవత్సరమే కొడుక్కి పెళ్లి చేసింది.

కూనమ్మ సంసారానికి వచ్చిన తక్షణం ఆ ఇంటి వాతావరణమే మారిపోయింది. ఎరకమ్మని దూరంగానే వుంచింది. 'నా' అనే భావం, ఆమెలో బాగా జీర్ణించుకుపోయింది. ఫలితంగా, ఫ్యాక్టరీ వున్న వూళ్ళోనే కాపురం పెట్టింది. ఎరకమ్మ గురించి ఆమె ఆలోచించనే లేదు. ఆమె వున్నచోటనే వుండాలని తీర్మానించింది.

అనుకోని యీ పరిణామానికి, వీరకమ్మ విచారించలేదు. కొడుకూ, కోడలు సుఖంగా జీవితాన్ని నడపడమే ఆమె కాంక్షించింది.

వీరకమ్మ, యెప్పటిలానే అంట్లు తోముకుని, జీవితాన్ని గడుపుకొస్తుంది. తనపొట్ట పోషించుకోవడం, ఆమె కెప్పుడూ సమస్య కాలేదు. అయితే యెటొచ్చీ కొడుకూ, కోడలూ తన కళ్ళ ముందు లేరనే బాధ మాత్రం ఆమెని అప్పుడప్పుడూ కలవర పరుస్తూ వుండేది

* * *

కొడుకు వచ్చి, తనతోపాటు వచ్చేయమని ఆహ్వానించడం, వీరకమ్మకి నిజంగా ఆశ్చర్యమే కలిగింది. "ఇన్నాళ్ళూ లేనిది, హఠాత్తుగా కొడుకూ, కోడలులో యీ ఆప్యాయత యెలా పుట్టుకొచ్చింది" అన్నదే అర్థం కాని విషయ మయ్యింది.

"మీరు కులాసాగా వుంటే, అంతేచాలురా అయ్యా! నా నక్కడికి రావాలేటి చెప్పు! ఇక్కడ నాకు బాగానే వుందిగా!" అంది, వీరకమ్మ.

"అదంతా నాకు తెలవదు. మీ కోడలు నన్ను తీసుకొచ్చేయమంది అంతే!" మారాం చేసినట్టుగ అన్నాడు, కూర్మారావు.

"దానికి నామీద అంత పేమ పుట్టేసిం దేంటా?" అంది వీరకమ్మ, ఆదోలా కొడుక్కేసి చూస్తూ.

కూర్మారావు లోలోన గతుక్కుమన్నా, వెంటనే సరు కున్నాడు.

"అదేం మాటే అమ్మా? నువ్వంటే దానికి వల్లమాలిన అభిమానమేనే... యెటొచ్చీ నాను సంపాదిత్తుంది, అందరికీ సాల్దని, యిన్నాళ్ళూ పిల్చేదు మరింక నువ్వేమీ అడ్డు సెప్పకండా బైలుదేరుమీ..." అన్నాడు కూర్మారావు, యింక వాదోపవాదాలు అనవసర మన్నట్టు.

కొడుకు అంత దీర్ఘిగ చెప్తుంటే, తాను వెళ్ళకపోవడం, బాగుండదనిపించింది, వీరకమ్మకి తాను కొడుకు దగ్గరి కెళ్ళి పోతున్నట్టు అందరికీ చెప్పింది, యెంతో వుత్సాహంతో; వాళ్ళూ ఆనందించారు. కొడుకు దగ్గరికి తల్లి వెళ్ళిపోతూంటే, ఆనందించరూ మరి: అది తెగని బంధం!

కొడుకుతోపాటు బయలుదేరింది వీరకమ్మ.

* * *

కూనమ్మ అత్తని చూడంగానే వుట్టి

అంతరార్థం

పడుతూన్న ఆప్యాయతతో, ముందుకొచ్చి ఆహ్వానించింది. తన కోడలు బాగా మారి పోయిందనుకున్న ఎరకమ్మ తృప్తిగా నవ్వుకుంది.

"బాగున్నావే కూనా!" కుశల ప్రశ్న వేసింది ఎరకమ్మ.

"ఏదో యిట్టా వున్నాం అత్తమ్మా! నువ్వు మా దగ్గర లేకపోతే యేటోలా వుంటంది. అందుకే మీ అబ్బాయికి సెప్పినాను, నిన్ను వెంటనే తీసుకొచ్చేయమని .." అంటూ పీట తెచ్చివేసింది కూచోమన్నట్టు.

ఎరకమ్మ కూచుంది కూర్మారావు తల్లి పెట్టెని లోపల పెట్టేశాడు

"ఇడిగోనే నీ మనవడు..." అంటూ చాపమీదున్న కొడుకుని తెచ్చి, తల్లి కి అందించాడు కూర్మారావు.

ఎరకమ్మ వాత్సల్యపూరితంగా మనవణ్ని యెత్తుకుని, ముద్దుల వర్షం కురిపించింది "ఒరే కూర్మం, నువ్వు తెచ్చి చూపించక పోతే నా, యీణ్ని సూడ్డానికి నానే వచ్చేసి నా నా!" అంది నిష్ఠూరంగా

కూర్మారావు మరేం మాట్లాడలేదు. విజానికి - యేం చెప్పగలడు?

"లెగత్తమ్మా, అన్నం తిందువుగాని..." అంది కూనమ్మ

"తొందరేటి లేయే.. అందరం ఒక్కసారే తిందాం..." అనేసి, మనవణ్ని ఆడిస్తూ కూచుంది ఎరకమ్మ.

కూర్మారావు వీధిలోకి వెళ్ళాడు

* * *

వారం రోజులు గడిచాయి

ఓరోజు రాత్రి భోజనాలయ్యాక ఎరకమ్మ, కూర్మారావు, కూనమ్మ బైట మంచం వేసుక్కూచున్నారు

వాతావరణం నిశ్శబ్దంగా వుంది

"సెప్పు మావా.." అంది కూనమ్మ


"నువ్వే సెప్పు..." కూర్మారావు అన్నాడు.

ఆ చెప్పదల్చుకున్నదేమిటో ఎరకమ్మకి అర్థం కాలేదు.

"ఏట్రా అది...?" కొడుక్కేసిచూస్తూ అడిగింది, ఎరకమ్మ.

మొగుడు సరిగ్గా చెప్పలేడని, తనే అందుకొంది కూనమ్మ.

"ఏంలేదత్తమ్మా! మరేటంటే, మీ


బట్టలన్నీ
ఉతికేందుకు
కీ డిటర్జెంట్ పౌడర్ కన్న
మరింత
మంచిదేది?
కొత్తది! మెరుగు పరచబడింది!
కీ
అంతేకాదు,
ఇంకా దీని ధర
యితర ప్రముఖ
డిటర్జెంట్ల కన్న
30% తక్కువే!
New Super Action
KEY
BLUE DETERGENT WASHING POWDER WITH 30% EXTRA POWER
NOW! IMPROVED FORMULATION
ఈ మెరుగుదలలు చూడండి!
ఇప్పుడు కీ మరింత సమృద్ధిగా నురగ నిస్తుంది.
ఇప్పుడు కీ బట్టలకు మరింత తెల్లదనాన్ని, తళతళను ఇస్తుంది.
గోద్రెజ్
ఉత్పాదన
అందరికీ కనిపించే ఆ అదనపు తెల్లదనం. తళతళ-కొత్త, మెరుగు పరచబడిన కీ లో
CHAITRA-G-167 TEL

అంతరార్థం

అబ్బాయి యేదేనా దుకాణం పెడతావంటు న్నాడు. తెచ్చుకున్న జీతపురాళ్ళు సాల్టంలేదు, రోజులు మండిపోతున్నాయిగదా! ఓ చిన్న 'టీ' దుకాణం పెట్టుకోవాలన్నా డబ్బుండాలి మువ్వో అయిదొందలు సాయం చేసినావంటే, కొన్నాళ్ళుపోయాక, యిచ్చేత్తాం" అసలు విషయం వెళ్ళగక్కింది కూనమ్మ.

"ఔనమ్మా! నీ డబ్బు పువ్వుల్లో పెట్టి యిచ్చేత్తామే" భార్య మాటలకి తాళం వేశాడు కూర్మారావు.

వీరకమ్మ, విస్తుపోయింది. ఆ చీకట్లో ఆమె ముఖ కవళికలు యెవ్వరూ గమనించ లేదుగాని, ఆ ముఖంలో రంగులు మారినయ్. తన దగ్గర డబ్బెక్కడిది? అసలు తన దగ్గర డబ్బుందని యెవరు చెప్పారు?... అనుకుంది మనసులో. ఇప్పుడామెకి అర్థమయ్యింది, తనని తీసుకురావడానికి గల కారణం యేమిటో... తనంటే యింత అభిమానాన్ని యెందుకు ఒలకబోస్తున్నారో ...నిజంగా ఆమెకెంతో బాధ కలిగింది.

"నా దగ్గిర డబ్బుందని యెవరు చెప్పినారు కూనా? అదీ అయిదొందలా? అయిదు రూపాయిల్లేవు ..అయినా, నాకెట్టా వస్తుంది డబ్బు చెప్పు? పదిళ్ళలో పని చేసుకుంటున్నా గాబట్టి, వస్తుండకండా గడిపేత్తన్నాను. కావాలంటే, నా పెట్టె, సూసుకో" అంది వీరకమ్మ, కనుబొమ్మలు ముడుస్తూ.

కూనమ్మ మొహం యెర్రబడ్డం, వీరకమ్మగాని, కూర్మారావుగాని ఆ చీకట్లో చూళ్ళేదు. "అందరూ చెప్తుంటే, ఔనేమో నన్కున్నా... అయినా, నువ్వెందుకిత్తావులే మాకు..." అనుకుని చిరబుర లాడుతూ లోపలికి వెళ్ళిపోయింది కూనమ్మ.

కొంపేదో మునిగిపోయినట్టుగా, కంగారుగా పెళ్ళాం వెంట నడిచాడు కూర్మారావు.

ఆ రాత్రి, వీరకమ్మ ఆరుబైటే పడుకుంది. మనుషుల తత్వాలకి, డబ్బుకి యెంత అవినాభావ సంబంధ ముందో అప్పుడర్థం చేసుకుందామె.

* * *

తెల్లవారింది.

వీరకమ్మని పురుగును చూసినట్టు చూడ్డం ప్రారంభించింది కూనమ్మ.

> **మీ జాతి**
>
> 'అమీరువో
> గరీబువో
> నాక్కావల్సింది లాభం'
> అనేవాడు దోపిడీ దారుడు.
>
> 'మిత్రుడవో
> శత్రువువో
> విన్నాదుకోవటం నా ధర్మం'
> అనేవాడు త్యాగధనుడు.
>
> 'లాభమూ వద్దు
> త్యాగమూ వద్దు
> నేను బాగుంటే నా కదే చాలు'
> అనేవాడు స్వార్థ పరుడు
>
> — దొడ్లంకి వెంకటారావు

కూర్మారావు సంగతి చెప్పనవసరమే లేదు. పెళ్ళాం చేతిలో కీలుబొమ్మ ఏం చెయ్యగలడు? ఇంక, ఇక్కడ ఒక్క క్షణం వుండ బుద్ధి పుట్ట లేదు వీరకమ్మకి

"ఒరయ్యా! నా వెళ్ళిపోతానా" అంది కొడుకుతో.

"మధ్యాన్నం పన్నెండింటికి ఒస్తుంది ... ఎల్లిపో" అన్నాడు కూర్మారావు. కూనమ్మ వుండమనేం చెప్పలేదు.

వీరకమ్మ, బరువుగా ఓ నిట్టూర్పు విడిచింది తాను డబ్బు తీసుకురాకపోవడం మంచిదే అయ్యింది లేకుంటే, రెంటికి చెడ్డ రేవడిలా తిరిగివెళ్ళాల్సి వచును .. తాను గుడిసె వేసుకున్న యింటావిడ చెప్పిందే నిజమయ్యింది.. అనుకుంది మనసులోనే.

"వస్తానా! కూనా ... వస్తానే ..." అని యిద్దరికీ చెప్పింది.

"ఎల్లిరా .." అని కూర్మారావు అన్నాడు గాని, కూనమ్మ మౌనంగా వుండిపోయింది.

"చంటోడికి మంచి జుబ్బా యేదన్నా తీసుకోరా" అంటూ బొడ్లోంచి సంచి తీసి, అందులోంచి అయిదు రూపాయిలు తీసి కొడుక్కిచ్చింది.

ఆ మధ్యాహ్నం బస్సుకే వెళ్ళిపోయింది వీరకమ్మ. కొడుకు, కోడలు తన పట్ల చూపిన ప్రవర్తనకి ఆమె హృదయం గాయపడింది. అయినా, యేంచెయ్యగలదు? పలుగురికీ చెప్పుకోలేదు. మనసులోనే కుమిలిపోయిందా తల్లి!

వంటలు

టాఫీలు

కావలసిన వస్తువులు : కొబ్బరికాయ—1, చిక్కని పాలు - అర లీటరు, పంచదార — అర కిలో, నెయ్యి - 100 గ్రా., బాదం పప్పు - 50 గ్రా., చారపప్పు 50 గ్రా

చేయు విధానము : కొబ్బరికాయను కోరి వేడినీరు పోసి గట్టిగా పిసికి శుభ్రమైన తెల్లని బట్టలో వడకట్టి పాలు తీయాలి. ఎన్ని వస్తే అన్నీ తీయాలి. వాటిని ఒక స్టీలుగిన్నెలో పెట్టి ఒక ప్రక్కగా ఉంచుకోవాలి. బాదంపప్పు, చారపప్పులను మూడు గంటలు నానబెట్టి, పొట్టు వలిచి, శుభ్రంగా కడిగి మెత్తగా రుబ్బాలి ఈ ముద్ద అర లీటరు పాలలో కలిపి, ఈ మిశ్రమంలో కొబ్బరిపాలు కలిపి విశాలమైన స్టీలు గిన్నెలో పోసి, (కిలం పట్టని పాత్ర మరేదైనాకూడా వాడవచ్చును) కుంపటి వెలిగించి, సన్నని సెగ మీద ఈ పదార్థాన్ని కోవా చేసేప్పుడు కలిపేటటు, అడుగంటకుండా కలుపుతూ ఉండాలి. కోవాలా అయ్యాక నెయ్యిపోసి మళ్ళీ పది నిముషాలు తిప్పాలి. నెయ్యి స్వీటులో పూర్తిగా యింకిపోవాలి! అప్పుడు స్టీలు పళ్ళానికి కొద్దిగా నెయ్యి రాసి, సమంగా ఈ పదార్థాన్ని పరిచి డైమన్ షేప్ ముక్కలుగా చల్లారాక కోయాలి. పళ్ళానికి నెయ్యి రాయడంవల్ల సులభంగా ఊడి వస్తాయి. కొబ్బరి, పాలు, నెయ్యి, పప్పులు వాడటంవల్ల పోషకాహారపు విలువలు ఎక్కువగా ఉంటాయి. పిల్లలకు చాలా బాగుంటాయి. జబ్బు చెయ్యవు ఒకరోజు కొద్దిగా శ్రమపడితే వారం పది రోజులు నిలవ ఉండే టిఫిన్ తయారవుతుంది ఎక్కువ చేసుకోవాలంటే పై కొలతల ప్రకారం సరుకులు పెంచుకోవచ్చు.

— డి. విజయలక్ష్మి.

మామిడి హల్వా

కావలసిన వస్తువులు : బియ్యం — అర కేజి, మామిడిపళ్ళు — నాలుగు, నెయ్యి — పావుకేజి, ఏలకులు, జీడిపప్పు — తగినంత, పంచదార — రెండు గ్లాసులు.

తయారుచేయు విధము : బియ్యాన్ని బాగా నానబెట్టి, మెత్తగా రుబ్బుకోవాలి. పంచదార తీగపాకం పట్టి అందులో రుబ్బిన బియ్యం వేసి బాగా కలియబెట్టాలి మామిడి పళ్ళ రసాన్ని వడగట్టి అందులో వేసి, నెయ్యి పోసి అడుగంటి పోకుండా బాగా కలియబెట్టాలి. వెడల్పాటి గిన్నెకు కాస్తంత నెయ్యి రాసి, అందులో ఈ మిశ్రమాన్ని వేసి సమంగా సర్దాలి. ఏలకులపొడిని, జీడిపప్పును దానిపై చల్లి, చల్లారాక వచ్చిన సైజులలో కోయాలి. పంచదార ఎక్కువ కావాలనుకునే వారు ఎక్కువగా వేసుకున్నా ఫర్వాలేదు.

—షాజాద్



ఊరు ఊరంతా ఒకటే అట్టుడికి పోయినట్టుడికి పోయింది!

నెల కిందట చచ్చిన అదెమ్మ దెయ్యమయి కోడలి మీద వాలిందిట! ఎక్కడ ఇద్దరు అమ్మలక్కలు కలిసినా ఇదే ప్రస్తావన!

"బతికుండగా కోడల్ని పీడించింది చాలక చచ్చాక కూడానా?!"

"దానికేం తీరనికోరికలుండిపోయేయో?"

"మనవడ్ని కనమంటోంది!"

"బతికున్నాళ్లూ కొడుకుని కొంగున కట్టుకుందే! సరిగా కాపరం చెయ్యనిచ్చిందా పాడా?!"

"అమ్మ పక్కనే పడుకొనేవాడు అడారి వెధవ! కూచో అంటే కూచో! నిల్చో అంటే నిల్చో!"

"అందుకే పిల్లా పీచూ లేకుండా తగలడింది దాని కాపరం! పాపం!"

"ఇప్పుడు దెయ్యమై కనూ అంటే కనడానికీ, ఒద్దూ అంటే మానడానికీ యిదేమన్నా గారడీనా?" ముసి ముసి నవ్వులు నవ్వింది యువతి—

"బాగా చెప్పేవ్! ఐనా అందరూ నీ వంటి అదృష్టవంతురాళ్లే ఉంటారా? మొగుడి గాలి తగిలేసరికి చాలు, కొడుకు నెత్తుకుంటున్నావ్?" యోగ్యతా పత్రం ఇచ్చింది మరొకామె.

"పిల్లల్ని కనడమూ ఒక గొప్పేనా? ఆపేయండి మహాప్రభో అని మొర పెట్టుకుంటే ఈసారి విన్నారు!" అన్నది పిల్లల కోడి సిగ్గు పడుతూ.

ఓ పెళ్ళి కాని పిల్ల అడిగింది... "అమ్మ వను వెళ్ళనివ్వలేదు! ఆదెమ్మ దెయ్యం ఎప్పుడు వాలో ఇదిట కనకంమ్మీద?"

"మఘ్య చూడలేవు పిల్లా! అదెప్పుడు వాలిందో చెప్పి వాల్తుందా? ఇంక, వాలిన దగ్గర్నించి ఒక ఊపు ఊపేస్తుంది కదా! మంచి ఆరోగ్యంతో పిట పిట లాడుతోంది కాబట్టి కనకం కాచుకో గలుగుతోంది! ఇంకొకరైతే చద్దురు ఈ పాటికి!"

"ఆ ఇంటి మీద నిఘా వేసిందిట దెయ్యం! అర్ధరాత్రి తెల్లటి ఆకారం అక్కడ తిరగడం ఎందరో చూసేరు!"

"అమ్మబాబోయ్! నా కగపడితే గుండాగి చస్తాను!"

"ఓ ఆదెమ్మోయ్! నీకో దండమమ్మా! చచ్చేవ్! స్వర్గానికి పోకుండా ఇక్కడెందుకే మమ్మల్ని పీక్కుతింటున్నావ్? నీ కోడలేం చేసిందే పాపం! నువ్వు నీ కొడుకు పుట్టగానే ముండమోసేవని చెప్పి, నీ కోడల్ని మొగుడుండగానే ముండమోపిని జేసేవ్ కనక పోతే దాంది తప్పా! వదిలి పెట్టావమ్మా వదిలిపెట్టి! కంటుంది! ఎంతకాలం లేదు! ఇంకా పాతికేళ్ళేగా దానికి!" అంటూ ఓ వృద్ధ సువాసిని రెండు చేతులూ ఎత్తి కనిపించని ఆదెమ్మ దెయ్యానికి మొక్కింది!

మగాళ్ళూ ఇదే చర్చ!

"దెయ్యాలంటే ఇంతవరకూ నమ్మేవాణ్ణి కాను కానండీ ఈ దెయ్యాన్ని చూసాక!" అంటూ ఒకాయన అనగానే...

"ఆదెమ్మ దెయ్యాన్ని చూసేరా?"

"అంటే ఆ వాలడం, ఆ పూనకం! ఓ సారి చూసేక మరి చూడకూడ దనిపించేటంత భయం వేస్తుందంటే నమ్మండి!"

"భయమా?"

"ఆ ఆడకూతుర్ని దెయ్యం పెట్టే అవస్థ చూసి! ఆ ఊగిపోవడం ఏమిటి?! ఆ కేకలూ పెడబొబ్బలూ ఏమిటీ?" మరొహారైతే పదినిముషాలకే సొమ్మసిల్లి పడి పోదురు!"

"భూత వైద్యుడుకి చూపిస్తే బాగుంటుంది!"

"అదీ అయింది! వాళ్ళకీ అంతు పట్టడం లేదు పుంజాలు తెంపుక పోతున్నారు! అదేం దెయ్యమో ఏమో?!!"

* * *

రాత్రి పది గంటలయింది - ఊరు మాటుమణిగింది.

వంటిల్లు కడిగి, ఎక్కడి సామానక్కడ ఎత్తిపెట్టి, తన గదిలోకి వచ్చింది కనకం. ఇంటో వాడే చీర విప్పేసి పువ్వులు, పువ్వుల ఫుల్ వాయిల్ చీర కట్టుకుంది పలచటి రవిక తొడిగింది లోన బ్రాసరీ లేకుండా.

పోత పోసిన బంగారు విగహంలా మెరిసి పోతూ ఉన్నా ముఖానికి పౌడర్ తేలిగ్గా అద్దింది

చేపల్లాంటి ఆమె కళ్ళకి కాటుక అవసరం ఏముంది? ఐనా కాటుక పెట్టుకుంది-

జడలో మల్లెపూలు, మరువం, దవనం కలిసిఉన్న దండని ముడుచుకుంది ఉండగా చుట్టి.

అదయ్యాక అద్దంలో తన రూపాన్ని చూసుకుంది ఏమా అందం! ఏమా రూపం! తన అందం చూసుక తనకే కళ్ళు మిరుమిట్లు గొలుపు తున్నాయే! ఒక్క లిప్తకాలం ముఖంలో విషాదం, వెనువెంటనే ఆనందం—

పక్కనున్న పడక గదిలోకి వెళ్ళింది ఈ గది మూసి—

పడక గదిలో డబల్ బెడ్‌మీద నూకారావు గుర్రు పెట్టి నిద్రపోతున్నాడు - భర్త పడుకున్న మంచంమ్మీద కూర్చుంది కనకం. అతడి మీద చెయ్యి వేసి కుదిపింది - ఆమె ఆరోగ్యమైనది, బలమైనది ... ఒడ్డూ పొడుగూ ఉన్నది ... అతడు ఆమెకన్న ఒక అరంగుళం పొట్టి! సన్నగా పీలగా ఉంటాడు —అందువల్ల ఆమె కుదుపుకి ఊగిపోయేడు—

"ఏమండోయ్ శ్రీవారూ! అప్పుడే అంత నిద్దా! ఇంకా పదైనా కాలేదు?" అంది గోముగా అతడి మీదకి వాలి, అతడి గుండెలకి తన వక్షాలని ఆన్చి, బుగ్గకి బుగ్గ తగిల్చి—

నూకారావు, కళ్ళు విప్పబోయి, విప్పలేక, "ఏంగొడవ! పడుకుందూ!" అంటూ మగతగా అని ఇటు నించటు తిరిగి పడుకున్నాడు!

కనకం నిట్టూర్చింది - కాని ప్రయత్నం మానలేదు - చేతులు అతడి చుట్టూ కోమలంగా వేసి, అతడ్ని తన కౌగిలిలోకి తీసుకుంది-"అప్పుడే ఏం నిద్దండీ బాబూ! మీ అమ్మ బతికున్నప్పుడెలానూ లేదు! ఈ ఈ గది తలుపులు ఆవిడగారు ఎప్పుడూ ముయ్యనివ్వలేదు! గుమ్మం ముందే చాప పరుచుక పడుకొనేది! ఆవిడ కాపలా ఇంక లేదు! ఇవాళన్నా పెళ్ళాం మొహం ఎలా ఉందో చూడండి!" అంటూ అతడి పెదవుల్ని తన పెదవుల్తో మూట్టుకుంది—

పాతరోజులొక్కసారిగా గుర్తొచ్చేయామెకు!

* * *

దెయ్యం

లేక లేక కలిగిన సంతానం నాకరాజు ఆదెమ్మకు! నెల రోజుల పసికందు ఏలిక పిల్లిలా ఉండేవాడుట - పోతాడని భయపడింది — బతికేడు. కాని నలికిసరంలా ఉండేవాడుట. పులిపాలు తెప్పించి, ఏవో మందులూ మాకులూ నూరించి పట్టింది. బతికేడు కాని ఎప్పుడూ ఏదో ఓ రోగమే. నూకాలమ్మకి మొక్కుకొని, నూకారావని పేరు పెట్టింది. పేరుకు తగ్గట్టు నూకలానే ఉండేవాడు.

ఐదో ఏడు వచ్చేసరికి హటాత్తుగా ఆదెమ్మ భర్త గుండెపోటొచ్చి స్వర్గస్తుడవడంతో, ఆమెకీ లోకంలో ఈ పసికందూ, రెండతస్థుల ఇల్లూ, పాతిక ఎకరాల మాగాణి మాత్రం మిగిలింది! ఇల్లు కింద భాగం అద్దెకిచ్చి మీద భాగం తనుంచుకుంది ఇంటద్దె, భూమి శిస్తులతోను ఇల్లు గడిచేది. కొడుక్కి విద్యా బుద్ధులు చెప్పించి, స్వయంగా కొడుకు ఆలనా పాలనా చూసేది. ఒక్క క్షణం వదిలేది కాదు. ఎం. ఏ. చదువుకి తనూ కొడుకుతో పాటే విశాఖపట్నం వెళ్ళి ఇల్లు అద్దెకు తీసుకుని వుంది. అమ్మని చూడలేకపోతే క్షణమన్నా ఉండలేడుట. ఎం. ఏ అయ్యాక ఇక్కడ కాలేజీలోనే హిస్టరీ లెక్చరర్ ఉద్యోగం సంపాదించి పెట్టింది. కాని...

కొడుక్కి పాతికేళ్ళు వచ్చినా పెళ్ళి సంగతెత్తదు! ముప్ఫయి ఏళ్ళు మీదపడ్డా ఎత్తదు! "ఏం ఆదెమ్మా? నీ కొడుక్కి పెళ్ళి చెయ్యవా?"

"ఏం ఆదెమ్మా! మనవడ్ని ఎత్తుకోవాలని లేదేంటి?" "మాకోబూరిముక్క పెటవా?" ఇలా ఇరుగు పొరుగు అమ్మలక్కలు పొడుచుక తినగా తినగా సంబంధం గురించి గాలించడం ప్రారంభించింది.

ఎన్నో ఆంక్షలు! పిల్ల కాలేజీలో చదివి ఉండరాదు. తెల్లగా ఉండాలి. అందంగా వుండాలి. కొడుకున్న ఎత్తుగానూ, బలంగానూ ఉండరాదు! వారికి ఆస్తిపాస్తులుండాలి. దండీగా కట్నం ఇవ్వగలిగిఉండాలి. పిల్ల అమాయకురాలూ, పల్లెటూరి వాళ్ళ లక్షణాలూ కలిగుండాలి. ఎంత వెతికినా కనిపించక మరో ఐదేళ్ళు గడిచిపోయేయి.

నూకారావుకి పెళ్ళి కాకనేపోను! కాని ఓసారి ఆదెమ్మ అమ్మవారి కోవెలకి వెళ్ళినపుడు ఓ కన్య కళ్ళపడింది! సన్నంగా,

లేరు ! లేదు !!

అనుభవానికి
మించిన
గురువు లేరు !
ఆత్మకు మించిన
సాక్ష్యం లేదు !!

— యస్ యస్. రెడ్డి

తెల్లగా, పిండుగా, అందంగా, అమాయకంగా అగుపడిన ఆ పడుచు తన కోడలైతే బాగుణ్ణనిపించింది కొబ్బరికాయ కొట్టగానే వెళ్ళిపోక, ఆపి నీ వెళ్ళిపోనివ్వక. మాటల్లోకి దించి పుట్టు పూర్వోత్తరాలడిగింది. తన కులమే! గోత్రాలూ కుదిరేయి! పదో క్లాసు పరీక్షతో చదువు చాలించింది అమ్మాయి! తండ్రికి వ్యవసాయం వుంది. ఒకే కూతురు, నలుగురు కొడుకులూ. కోనసీమ వాళ్ళది. ఇక్కడ మేనత్త ఇంటికి చుట్టపు చూపుకొచ్చిందిట.

ఆదెమ్మ వెంటనే మంతనాలు జరిపింది. మూడునెలలు తరువాత పాతికవేల కట్నంతో, జావేరితో కనకమహాలక్ష్మి ఈ ఇంట అడుగు పెట్టింది.

*   *   *

కనకం నిట్టూర్చిందిప్పుడు, ఎంతకుదిపినా లేవని భర్తని చూసి!

ఈ ఇంటి కోడలిగా అడుగు పెట్టింది కాని, ఇదొక ఖైదనీ, తన భర్త మానసికంగా ఆమెను పదేళ్ళ పసికందప్పుడు చూసినట్టుగానే చూస్తున్నాడనీ, తాను ఈ ఇంట ఇరుక్కున్న ఒక ఆడ ఖైదీ అని, తన భర్తకి అమ్మముందు వణుకని, నోరూ వాయీ లేని బొమ్మలా ఆమె గద్దించేసరికి ఐపోతాడనీ తెలుసుకొనేసరికి చేతులు కాలిపోయేయి! మరి ఆకులు పట్టుకొని లాభం ఏముంది? ఇన్నాళ్ళకి విముక్తి దొరికింది!!

"లేవండి సార్ లెక్చరర్‌గారూ! ఎప్పుడూ స్టూడెంట్సుకే లెక్చరర్రా? నాకు ఇవ్వండి ఉపదేశాలు!" అతడ్ని కుదిపింది.

లేవక తప్పలేదు నూకారావుకి

దినకార్యాలయ్యాక ఇవాళే మాసిక తద్దినం పెట్టేడు. అలసిపోయి ఉన్నాడు. దానికితోడ పేపర్లు దిద్దడం.

"అలిసిపోయేను కనకం! నిద్రపట్టేసింది!" ఆమె కళ్ళలోకి ప్రేమగా చూస్తూ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. రక్తం కాస్త వేడెక్కగా గట్టిగా పెదవుల్ని ముద్దు పెట్టుకున్నాడు. అంతే...!

ఒక్కసారి బిగుసుక పోయేడు! ఒళ్ళు చవ్వున చల్లారిపోయింది! కాళ్ళూ చేతులూ అతడివి వణకడం ప్రారంభించేయి.

"ఏమిటిది? ఎందుకిలా అయిపోయేరు?" కంగారుగా అందామె.

"అమ్మ! అమ్మ!" గొంతు తడి ఆరిపోగా అన్నాడు. "మీ అమ్మ చచ్చి నెలయిపోయింది. ఇంకా ఎక్కడుంది?"

"అమ్మ చూస్తోంది! నీ వెనకనే వుంది అమ్మ!" భయంతో కరుడుకట్టుక పోయేడు నూకరావు.

చుట్టూ కలయజూసింది కనకం! ఎవ్వరూ లేరు! ఎందుకో జడుసుకున్నాడు! వాళ్ళ అమ్మ ఉంటే వీపు నిమిరేది ఈ ముప్ఫయి ఐదేళ్ళ పసివాడిని! ఆమె అతడ్ని బుజ్జగిస్తూ వీపు నిమిరింది. ఆమె ముట్టుకుంటున్నకొద్దీ మరింత బిర్రబిగుసుక పోయేడు- "నీమీదే వాలిందమ్మ! అమ్మ బాబోయ్!"

"నామీద వాలడం ఏమిటండీ?"

"అమ్మ దెయ్యం! అమ్మా అలా చూడకు! నిన్నెప్పుడూ మరిచిపోనే! నువ్వే నాకు సర్వస్వం! కనకం నాకేమీ కాదు! కనకంని ముట్టుకోను! ఒట్టు అలా చూడకే!" వణికిపోతున్నాడు మానవుడు.

కనకానికి భయం వేసింది లేచినిలుచుంది. ఇరుగు పొరుగు వాళ్ళని పిలుద్దామనుకుంది. కాని వారు మాత్రం ఏం చెయ్యగలరు?

నిలబడింది. బీరువాకున్న అద్దంలో తనని తాను చూసుకుంది! అంతే... ఆమెకు విచిత్రమైన అనుభూతి కలిగింది. ఆమెను చంటి వ్రేళ్ళు తడుముతున్నట్టనిపించింది. తన ఉనికే తనకు గుర్తు రాకుండా పోయినట్టయింది. శరీరం స్వాధీనం తప్పింది. "ఒరేయ్! నూకాలూ!" ఒక్క గావుకేక పెట్టింది!

"అమ్మా!!"అంటూ గజగజ వణుకుతూ ఆమె కాళ్ళమీద పడ్డాడు నూకారావు.

కనకం విలయ తాండవం చేసింది. నూకారావ్‌ని ఫుట్‌బాల్‌ని కొట్టినట్టు కాళ్ళతో కసిదీరా కొట్టింది ఎబోదిబోమని తలుపు తెరుచుక పరుగుతీసేడు నూకారావు క్రింద వాటాలో అద్దెకుంటున్న ఒక సంసారాన్ని, మరో బ్రహ్మచారి యువకుడ్ని కేక వేసి కొచ్చేడు!

వారు మాత్రం ఏం చెయ్యగలరు!?

రెండు గంటల కాలం కనకం ఊగిపోయింది. జోగిపోయింది. ఆమె రవికని చింపేసుకుంది. చీరను తునాతునకలు చేసుకుంది. బొసరి అయినా లేని ఆమె శరీరం మెరిసిపోతూ అగపడగానే, మగాళ్ళని బయటికి పొమ్మనారు. ఆమె నగ్నత్వం ఎవరికీ అగపడలేదు, ఆమె మీది దెయ్యపు భయంకర ఆకారమే కాని!

అలా ప్రారంభం అయింది పూనకం—

* * *

పూనకం ఎప్పుడూ రాత్రే జరిగేది. మొగుడు తన దగ్గర కూచున్నప్పుడే జరిగేది. పూనకం వసొందన్న కొన్ని చిహ్నాల వల్ల గ్రహిసాడు నూకారావు కులాసాగా కనకం మాటలు రువ్వుతుంది. కులుకుతూ సమ్మోహనంగా నవ్వుతూ కాముకతతో నిండినచూపులు విసురుతుంది. జడ ముందుకు విసురుకుంటుంది వక్షాల మధ్యకు పడేలా. పూల వాసన చూస్తుంది. మత్తుగా చూస్తూ అతడి భుజమ్మీద చెయ్యి వెయ్యగానే అర్థమయిపోతుంది నూకారావుకి! పారిపోదాం అని ప్రయత్నించగా, "ఏం అలా వున్నారు? ఏమయింది?" అంటూ ఒళ్ళు పట్టుకుంటుంది, కౌగలించుకుంటుంది వణికి పోతాడు గజగజా!

"అదేంట్రా! అలా వణికి పోతున్నావు నూకాలూ?!" అని ఆమె అనగానే కాళ్ళమీద పడిపోతాడు. "అమ్మా! నిందుకే ఇలా మమ్మల్ని పీడిసావు!? ఏం కావాలే నీకు?"


"ఏం కావాలా? తెలీదట్రా! మొగాడివి కాద్రటా? ఎప్పుడ్రా నాకు మనవడ్నిస్తావు? చెప్పరా!" "నన్నేం చెయ్యమంటావే? ఎప్పుడన్నా మమ్మల్ని సుఖంగా కాపరం చెయ్యనిచ్చేవా? ఎప్పుడది నా దగ్గిరకొచ్చినా హడలు కొట్టేస్తున్నావు! బతికున్నన్నాళ్ళూ గుమ్మం దగ్గరే పడుకుంటివి! తెల్లవార్లూ తెలివేసే ఉంటివి దగ్గుతూ!నన్ను చావమంటావుటే!"

"నామీద నీకు ప్రేమ లేదురోయ్! పెళ్ళామే బెల్లం అయిపోయిందిరోయ్! దాని చంక నాకుతున్నావురోయ్ నువ్వు! అది గజ్జెల గుర్రంరానాయనా! నీ కళ్ళు కప్పి ఎన్ని నాటకాలన్నా ఆడుతుందిరా! అందుకేరా నా కాపలా! ఇప్పుడుండు దానో...! కాదన్నావా! దానిమీదే ఉన్నాను నేను! మరోడ్ని తలచకోనన్నావేదు! మనవడ్ని కను! నే వదిలిపోతాను! రా! మంచమెక్కు!"

నూకారావుని, కనకమ్మీద వాలిన తల్లి దెయ్యం కనకం రూపాన పట్టుకోబోగానే, కుయ్యోం, మొర్రోమని పరుగు తీస్తాడు. పట్టుకుంటులది ఒక్కొక్కప్పుడు. ఛీతకతంతుంది. "ఛడవా! నా మాట కాదని పారిపోడానికి ఎన్ని గుండెల్రా!"

ఈ గొడవకి మళ్ళా ఇరుగు పొరుగులు తయారు!

రెండు గంటల పూనకం తరువాత సొమ్మసిల్లి పోతుంది! నగ్నంగా ఉన్న ఆమె మీద దుప్పటి కప్పుతారు అమ్మలక్కలు. నూకారావు మరి ఆ రాత్రి ఆమె చుట్టు



దెయ్యం

పక్కలోకి పోదు! ఆమె వంటరిగా ఆగదిలో... చీకట్లో!

*   *   *

ఎన్నో పూజలు చేయించేడు మంత్రగాళ్ళని పిలిపించి చూపించి, తాయెత్తులు కట్టించాడు మహామహా భూత వైద్యులని పిలిపించి గడివేయించి, దెయ్యాన్ని పిలిపించి మాట్లాడించేడు!

"ఏం కావాలి నీకు అదెమ్మా? ఎందుకు వదలవ్ ఈ ఇంటిని?" భూతవైద్యుడు అడగ్గా, గడిమధ్యని కూర్చున్న కనకం అంది..."నాకు మనవడు కావాలిరా!" "కావాలంటే వాడికు! నువ్వు వాలగానే నీ కొడుకు హడలి చస్తున్నాడు!" "ఒరే నూకాలూ! నేను వాలకపోయినా నువ్వు దాన్ని చూడగానే జడుసుకుంటున్నావురా! ఇంకేం కంటావురా మనవడ్ని! నాకింక ఈ ఇంటినించి విముక్తి లేదా? నాకు మాత్రం ఉండాలని ఉందా? స్వర్గంలో దేవతలు పిలుస్తున్నారు! అదుగో ఆయన మహారాజులా రంభా ఊర్వశులతో కులుకుతున్నారు! ఎప్పుడొస్తావే అదెమ్మా అంటున్నారు! వేగం మనవడ్ని కనరా!"

తరవాత భూతవైద్యుడు అన్నాడు... "విన్నారుకదా బాబూ! మీరూ మీ ఆవిడా ఈ ఇల్లు వదిలి పోయిగా ఊళ్ళు తిరిగిరండి! కొత్త దంపతుల్లా సరదాగా ఉండి రండి! తప్పక ఆవిడ కోరిక తీరుతుంది!"

అతడి మాట ప్రకారం (ఓ నెల్లాళ్ళు సెలవు పెట్టి, రెండు, మూడువేలు పట్టుకుని కాశ్మీరు వెళ్ళేడు భార్యని తీసుకొని-ఆ అందమైన పరిసరాల్లో ఎంతో హాయి అనిపించింది. అదెమ్మ దెయ్యం ఆగపడలేదు మరి!

ఆ రాత్రి ఖరీదైన హోటల్ గదిలో, భార్యని దగ్గరకు తీసుకున్నాడు.

కనకం, తృప్తిగా చిరునవ్వు నవ్వింది అతడ్ని తన కదుముకుంటూ.

కాని...ఆ చిరునవ్వు చూడగానే బిగుసుకుపోయేడు-కాళ్ళూ, చేతులూ వణికేయి-పుంపత్వం తలవంచుకుంది!

"ఇక్కడా ఇంతేనే!" కనకం నిట్టూర్చి అంది!

"ఏం చెయ్యమన్నావ్? అమ్మ కనిపిస్తోంది నీ కళ్ళలో!"

నెల్లాళ్ళ ఉందామనుకున్న నూకారావు

పదిరోజులకే తిరిగి రావడం ఎందరికో ఆశ్చర్యపరిచింది!


*   *   *

ఒకనాడు కనకం అంది భర్తతో... "మీరేమో వేరే గదిలో ఒక్కరూ పడుకుంటున్నారు! వర్కొక్కర్తినీ ఆ గదిలో పడుకోమంటున్నారు! నాకెంతో భయంగా ఉంది!"

"నేను నీతో ఉండగానే అమ్మదెయ్యం వాలుతోంది! ఏం చెయ్యమంటావ్? నేను నీకు దూరంగా ఉండగానే చూసేవా, దెయ్యం నిన్ను పూనడంలేదు!" పెద్ద బరువు తగ్గినట్టన్నాడు.

"అని మీరనుకుంటున్నారు! నిన్న రాత్రి బాత్ రూమ్‌కి వెళ్ళామని లేచేను. తలుపు తీసుక వెళ్ళబోయేసరికి నా గది తలుపు అవతలే ఉంది ఒక తెల్లటి పొగలాంటి ఆకారం! గుండె ఆగిపోయినంత పనయింది! కేక వెయ్యబోయేను! గొంతు పెగులేగా? నన్ను చూడగానే గబగబా కిందకి దిగి వెళ్ళిపోయింది. మొహం నావేపు పాదాలు వెనక్కీ ఉన్నాయి! వెంటనే దెయ్యం అని పోల్చేను! మిమ్మల్ని లేపుదామంటే మీరు లోన గెడపెట్టుక పడుకున్నారు!"

నూకారావుకి కాళ్ళూ చేతులూ చల్లబడిపోయేయి! "అది మా అమ్మ దెయ్యమే! ఈ ఇల్లు పట్టుక వదలు! ఏం చేద్దాం?"



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

జననీ జన్మభూమిశ్చ

తమ్ము కన్నతల్లి, తాను పుట్టిన ఊరు స్వర్గం కంటె గొప్పవని పెద్దలు ఎప్పుడో చెప్పారు. సహజంగా ఆ రెంటిపైన అభిమానం కూడా ఉంటుంది. కని పెంచి, పెద్ద చేసి, విద్యాబుద్ధులు నేర్పించిన తల్లిని, వార్ధక్య దశలో పోషించవలసిన బాధ్యత పుత్రులది. ఆ విధంగానే తాను పెద్దవాడై విద్యలో ఉత్తీర్ణుడైన తర్వాత పుట్టిన దేశానికి సేవ చెయ్యవలసిన బాధ్యత ప్రతివానికీ ఉన్నది.

అయితే విద్యాధికులైన వారు ఇలా సేవ చేస్తున్నారా ? అని ఆలోచించాలి.

మన దేశం సర్వమత సామరస్యానికి, వివిధ జాతుల సామానత్వానికీ పేరు పొందినది. జనసంఖ్య ఎక్కువ. ఉద్యోగావకాశాలు తక్కువ. అడుగున పడిన జాతులను ఉద్ధరించాలంటే జాతి ప్రాతిపదికపై ఉద్యోగాల కేటాయింపు జరుగవలసి ఉన్నది. యోగ్యతకు ప్రాముఖ్యంలేదు. అందువల్ల ఉన్నత విద్యను అభ్యసించిన వారు ఉద్యోగాల కోసం దేశం విడిచి విదేశాలకు వెళ్ళవలసి వస్తున్నది. అక్కడ ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెంది సుఖంగా జీవితాన్ని గడుపుతున్నారు. తమ వారికి కొంత ధనాన్ని పంపుతూ తృప్తి పడుతున్నారు. దీనివల్ల పై దేశాలకు మేలు కలుగుతుంది. మన దేశానికి మాత్రం వారి విద్యవల్ల ప్రయోజనం కలగలేదు. అట్టి విద్యాధికులు దేశంలోనే ఉన్నట్లయితే పెక్కు విధాల దేశాభివృద్ధికి ఎంతో అవకాశం ఉండేదని ఇప్పుడిప్పుడే గుర్తించడం జరుగుతున్నది.

విదేశాలకు వెళ్ళిపోయిన వారికి జన్మభూమిపై ఆదరాభిమానాలు లేవని అనుకోలేము. అట్టివారు తిరిగి స్వదేశానికి వచ్చి, తమ మేధాశక్తిని ఇక్కడ ఉపయోగించి దేశసేవ చెయ్యడానికి తగిన అవకాశాలను కలిగిస్తే స్వదేశానికి రావడానికి కుతూహల పడతారు. మేధాశక్తికి గుర్తింపు ఉండాలి.

దేశంలో వనరులు ఉన్నంత మాత్రాన అభివృద్ధి కలగదు. వాటిని తగిన విధంగా ఉపయోగంలోకి తెచ్చే మేధాశక్తి కూడా ఉండాలి. దేశాభ్యున్నతి కోరేవారు ఈ విషయాన్ని గుర్తించి, మేధాశక్తి దేశంలో ఉపయోగపడే మార్గం చూడాలి.

"మన గదులకి ఎటాచ్డ్ బాత్‌రూమ్‌లు కట్టించండి!"

"అది ఖరీదైన వ్యవహారం !"

"రెండెకరాలమ్మండి!"

"వచ్చే ఏడు చూద్దాం ! ఈలోపున వదిలి పోదా?"

సాధారణంగా మూకారావు లేవడు రాత్రి. కాని ఆ రోజు అర్ధరాత్రి లేచేడు, కనకానికి తెల్లటి ఆకారం అగపడిన నెల తర్వాత– అమావాస్య రాత్రి! తన గది తెరుచుక బయట కొచ్చి స్విచ్ వేసేడు– దీపం వెలగలేదు కారిడార్‌లోది. ఏమయింది? బల్బు పోయిందా? అంతలో...!

కనకం గదిలోంచి తెల్లటి ఆకారం బయట పడింది !

కెవ్వున కేక వేసేడు! "అమ్మో ! అమ్మ దెయ్యం!!"

దెయ్యం గాలిలో తేలుతూ పోయినట్టు కిందకి పోయింది! చీకట్లో కలిసిపోయింది!!

భర్త కేక విని కనకం తన గది తలుపు తెరుచుక వచ్చింది పరుగున ... "ఏమయిందండీ?"

"నీ గదిలోంచి దెయ్యం బయటకొచ్చింది!" వణికిపోతున్నాడు.

"నా గదిలోంచా! తలుపు గడపెట్టి నిద్ర పోతున్నానే!"

"దెయ్యాలకి గడలడ్డుతాయా?" ఆ రాత్రి నిద్రపోలేదు సరికదా మరే రాత్రీ బయటకు రావడం మానుకున్నాడు మూకారావు !

* * *

ఒకనాడు రాత్రి చాలాకాలం తరవాత దెయ్యం వాలింది కనకంమీద. వివరీతంగా ఊపేసింది కనకాన్ని! "ఒరే మూకాలూ! మరి నేను కనిపించనా! నీ పెళ్ళాంతో ఇవాళ్టించీ హాయిగా ఉండరా! ఏనిమిది నెలలు తిరక్కుండా పండంటి కొడుకుని ఎత్తుకుంటావు!" అని ఆదేశించింది.

దెయ్యం ఆదేశాన్ని ఆ రాత్రే పాలించేడు మూకారావు. తన పురుషత్వాన్ని పరీక్షకి పెట్టేడు మర్నాడు కనకం మళ్ళా అతడి గదిలోకి వెళ్ళబోయేసరికి "వద్దు ! నీ గదిలోకి పోయి పడుకో!" అన్నాడు మొగుడు.

ఏడు నెలలు నిండేసరికి పండంటి కొడుకును కన్నభార్యని చూసి మురిసి పోయేడు మూకారావు–"ఎనిమిదో నెలకే పుట్టినా అన్ని నెలలూ నిండి కన్నబిడ్డలా ఉన్నాడు!" అన్నారు అమ్మలక్కలు

మరి దెయ్యం వాలేలేదు! కనిపించాలేదు!

క్రింది భాగంలోని యువకుడు ఖాళీచేసి పోతానని చెప్పరాగా, "దెయ్యం పోయింది! భయపడకు!" అన్నాడు మూకారావు నవ్వుతూ.

"దెయ్యం భయం నాకు లేదుసార్! నా పెళ్ళి సెటిలయింది ! ఈ గది ఇద్దరికి చాలదు!" అన్నాడు రాంబాబు.

కనకం ముఖంలో నిరుత్సాహం... "వచ్చే ఏటికి తండ్రిగా మారతారన్న మాట!" గొంతులో రవ్వంత అసూయ.

"నాకు మాత్రం వదిలి వెళ్ళాలని ఉందా! కాని తప్పదు!" అన్నాడు నిట్టూరుస్తూ రాంబాబు!

మరి దెయ్యం వాలకపోవడం ఊరి వారికి నిరుత్సాహం కలిగించింది!

హైదరాబాద్ నోట్‌బుక్


తిరుమల రామచంద్ర

ప్రభుత్వ భూముల కబ్జా సమవకారం :

దశ రూపకాలలో సమవకార మనేది ఒకటి. దీనిలో ఎందరో నాయకులు. దీనికి దశరూపక కారుడు క్షీరసాగర మథనాన్ని ఉదాహరణంగాచెప్పాడు. అది ఎవరు చూచారో ఏమోకాని, మనం ఇప్పుడు మన రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వ భూముల కబ్జా—దురాక్రమణం అనే సమవకారాన్ని టికెట్టు లేకుండా ముఫత్తుగా చూస్తున్నాము. పూర్వపు సమవకారంలో దేవాసురులు పాత్రలు, ఇప్పటి సమవకారంలో అధికారులు, అనధికారులు పాత్రలు.వీరిలో ఎవరు సరలో, ఎవరు అసురలో మానవమాత్రుల మైన మనకు తెలియదు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొన్నాడనే ఆరోపణపై ఇబ్రహింఖాన్ అనే వ్యక్తిని అరెస్టుచేయడం,ఆయనపూచీకత్తుపై విడుదల కావడం జరిగింది. అతనిని అన్నిపార్టీల వారు విమర్శించడం జరుగుతున్నది. హుసేన్‌సాగర్ ప్రాంతంలో ఆయన ఆక్రమణలో ఉన్న భూమిలోని కట్టడాలను మునిసిపాలిటీవారు పడగొట్టించడంతో ఈ ఆక్రమణ సమవకారంలో మాజీ మంత్రులు, మాజీ ముఖ్య మంత్రులు పాత్రలుగా ఉన్నట్లు బయటపడింది. తాను ఇందిరా కాంగ్రెస్ నాయకులకు, పోలీసు అధికారులకు, మంత్రులకు లక్షల డబ్బు ముట్టజెప్పానని శ్రీ ఇబ్రహింఖాన్ అంటున్నారు. ఈ ఆక్రమణలో మంత్రులకు, పోలీసు అధికారులకు భాగం ఉందని, తాను పదేపదే వారికి డబ్బు ఇవ్వనందుకు, వారి బెదిరింపులకు భయపడనందుకు కినిసి ఇతనిపై కేసులు పెట్టి కక్ష సాధిస్తున్నారని శ్రీ ఖాన్ అన్నారు. మాజీ మంత్రి శ్రీ హషిం జోక్యంతో తాను శ్రీ ఖాన్‌ను అరెస్టు చేయక వదలానని మాజీముఖ్యమంత్రి శ్రీఅంజయ్య అంటూ, భూమి దురాక్రమణదారుల జాబితా ప్రభుత్వం వద్ద ఉన్నదన్నారు. అలాటిదేమీ లేదని ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం అన్నారు. ఈ విషయంలో తోడు దొంగలందరినీ అరెస్టు చేసి న్యాయ విచారణ జరపాలని బి. జె. పి. నాయకుడు శ్రీ వెంకయ్యనాయుడు కోరగా,అవినీతికి ఆలవాలంగా ఉన్న మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయాలని తెలుగుదేశం కార్యదర్శి శ్రీ ఎం. ఆదెయ్య ఒక ప్రకటన చేశారు. బహిరంగ విచారణ జరిపితే దొంగ లెవరో, దొరలెవరో తేలుతుందని శ్రీ అంజయ్య మే 7వ తేదీన మరొకప్రకటన చేశారు. ఈ విషయంలో బహిరంగ విచారణ జరుపుతానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఈ హామీ త్వరలో రూపొందక పోతే తన విధానసభ సభ్యత్వానికి రాజీనామా ఇస్తానని శ్రీ అంజయ్య ప్రకటించారు. భూమి దురాక్రమణదారుల జాబితా ఉందన్నారు గదా, దానిలోని పేర్లు చెప్పమంటేగుర్తులేదన్నారు శ్రీఅంజయ్య. ప్రభుత్వ భూముల దురాక్రమణ గడచిన రెండేళ్ళుగా నిరాఘాటంగా సాగుతున్నా, గోప్యంగా ఉందని, ఇప్పుడు వెల్లడి కావడంవల్ల నిందులపై కటినచర్య తీసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కోరారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల తర్వాత శ్రీమతిగాంధి భూమి దురాక్రమణదారులపైన కటిన చర్య తీసుకుంటుందని, ఆంధ్ర ఇందిరా కాంగ్రెస్ నాయకులు పరస్పర నిందల బురద జల్లుకోవడం వల్ల శ్రీమతిగాంధి విసుగెత్తిందని ఒక పార్లమెంటు సభ్యుడు తెలియజేశారు.

అసభ్య పోస్టర్లు

అసభ్యమైనసినిమా పోస్టర్లు ఎక్కడబడితేఅక్కడ అంటించడం జంట నగరాలలో ఇటీవల మరీ విపరీతమైంది. టిక్‌టిక్‌టిక్ అనే సినిమా పోస్టర్లు



జహీరాబాదులోని మెదక్ జిల్లా మిమిక్రీ ఆర్ట్సు డెవలప్‌మెంట్ కమిటీ వారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మిమిక్రీ పోటీలలో ప్రథమ బహుమతిగా రజిత పతకం, రోలింగ్ షీల్డులని అందుకున్న ఆంధ్రప్రదేశ్ మిమిక్రీ ఆర్ట్సు డెవలప్ మెంట్ కమిటీ (గుంటూరు) ప్రధాన కార్యదర్శి శ్రీ వి.ం. ఆర్. ప్రసాద్.

ముక్కుపచ్చలారని వారినిమొదలుకొనిముది వగ్గులను కూడా తమవైపునకు లాక్కుంటున్నాయి. ఏదో సినిమా పోస్టరు— పేరు జ్ఞాపకంలేదు— అర్ధనగ్న అయి పడుకొన్న నాతిని పురుషుడు పూర్వకాయమంతా ఆక్రమించుకొన్నాడు. అధఃకాయమేమి సంం చేసిందట. పూర్తిగా పైనే పడుకోరాదు! ఇలాటి పోస్టర్లనుచూస్తున్నప్పుడు, ఇంతో అంతో సభ్యత మిగిలిన ఏ వ్యక్తయినా ఏవగించుకొంటాడు. అశక్తుడుగనుక ఏమి చేయలేడు. ఎంత చేతకాని వారయితే మాత్రం ఎంతని సహిస్తారు అలాటి వాటిని మహిళలు ? కనుక వాటికి వ్యతిరేకంగా భారతీయజనతాపార్టీ మహిళావిభాగం నాయకత్వాన ఆర్.టి.సి. క్రాస్‌రోడ్డులోని ఒకసినిమా థియేటర్ ముందు పికెటింగ్ జరిపారు. టిక్ టిక్ టిక్ సినిమా పోస్టర్లు స్త్రీ జాతికి అవమానకరమని వారు వాదించారు. దాదాపు వందమంది భారతీయ జనతా యువ మోర్చా కార్యకర్తలు మే 12వ ఆ థియేటర్ వద్ద ఉన్న పోస్టరును లాగివడేసి తగుల బెట్టారు. ఆ సందర్భంలో జరిగిన ఘర్షణలో పోలీసులు 13మంది కార్యకర్తలను అరెస్టుచేసి, ఆ సాయంకాలం విడుదల చేశారు. అరెస్టయిన వారిలో బి.జె.పి. కార్యకర్తలు శ్రీయుతులు బద్దం బాల్ రెడ్డి, ఎం. సత్యనారాయణ, శ్రీమతి ఎ. శమంతకరెడ్డి మున్నగువారున్నారు. కార్యకర్తలపై థియేటర్ యజమాని గూండాలు లాటీలతోను, సోడా బుడ్లలతోను దాడి చేశారని, చాలామందిని ఆస్పత్రిలోచేర్చారని, దామోదర్ అనే కార్యకర్తను కొట్టడమే కాక అతనివద్దనుంచి వేయి రూపాయలు దొంగిలించారని, కార్యకర్తలు పోలీసు స్టేషనుకు పోయి ఫిర్యాదు చేయగా, పోలీసులు గూండాలను వదిలి కార్యకర్తలనే అరెస్టు చేశారని బి.జె.పి. నాయకుడు శ్రీ బండారు దత్తాత్రేయ తెలిపారు.

తెలుగుదేశం సభ్యత్వ యాత్ర :

ఎవరేమి విమర్శలు చేస్తున్నా, తెలుగుదేశంపార్టీ ప్రజల్లో క్రమంగా చొచ్చుకొనిపోతున్నట్లు తోస్తున్నది. ఉత్తరాంధ్రజిల్లాలలో తెలుగుదేశం పట్ల మక్కువ ఎక్కువగా కనిపిస్తున్నది. అసంతృప్తి చెందిన కొన్ని రాజకీయ పక్షాల వారు తెలుగుదేశంలో చేరుతున్నారు. జిల్లాల వారిగా తెలుగుదేశం సదస్సులను ఏర్పాటు చేస్తామని పార్టీ కార్యదర్శి శ్రీ ఆదెయ్య మే 6వతేదీన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలిపారు. ఈ సదస్సుల తర్వాత జిల్లా స్థాయి మహాసభలు జరుగుతాయని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 40లక్షలకు మించవచ్చని, ఇంతవరకు 20 లక్షల సభ్యత్వ ఫారాలు ఆయా జిల్లాలకు పంపామని, ఇవి కాక పత్రికలలో విడుదల చేసిన సభ్యత్వఫారం నమూనాల ప్రకారం సభ్యత్వంకోసం దరఖాస్తులు వేల సంఖ్యలో తమ పార్టీ కేంద్ర కార్యాలయానికి అందుతున్నాయని పార్టీ అధ్యకుడు శ్రీ ఎన్. టి. రామారావు మే 11న తెలియజేశారు.

రవీంద్ర జయంతి :

రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాన మే 6వ తేదీన రవీంద్రభారతిలో జరిగిన రవీంద్ర జయంతి

సభలో ప్రముఖ కవి, కళాకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీహరీంద్రనాద్ చట్టోపాధ్యాయ ప్రసంగిస్తూ, రవీంద్రనాథ టాకూర్ వంటి మహా కవి ఈ ప్రపంచంలోమరొకరు లేరని, రవీంద్రుడు హిమాలయ పర్వతం వంటివాడని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి శ్రీ ఐ. రామకృష్ణరాజు తమ ప్రసంగంలో ...య, సాంఘిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతో ప్రయోజనం ఉండగలదని అన్నారు. ఎందరో కవుల, జాతీయ నాయకుల జయంతులను ప్రభుత్వం గొప్పగా జరుపుతుందని, వీటిలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ అవతరణకు కారకులైన స్వామీ రామానంద తీర్థ జయంతి కూడా జరుపనున్నామని ఆయన అన్నారు.

ఉపశ్రుతి :

ఏమ్ సార్, రవీంద్రుని వంటి కవి ప్రపంచంలోనే లేరని హరీంద్రనాధుని వంటివారు అంటున్నారే, నిజమేనా ?—అని అడిగారు రవీంద్రజయంతి సభలో ఒకశ్రోతనన్ను. నేను ఏదో చెప్పబోతుండగా ప్రక్కన ఉన్న పండితులొకరు — ఆదావ్ జ్యోతిషికాన్ ప్రణమ్య భుజయోరాస్ఫాల్య పౌరాణికాన్, ఆలింగ్యాథ కవీన్ అని అన్నతమనది మొదటి జ్యోతిష్కులను నమస్కరించి, పౌరాణికులను వీపు తట్టి, కవులను కౌగలించుకొని ఎంకా ఎవరెవరినో సన్మానించిందట. హరీంద్రుడు కవిగదా ! — అన్నారు.

అవీ ఇవీ అన్నీ

ప్రభకి 'కళావేదిక' సన్మానం

పెడనలోని సాంస్కృతిక సంస్థ కళావేదిక వారు ఇటీవల సినీనటి కుమారి ప్రభకి సన్మానం చేశారు. కృష్ణాజిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖాధికారి శ్రీ సి. సాంబశివరావు సభకి అధ్యక్షత వహించారు. ప్రారంభంలో శ్రీ దొండపాటి దేవదాసు స్వాగతం పలికి ప్రముఖులని వేదిక పైకి ఆహ్వానించారు.

కృష్ణాజిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఆనందయ్య సతీమణి శ్రీమతి అన్నపూర్ణమ్మ సంస్థ తరపున కుమారి ప్రభకి సన్మానం చేశారు.

నటి ప్రభ నటనా వైదుష్యాన్ని గూర్చి శ్రీయుతులు ఆదివిష్ణు, జె. సత్యనారాయణ, నండూరి సుబ్బారావు, మెట్ల వీరయ్య ప్రసంగించారు.

శ్రీ వడమట సూరిబాబు సన్మాన పత్రాన్ని సమర్పించారు.

ప్రముఖ రంగస్థల నటుడు, హార్మోనిస్టు, గాయకుడు శ్రీ బూసం సుబ్బారావుకి కళావేదిక తరపున కుమారి ప్రభ సన్మానం చేశారు.

అనంతరం శ్రీ ఎన్. ఆర్. నంది రాసిన 'మరో మొహెంజొదారో' నాటకాన్ని శ్రీ నందం రామారావు దర్శకత్వంలో ప్రదర్శించారు. (ఒ.వి.)

వెంకట్ అవార్డుల పోటీ

వ్యంగ్య చిత్రకారుడు "వెంకట్" పేరిట అవార్డుల బహూకరణకై సాధన సమితి, హైదరాబాదు నిర్వహిస్తున్న వార్షిక కార్టూన్ల పోటీల పరంపరలో ఇప్పుడు నాల్గవ పోటీని ఈ సంస్థ ప్రకటిస్తున్నది. ప్రవేశ రుసుంలేదు. ప్రతి పోటీదారు మూడుకు మించకుండా, కొత్త కార్టూన్లు మాత్రమే పంపవచ్చు. ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించటానికి కూడా అనువుగా ఇవి 9 x 12 అంగుళాల సైజులో ఉండాలి.

రు. 516 ల మొత్తాన్ని విజేతలైన నలుగురు లేక అంతకన్న ఎక్కువమంది ఉత్తమ వ్యంగ్య చిత్రకారులకు పంచటమవుతుంది. ప్రోత్సాహక బహుమతులు కూడా ఉంటాయి.

ఈ పోటీకి కార్టూన్లు స్వీకరించటానికి చివరి తేదీ 1982, జులై 16.

స్వంత చిరునామాతో పోస్టలు కవరు పంపి ముందుగా పోటీ సమాచార పత్రం తెప్పించుకొనటానికి, ఎంట్రీలు దాఖలు చేయటానికి చిరునామా :

"కార్యదర్శి, సాధన సమితి, నెం. 1—1—336/20, వివేకనగర్, చిక్కడపల్లి, హైదరాబాదు—500020.



కళావేదిక (పెడన) ప్రభ సన్మానోత్సవ సభలో సంస్థ తరఫున సన్మానితురాలిని పట్టుచీరతో సత్కరిస్తున్న శ్రీమతి కె. అన్నపూర్ణమ్మ.

టాటానగర్‌లో శ్రీకృష్ణరాయబారం

బాపూ సమితి (టాటా నగరం) వారు 17.4.82 తేదీన టాటా నగరం రైల్వే ఇన్‌స్టిట్యూట్ లో "శ్రీకృష్ణ రాయబారము" పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. ఇందులో శ్రీకృష్ణ పాత్ర పోషణకై ప్రముఖ పౌరాణిక నటుడు శ్రీ బొగ్గ అప్పారావునాయుడుగారిని ఆహ్వానించి నూతనవస్త్రాలతో సన్మానించారు. సమితి అధ్యక్షులు శ్రీ కనకాల రామ భవన్నారాయణ సమితి కార్యక్రమాలను తెలియజేశారు.

సన్మాన సభాధ్యక్షునిగా స్థానిక వ్యాపారస్తులు శ్రీ జయంతి కామేశ్వరరావు, ముఖ్య అతిధిగా టాటా కంపెనీ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు శ్రీ ఎస్. పి. దుబేగార్లు విచ్చేశారు.

కార్యదర్శి శ్రీ రామేన శివ వందన సమర్పణ చేశారు.

విగ్రగులాబి

బల్గేరియా ప్రజా రిపబ్లిక్ చరిత్ర. రచన శ్రీ జె. నరేంద్రదేవ్. భారత బల్గేరియా మిత్ర మండలి ఆంధ్రప్రదేశ్ కమిటీవారు ప్రచురించిన 100 పేజీల ఈ పుస్తకం వెల 5 రూపాయలు. ప్రతులకు : శ్రీ పి. భీమారావు, ప్రధాన కార్యదర్శి, భారత—బల్గేరియా మిత్రమండలి ఆం. ప్ర. కమిటీ, 2 వ లైన్, జూట్‌మిల్ గుంటూరు—522 006.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.